ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

కరీంనగర్ fb.com/vaartha

PUBLISHED FROM KARIMNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

28-12-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 328, పేజీలు : 8+16 వెల : 6.50



సెస్ ఛైర్మన్‌గా చిక్కాల రామారావు 2లో

18 మంది ఆదివాసి సర్పంచ్‌లు రాజీనామా 3లో




హైదరాబాద్‌లో మంగళవారం కేశవ్ మెమోరియల్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న రాష్ట్రపతి ముర్ము. చిత్రంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

# మూలాలు మరవొద్దు

## ఏ రంగంలోనైనా ఆత్మసంతృప్తి చాలా ముఖ్యం

## పిల్లలకు విలువలతో కూడిన విద్య అందించాలి

### కేశవ్ మెమోరియల్ విద్యార్థుల ముఖాముఖిలో రాష్ట్రపతి ముర్ము

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్27:** మనిషి ఎంతగొప్పస్థాయికి ఎదిగినా.. తన మూలాలు, సంస్కృతిని మరవొద్దని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. గ్రామమైనా,ఏజెన్సీ ప్రాంతమైనా సొంత సంస్కృతిని చూసి గర్వపడాలని అభిప్రాయపడ్డారు. శీతాకాల విడిది కోసం హైదరాబాద్‌కు వచ్చిన ఆమె మంగళవారం నగరంలోని నారాయణగూడ కేశవ్ మెమోరియల్ విద్యా సంస్థల బోధనా సిబ్బంది, విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. దాదాపు రెండు గంటల పాటు సమావేశమైన రాష్ట్రపతి విద్యార్థులతో స్నేహపూర్వకంగా సంభాషించారు.వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈసందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. మన విద్యావిధానంలో క్రమశిక్షణ ఉంటుందని, సెలెబస్‌లో చిన్నారులు చిన్ననాటి నుంచి తల్లిదండ్రుల గురించి మాత్రమే కాదు వ్యవహారికత కూడా నేర్చుకోవాలని సూచించారు. ఏ రంగంలోనైనా ఆత్మ సంతృప్తిచాలా ముఖ్యమని ఆమె తెలిపారు. ≫2

# నేటి నుండి రైతు బంధు నిధులు

## మొదటగా ఎకరం భూమి ఉన్న రైతుల ఖాతాల్లో జమ

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** యాసంగి సీజనుకు సంబంధించి రైతు బంధు నిధులను బుధవారం నుండి విడుదల చేస్తున్నట్లు వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు వీటి వివరాలను మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 10వ విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 70.54 లక్షల మంది రైతులకు సంబంధించి 1,53,53,000 ఎకరాలకు గాను మొత్తం 7,676.61 కోట్ల రూపాయలను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు.ఈ 10వ విడతతో ఇప్పటి వరకూ రైతు బంధు కింద 65,559. 28 కోట్ల రూపాయలను పంపిణీ చేసినట్లవుతుందని పేర్కొన్నారు.రైతు కేంద్రంగా పాలన ≫2

# చెప్పరా! తెలియదా?




## ఉన్నతవిద్యామండలిలో అంతాగోప్యం..

### ఎందరు ఉద్యోగులున్నారో చెప్పడంలేదు..

### ఆర్‌టిఐ ద్వారా అడిగినా సమాధానం రాదు

### తెలంగాణ, ఎపి వారు ఎందరో చెప్పని ప్రజా సమాచార అధికారి

### కామన్ పరీక్షల వివరాలను సైతం ఇవ్వని మండలి

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఉన్నత విద్యసంస్థలను పర్యవేక్షించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలిని ఏర్పాటు చేసింది. జూన్ 2, 2014న రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆగస్టు నెల మొదటి వారంలో ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి నుంచి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలిని ఏర్పాటు చేస్తూ.. మండలి ఛైర్మన్‌గా ప్రొఫెసర్ టి పాపిరెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి నుంచి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలిఫోర్స్‌లోకి వచ్చింది. అయితే తెలంగాణ ఉన్నత విద్యామండలిలో ఎంతమంది ఉద్యోగులు పనిచేస్తున్నారే ≫2

# ఇడిపై హైకోర్టులో రోహిత్ సవాల్

## ప్రతివాదులుగా కేంద్రం, ఇడి డైరెక్టర్లు..

## ఇసిఐఆర్‌ను కొట్టివేయాలని వినతి

## ఇడి విచారణకు గైర్హాజర్.. మెయిల్ ద్వారా సమాచారం అందజేత



**హైదరాబాద్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) విచారణపై తాండూరు ఎంఎల్‌ఎ పైలట్ రోహిత్ రెడ్డి హైకోర్టులో సవాల్ చేశారు. మనీలాండరింగ్ చట్టం కింద తనకు నోటీసులు ఇచ్చి, విచారణ సమయంలో ఫాం హౌస్ కేసుకు సంబంధించి తలాతోకలేని ప్రశ్నలతో ఇబ్బందులు పె డుతున్న విషయంలో ఈడీ తీరును ఎండగడుతూ ఆయన హైకోర్టులో మంగళవారం పిటిషన్ దాఖలు చేయడంతో పాటు ఈడీ విచారణపై వెంటనే స్టే ఇవ్వాలని కోరారు. ఈ పిటిషన్‌లో కేంద్రంతో పాటు ఈడీ డైరక్టర్లను ప్రతివాదులుగా చేర్చారు. తనపై ఈడీ అధికారులు నమోదు చేసిన ఈసిఐఆర్‌ను కొట్టివేయాలని ఆయన హైకోర్టును వేడుకున్నారు. మరో వైపు మంగళవారం జరగాల్సిన విచారణకు రోహిత్ రెడ్డి గైర్హాజర్ అయ్యారు. హైకోర్టులో విచారణ తరువాత, న్యాయవాదులతో సంప్రదించి తదుపరి నిర్ణయం ప్రకటిస్తానని ఆయన ఈడీకి పంపిన మెయిల్‌లో వెల్లడించారు.

ఈడీ విచారణపై మొదటి నుంచి ఆగ్రహంగా వున్న రోహిత్ రెడ్డి తాను ప్రకటించినట్లుగానే హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో పాటు ఇందులో అనేక విషయాలను పొందుపరిచారు. ఫాం హౌస్ కేసులో తాను కేవలం ఫిర్యాదిదారుడుగానే వున్నానని, ఈ విషయం అందరికి తెలిసిందేనని, అయితే ఈ కేసులో తనను నిందితుడుగా చూపేందుకు ఈడీ అధికారులు ఒక పథకం ప్రకారం విచారణ పేరిట ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన తన పిటిషన్‌లో వెల్లడించారు. తనకు మనీలాండరింగ్ చట్టం కింద నోటీసులు ఇచ్చి రెండు రోజుల పాటు విచారించినా ఇందులో మనీలాండరింగ్‌కు సంబంధించిన ఒక్క విషయం కూడా లేదని, కేవలం ఫాం హౌస్ కుట్ర గురించే పదే పదే ప్రశ్నలు అడిగి విసిగించారని ఆయన తన పిటిషన్‌లో తెలిపారు. తనపై ఈసిఐఆర్‌ను నమోదు చేయడం కూడా సరైంది కాదని, దీనిని వెంటనే కొట్టివేయాలని ఆయన కోరారు. అనంతరం రోహిత్ రెడ్డి తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ ఈడీ తనను వేధిస్తుండడంపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశానని, ఇ ందులో కేంద్రంతో పాటు ఈడీ డైరక్టర్లను ప్రతివాదులుగా చేర్చానని తెలిపారు. తనపై నమోదైన ఈసిఐఆర్‌ను కొట్టివేయడంతో పాటు ఈడీ విచారణపై స్టే ఇవ్వాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు బుధవారం నాడు విచారణ చేయనుందని ఆయన తెలిపారు. మరోవైపు రోహిత్ ≫2



# నాసికా టీకా డోసు రూ.800

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** దేశీయ దిగ్గజ ఔషధ తయారీ సంస్థ భారత్ బయోటెక్ అభివృద్ధి చేసిన నాసికా టీకాను 18 యేళ్ల పైబడినివారికి బూస్టర్ డోసుగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవలే అనుమతి ఇచ్చిన సంగతి విదితమే. త్వరలోనే ప్రైవేటులో అందుబాటులోకి రానున్న ఈ టీకా ధరను భారత్ బయోటెక్ వెల్లడించింది. సింగిల్ డోసు టీకా ధర జిఎస్‌టి కాకుండా రూ.800గా నిర్ణయించినట్లు తెలిసింది. భారీ స్థాయిలో సేకరించే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మాత్రం రూ.320కే ఇవ్వనున్నట్లు పేర్కొంది. ≫2





E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: TELANGANA STATE: ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. VARUN: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. WIN MOTORS: (WARANGAL) CALL: 8688828002. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (ZAHEERABAD) CALL: 7331168888. HYDERABAD: AUTOFIN: (BOWENPALLY) CALL: 040-67292222. JAYABHERI: (GACHIBOWLI) CALL: 8100823456. PAVAN: (SERILINGAMPALLY) CALL: 7093711199. VARUN: (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. RKS: (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. MITHRA: (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. SAI SERVICE: (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. ADARSHA: (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. KALYANI MOTORS: (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. GEM MOTORS: (KONDAPUR) CALL: 9272506060. ACER: (TIRUMALGIRI) CALL: 9154073240. E-OUTLETS: SAI SERVICE: (SANGAREDDY) CALL: 7331168888. ADARSHA: (SIDDIPET) CALL: 9581656633. VARUN: (MEDAK) CALL: 9703656111. AUTOFIN: (MEDCHAL) CALL: 8885040034. PAVAN: (IBRAHIMPATNAM) CALL: 7093711199.

*Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on Select models/ variants. ^Gold coin offer is valid on selected variants of Alto 800, S-Presso, WagonR, Celerio and Alto K10 value of coin may vary depending on variant. Gold coin offer is valid on booking and Invoicing done before 31st December 2022. **Terms & Conditions apply. Creative visualization. Finance scheme details mentioned in the Advertisement are at the sole discretion of the financier and terms and conditions as specified by the financier shall apply. Credit at the sole discretion of the bank. The terms and conditions are subject to change without any prior notice. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. The black glass is the vehicle is due to the lightning effect. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Price applicable on the date of invoice shall be applicable. Above offers are valid till 31st December 2022.

# మూలాలు మరవొద్దు

జీవించేందుకు తిండి బట్ట ఇల్లు కొంత చదువుంటే చాలని, ఒక్క ఇల్లు ఉంటే సరిపోతుందని, కానీ అంతటా సొంత ఇల్లు కావాలనుకుంటున్నారని, జీవితంలో సంతృప్తిగా ఉండాలని పేర్కొన్నారు. నా జీవతంపై నేను సంతృప్తిగా ఉన్నానని తెలిపారు. ఏ రంగంలోనైనా ఆత్మసంతృప్తి చాలా ముఖ్యమని పక్కవాళ్లతో పోల్చుకుని జీవిస్తే వత్తిడి పెరుగుతుందన్నారు. మహిళలు,పురుషులు అన్న తేడా ఉండకూడదని,మహిళలకు పనుల్లో ఆంక్షలు ఉండకూడదని రాష్ట్రపతి అన్నారు. శక్తి లేకుండా శివుడు పూర్తిగా లేడని, ఇప్పటికీ ప్రతి గ్రామంలో గ్రామదేవతలు ఉంటాన్నారు. మన దేశంలో ప్రతి ఊరికి గ్రామ దేవత రక్షణగా ఉంటుంది. మన విశిష్ట సంస్కృతే మన ప్రత్యేక గుర్తింపు అని చెప్పారు. మన రాజ్యాంగం మహిళలకు ఎన్నో అవకాశాలు కల్పించిందని, మహిళలపై ఉన్న దృక్కోణంను ఇప్పటి నుంచే మార్చుకోవాలని సూచించారు. ఒక వ్యక్తి చదివితే ఆ కుటుంబానికి ఉపయోగమన్న రాష్ట్రపతి ఆకనీ మహిళలు చదివితే దేశానికే ఉపయోగం అని గాంధీజీ చెప్పారన్నారు.

పిల్లలకు తల్లిదండ్రులు చిన్నతనం నుంచే విలువలు నేర్పాలని తెలిపారు. పిల్లలు ఎవరితో కలుస్తున్నారు, ఎలాంటి వారితో మాట్లాడుతున్నారో తల్లిదండ్రులు గమనించాలని చెప్పారు. సమాజాన్ని బాగు పర్చేందుకు ప్రతి ఒక్కరిలో మార్పు రావాలని, సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. బాలబాలికలు సరైన దారిలో వెళ్లకపోతే అనేక ఇబ్బందులు వస్తాయని రాష్ట్రపతి వ్యాఖ్యానించారు. తెలంగాణ పోరాట యోధులను ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటారని, నూతన విద్యా విధానం క్రియేటీవిటీ మేల్కొలుపుతుందని ద్రౌపది ముర్ము అన్నారు. ఈ విధానం దేశాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని, ఇది సెల్ఫ్ ఇంప్రూమెంట్ కోసం అనువైన విధానమన్నారు. అండర్ స్టాండింగ్ పెంచుకునేందుకు ఎక్కువగా చదవాలని పేర్కొన్నారు. హైదరాబాద్ ఉద్యోగ అవకాశాలను కేంద్రంగా ఉందని, హైదరాబాద్‌లో ఐటీ సహా ఇతర రంగాల్లో పురోగతి సాధించిందని, విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ' గ్రామం,గిరిజన ప్రాంతం నుంచి వచ్చామనే అత్మన్యూనతను దరిచేరనీయొద్దు. సంస్కృతి



కేశవ్ మెమోరియల్‌లో ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న రాష్ట్రపతి ముర్ము, గవర్నర్ తమిళిసై, మంత్రి సత్యవతి తదితరులు

పరిరక్షణ హక్కును కూడా రాజ్యాంగం మనకు కల్పించింది. . అన్ని విషయాల్లో అమెరికాతో పోల్చుకోవద్దు భారత్‌లో ఉన్నన్ని కులాలు,భాషలు, వైవిధ్యం అక్కడ లేవు,భారత్‌లో ఉన్నంత స్థాయిలో అమెరికాలో జనాభా లేదని తెలిపారు. పెరుగుతున్న యువ జనాభా భారత్‌కు మరింత సానుకూలం' అని ద్రౌపదీ ముర్ము అన్నారు.

**పిఎం అయితే ఏం చేస్తవ్?**

' నువ్వు ప్రధానమంత్రి అయితే ఏం చేస్తావు? అని వరుణ్ గణేశ్ కుల్‌కర్ణి అనే ఒక విద్యార్థిని రాష్ట్రపతి అడిగారు. దీనికి ఆ విద్యార్థి బదులిస్తూ ' సారే జహాసె అచ్చా... హిందూ సితా హమారా' అంటూ మాట్లాడటం మొదలు పెట్టాడు.



మంగళవారం హైదరాబాద్‌లో పటేల్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

' నేను ఒకవేళ ప్రధాన మంత్రిని అయితే... ఈ దేశాన్ని సంస్కారంతో నింపే ప్రయత్నం చేస్తాను. దేశం పేరును మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు నా వంతుగా ప్రయత్నిస్తాను. మన కళలు,సంస్కృతి,సంగీతం వంటివి పునరుజ్జీవింప చేసే ప్రయత్నం చేస్తాను. పండిట్ భీమ్‌సేన్ వంటి కళాకారులు భారత గడ్డపై మళ్లీ జన్మించి... భారత సంస్కారం విలువను ప్రపంచానికి చాటి చెప్పాలనేది నా ఆశయం.ఆకాంక్ష' అని ఆ విద్యార్థి చెప్పాడు. అనంతరం రాష్ట్రపతి ముర్ము ఆ విద్యార్థిని మెచ్చుకున్నారు. ఎంతో మంది భరత నాట్యం.కథకాకళీ,ఒడిస్సీ వంటి నృత్య రీతులను నేర్చుకుంటూ ఉంటారు. వాటిలో ఇక్కడి జీవితం,పురాణాలు,సంస్కృతి,అద్భుతమైన గాథలు దాగి ఉన్నాయి' అని ఆమె వివరించారు. ప్రధానమంత్రి అయితే ఏం చేస్తావని మరో విద్యార్థినిని రాష్ట్రపతి ముర్ము ప్రశ్నించగా, ఒకవేళ నేను దేశ ప్రధానమంత్రిని అయితే స్కూళ్లలో పిల్లలు ఇంగ్లీష్ రైమ్స్‌కు బదులు వేదాలు,పురాణాలు చదివేలా చేస్తా' అని బదులిచ్చింది, దీనిపై స్పందించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. కేంద్ర సాంస్కతిక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ఇక్కడే కూర్చొని ఉన్నారు. ఆయన అంతా వింటున్నారు. కిషన్‌రెడ్డిజీ మీరు ఆ విద్యార్థులు చెప్పినట్టు దేశంలో మార్పును తీసుకొని రండి,వాళ్లు చెప్పినట్లు చేయండి' అని రాష్ట్రపతి చెప్పారు. గవర్నర్ తమిళిసై మాట్లాడుతూ దేశ మహోన్నత పదవిలో మహిళ ఉండటం గర్వకారణమని తెలిపారు.దేశ మంతా ఆజాదీ కా అమృత్ మహోత్సవాలు జరుగుతున్న వేళ... భారత్ విశ్వగురువుగా ఎదుగుతోందని చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దేశాభివృద్ధి కోసం ఏదైనా చేయాలనే ఆలోచన విద్యార్థుల్లో రావాలని సూచించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో పాటు ఈటల రాజేందర్,డికె అరుణ హాజరయ్యారు.

# చెప్పరా! తెలియదా?

విషయాన్ని చెప్పకుండా గోప్యంగా ఉంచుతోంది. ఉద్యోగుల విషయంలోనే కాదు ఇంకా చాలా విషయాల్లో ఉన్నత విద్యా మండలి గోప్యతను పాటిస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలలో ఎంత మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు.. వారిలో ఆంధ్రప్రదేశ్ స్థానికత వారు ఎంత మంది.. తెలంగాణ స్థానికత ఉన్న వారు ఎంత మంది అనే విషయాలను తెలపాలని కోరుతూ సమాచార హక్కు చట్టం ప్రకారం అడిగారు. గత సెప్టెంబర్‌లో ఆర్‌టీఐలో అడిగినప్పటికీ మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఇవ్వలేదని అంటున్నారు. సాధారణంగా ఆర్‌టీఐ 2005 చట్ట ప్రకారం ఒక ప్రభుత్వ కార్యాలయంలోని వివరాల గురించి లేఖ రాస్తే నెల రోజుల్లోనే సమాచార హక్కు చట్టం ప్రకారం ఇవ్వాల్సి ఉంటుంది. ఆర్‌టీఐ ద్వారా కోరితే ప్రభుత్వ ఉద్యోగుల ఆస్తుల వివరాలను సైతం ఇవ్వాల్సి ఉంటుందని ఆర్‌టీఐ-2005 చట్టం స్పష్టం చేస్తుంది. వివరాలను నెల(30) రోజుల్లో ఇవ్వకపోతే వారి సమాచార కమిషన్‌ను సంప్రదించే అవకాశాన్ని చట్టం కల్పించింది. కానీ ఆర్‌టీఐ ద్వారా సెప్టెంబర్‌లో సమాచారం ఇవ్వాలని కోరినప్పటికీ ఇప్పటి వరకు వివరాలను ఇవ్వలేదు. పైగా వివరాలను తాము ఇవ్వలేమని గానీ.. లేదా వివరాలు లేవని గానీ సంబంధిత ఆర్‌టీఐ కోరిన వ్యక్తికి ఎటువంటి సమాచారం ఇవ్వలేదు.

అంటే కావాలనే వివరాలను ఇవ్వడం లేదని ఆర్‌టీఐ ద్వారా వివరాలు కోరిన వారు చెబుతున్నారు. ఉన్నత విద్యా మండలిలో ప్రస్తుతం పనిచేస్తున్న వారు ఎంత మంది ఉన్నారు.. వారిలో ఎంత మంది రెగ్యులర్ పద్ధతిలో ఉన్నారు.. వారిలో ఏపీ వారు ఎంత మంది.. తెలంగాణ వారు ఎంత మంది అనే వివరాలను ఇవ్వడానికి ఉన్నత విద్యా మండలి ఎందుకు సంకోచిస్తుందనేది ప్రశ్నార్థకంగా మారింది. ఉన్నత విద్యా మండలి కేవలం ఉద్యోగుల వివరాలను ఇవ్వడంలోనే కాకుండా ఇంకా చాలా అంశాల విషయంలోనూ గోప్యతను పాటిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.

ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నేతలు చాలా విషయాలపై వివరాలను ఇవ్వాలని ఉన్నత విద్యా మండలిని కోరినప్పటికీ వాటికి సంబంధించిన వివరాలను ఇవ్వడం లేదని ఓయూ జేఏసీ నేతలు చెబుతున్నారు. రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు మేనేజ్‌మెంట్ కోటా(బీ కేటగిరి) సీట్లలో అక్రమాలు జరుగుతున్నాయని.. ప్రైవేటు కాలేజీల్లో బీ కేటగిరి సీట్ల వివరాలను ఇవ్వాలని ఆర్‌టీఐ ద్వారా కోరినప్పటికీ వాటికి సంబంధించిన వివరాలను ఇవ్వడం లేదని జేఏసీ నేతలు ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలోని కొన్ని ప్రైవేటు డిగ్రీ కాలేజీలు కోర్సు కనవర్షన్ కోసం దరఖాస్తు చేసుకోగా వాటిలో కొన్నింటికే అనుమతులు ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే కామన్ ఎంట్రన్స్ పరీక్షల వివరాలను సైతం జేఏసీ నేతలు కోరగా వాటిపై సైతం వివరాలను ఇవ్వలేదని వారు తెలిపారు. ఏమైనా తెలంగాణ ఉన్నత విద్యా మండలి సమాచార హక్కు చట్టం ప్రకారం ఇవ్వాల్సిన వివరాలను ఇవ్వకుండా దాచిపెట్టాల్సిన అవసరం ఏముందని ఓయూ జేఏసీ నేతలు, ఆర్‌టీఏ ద్వారా కోరిన వ్యక్తులు ప్రశ్నిస్తున్నారు.

## నందకుమార్‌ను రెండవ రోజు విచారించిన ఇడి

**హైదరాబాద్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** ఫాం హౌస్ కుట్ర కేసుతో పాటు మూడు చీటింగ్ కేసుల్లో నిందితుడుగా వుండి చంచల్‌గూడ జైల్లో రిమాండు ఖైదీగా వున్న హైదరాబాద్ దక్కన్ హోటల్ యజమాని నందకుమార్‌ను ఈడీ అధికారులు వరుసగా రెండవ రోజు కూడా నాలుగు గంటలకు పైగా విచారించారు. మొదటి రోజు సోమ వారం నాడు నందకుమార్‌ను మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విచారించినట్లుగానే రెండవ రోజైన మంగళవారం కూడా విచారించారు. మనీలాండరింగ్ చట్టం కింద తాండూరు ఎంఎల్‌ఎ పైలట్ రోహిత్ రెడ్డిని విచారించిన ఈడీ అధికారులు ఆయను ఫాం హౌస్ కుట్ర కేసులో ప్రశ్నించడం, ఆ తరువాత మానిక్‌చంద్ గుట్కా అధిపతి అభిషేక్‌లను విచారించడం తెలిసిందే. వీరినివిచారించిన తరువాత వెలుగు చూసిన వివరాల ఆధారంగా నందకుమార్‌ను విచారించేందుకు నిర్ణయిం చిన ఈడీ ఇందుకుగానూ నాంపల్లి కోర్టు నుంచి అనుమతి తీసుకోవడం విదితమే. నందకుమార్‌ను ఈడీ అధికారుల బృందం భిన్నకోణాల్లో విచారించినట్లు సమాచారం. అతని వ్యాపార లావాదేవీలతో పాటు కుటుం బ సభ్యుల వ్యాపారాలు, రోహిత్ రెడ్డి, ఆయన సోదరుడు రితేష్ రెడ్డిలతో వున్న సంబంధాలపై ఈడీ అధికారు లు నందకుమార్‌ను ప్రశ్నించినట్లు తెలిసింది. దీంతో పాటు నందకుమార్‌పై వున్న చీటింగ్ కేసులు, ఫాంహౌస్ కుట్ర కేసుకు సంంధించిన వివరాలను కూడా ఈడీ అధి కారులు అతన్ని ప్రశ్నించినట్లు తెలిసింది. విచారణ తరువాత నందకుమార్ వాంగ్మూలాన్ని ఈడీ అధికారులు బుధవారం నాడు నాంపల్లి కోర్టుకు సమర్పించనున్నారు. ఈ డీ అధికారుల విచారణ సందర్భంగా చంచల్‌గూడ జైలు వద్ద భద్రతను పెంచారు.

## నేటి నుండి రైతు బంధు నిధులు

సాగుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. తెలంగాణ పథకాలు దేశమంతా అమలు చేయాలని రైతులు నినదిస్తున్నారని తెలిపారు. రైతుల విషయంలో కేంద్రం దృక్పథం మారాలని పేర్కొన్నారు. గతంలో కంటే ఈసారి ఏకంగా సుమారు లక్ష మంది వరకు కొత్త రైతుల పేర్లు రైతుబంధు పథకంలో వచ్చి చేరాయి. ఈ ఏడాది డిసెంబర్ 20వ తేదీ లోపు రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారు పెట్టుబడి సాయానికి అర్హులుగా ప్రభుత్వం పేర్కొంది. రిజిస్ట్రేషన్ పూర్తయి ధరణి రికార్డులో పేర్లు ఎంటర్ అయిన రైతులకు బేషరతుగా యాసంగి రైతు బంధు పథకాన్ని వర్తింప చేస్తున్నామని అధికారులు ప్రకటించారు. ఈ ఏడాది యాసంగి రైతుబంధు పథకం కింద రూ.7600 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయనుంది. ఈనెల 28న మొదటగా ఎకరం భూమి ఉన్న రైతుల ఖాతాల్లో రైతుబంధు నిధులు జమ కానున్నాయి.

కారు ప్రమాదం:

## ప్రధాని మోడీ సోదరుడు ప్రహ్లాద్ మోడీకి గాయాలు

**గాయపడిన కుటుంబసభ్యులు.. మైసూరు సమీపంలో దుర్ఘటన**



**మైసూరు, డిసెంబరు27:** ప్రధాని నరేంద్రమోడీ సోదరుడు ప్రహ్లాద్ మోడీ ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ప్రహ్లాద్ మోడీతో పాటు ఆయన కుటుంబసభ్యులకు స్వల్పగాయాలయ్యాయి. వీరందరినీ మైసూర్ లోని ఎస్‌జె ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ మధ్యాహ్నం 2 గంటల సమయంలో తన కుటుంబ సభ్యులతో కలిసి కర్ణాటకలోని బందిపురా వెళుతుండగా మైసూరు సమీపంలో ప్రహ్లాద్ మోడీ ప్రయాణిస్తున్న కారు డివైడర్‌ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదంచోటు చేసుకుంది.

ఈ ఘటన సమయంలో కారులో ప్రహ్లాద్ మోడీతో పాటు ఆయన భార్య, కొడుకు, కోడలు, మనుమడు ఉన్నారు. ప్రమాదంలో కారులో ఉన్న అందరికీ స్వల్ప గాయాలు కావడంతో ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం ధ్వంసమైంది. సమాచారం అందుకున్న మైసూరు ఎస్పీ సీమా లట్కర్ ఆసుపత్రికి వెళ్లారు.

## సెస్ చైర్మన్‌గా చిక్కాల రామారావు

వైస్ చైర్మన్‌గా దేవరకొండ తిరుపతి



రామారావును అభినందిస్తున్న ఎమ్మెల్యే

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లా సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్) చైర్మన్‌గా చిక్కాల రామరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చైర్మన్ పదవికి సింగిల్ నామినేషన్ రావడంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి మమత ప్రకటించారు. మంగళవారం సెస్ ప్రధాన కార్యాలయంలో చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నికల ప్రక్రియ జరిగింది. సెస్ వైస్ చైర్మన్‌గా దేవరకొండ తిరుపతి ఎన్నికైనట్లు ఆమె తెలిపారు. సెస్ తంగళపల్లి డైరెక్టర్‌గా చిక్కాల రామరావు గెలుపొందగా కోనరావుపేట డైరెక్టర్‌గా దేవరకొండ తిరుపతి ఎన్నికయ్యారు. సోమవారం జరిగిన సెస్ ఓట్ల లెక్కింపులో అన్ని డైరెక్టర్ స్థానాలను బిఆర్‌ఎస్ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందిన విషయం తెలిసిందే.

దీంతో మంత్రి కెటిఆర్ సూచనతో చిక్కాల రామరావు చైర్మన్‌గా నామినేషన్ దాఖలు చేసి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు అభినందనలు వెల్లువెత్తాయి. చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి నాయకులు, సెస్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

**సెస్ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కెటిఆర్**

సెస్ పాలకవర్గానికి బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్ శుభాకాంక్షలు తెలిపారు. సెస్ చైర్మన్‌గా ఎన్నికైన చిక్కాల రామరావు, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన దేవరకొండ తిరుపతితో పాటు నూతన పాలకవర్గానికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని రైతాంగం, ప్రజలు అద్భుతమైన విజయాన్ని అందించి బిఆర్‌ఎస్ పార్టీ బాధ్యతను మరింత పెంచారని పెర్కొన్నారు

## వారం - వర్జ్యం

28-12-2022 బుధవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, పుష్య మాసం, శుక్ల పక్షం, కార్తి మూల
షష్ఠి రా.12-47; శతభిషం సా.06-55
వర్జ్యం రా.01-00 ల 02-31
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**వృషభం:** కుటుంబంలో ఐకమత్యం లోపిస్తుంది.క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** ప్రయాణం లాభిస్తుంది. ఉద్యోగులకు స్థాన చలన సూచనలున్నాయి.

**కర్కాటకం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు.

**సింహం:** వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.దేవాలయాలు సందర్శిస్తారు.

**కన్య:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. చిరు వ్యాపారులకు లాభదాయకం.

**తుల:** ఆరోగ్య సమస్యలుంటాయి. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. గృహ ప్రాప్తి.

**వృశ్చికం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. చిరు వ్యాపారులకు సామాన్యం.

**వృశ్చికం:** ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి. క్రయ-విక్రయాలు బాగుంటాయి.

**మకరం:** చేజారిపోయాయి అనుకున్న వస్తువులు తిరిగి లభిస్తాయి. వాహన యోగం.

**కుంభం:** స్త్రీలకు శుభ యోగం. స్థిరాస్తులు కొనుగోలు చేసే సూచనలున్నాయి.

**మీనం:** భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. ముఖ్యమైన నిర్ణయం అమలు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## హాత్ సే హాత్ జోడో కార్యక్రమానికి ఉత్తమ్‌కుమార్, విహెచ్, పల్లంరాజుకు బాధ్యతలు

### తెలంగాణాకు గిరీష్ బాధ్యతలు

**హైదరాబాద్, డిసెంబరు 27 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే భారత్ జోడో యాత్ర చేపట్టగా, తాజాగా హాత్ సే హాత్ జోడో కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమానికి అన్ని రాష్ట్రాలకు పరిశీలకులను నియమించింది. తెలంగాణ రాష్ట్రానికి పరిశీలకుడిగా గిరీష్ చోడంకర్‌ను ఏఐసిసి నియమించింది. ఏపి పరిశీలకుడిగా ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నియామకం కాగా, పుదుచ్చేరికి హనుమంతరావు, మహారాష్ట్రకు పల్లంరాజును ఏఐసిసి నియమించింది. ఈ మేరకు కెసి వేణుగోపాల్ ఉత్తర్వులు జారీచేశారు.

## రోహిత్ సవాల్

రెడ్డిని మంగళవారం నాడు విచా రణకు రావాలని ఈడీ అధికారులు ఆదేశించగా ఆయన గైర్హాజర్ అయ్యారు. ఉదయం వేళ రోహిత్ రెడ్డి వస్తారని ఈడీ అధికారులు భావించినా ఆయన రాకపోవడంతో మధ్యాహ్నానికి విచారణను వాయిదా వేశారు. మధ్యాహ్నం కూడా ఆయన రాలేదు. ఇదే సమయంలో రోహిత్ రెడ్డి నుంచి ఈడీ అధికారులకు మెయిల్ అందింది. మం గళవారం నాటి విచారణకు తాను రావడం లేదని, ఈడీ విచారణపై తాను హైకోర్టులో సవాల్ చేశానని, దీనిపై బుధవారం విచారణ వున్నందున, దీని తరువాత తన న్యాయవాదులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటానని అందులో వుంది. కాగా రోహిత్ రెడ్డి విచారణకు గైర్హాజర్ అయిన విషయాన్ని ఉన్నతాధికారులకు ఈడీ అధికారులు సమాచారం అందించారు. ఈ విషయమై రోహిత్ రెడ్డిపై తదుపరి చర్యలకు ఈడీ అధికారులు సిద్ధమవుతున్నట్లు తెలిసింది.

## టీకా డోసు రూ.800

ఇంకొవాక్ పేరుతో లభ్యమయ్యే ఈ టీకా కొవిన్ యాప్ ద్వారా అందుబాటులో ఉంటుందని తెలిపింది. ముక్కు ద్వారా తీసుకునే ఈ టీకా జనవరి నాలుగో వారంలో మార్కెట్లోకి రానుంది. ఇప్పటికే కొవాగ్జిన్ లేదా కొవిషీల్డ్ వ్యాక్సిన్ రెండు డోసులు తీసుకున్నవారు ఇం డొవాక్ నాసికా టీకాను బూస్టర్‌గా పొందవచ్చు. ప్రస్తుతానికి ప్రైవేటు ఆసుపత్రుల్లో మాత్రమే ముక్కు ద్వారా తీసుకునే ఈ టీకా అందుబాటులో ఉంటుంది. జాతీయ కొవిడ్ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో దీన్ని ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. బిబివి154గా పిలిచే ఈ నాసికా టీకా ఇంకొవాక్ బ్రాండ్ పేరుతో మార్కెట్లో లభ్యమవుతుంది. కరోనాపై పోరులో ఇది కూడా సమర్థంగా పనిచేస్తున్నట్లు ప్రయోగ పరీక్షల్లో తేలింది. ప్రపంచంలో రెండు డోసుల్లో ముక్కు ద్వారా తీసుకునే మొట్టమొదటి ప్రాథమిక టీకా కూడా ఇదేనని భారత్ బయోటెక్ వెల్లడించింది.

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:27/12/22

DAY - SINGAM SERIES Dr No:167
1st Prize Rs.100000/- 542964
2nd Prize Rs.7000/- 31502
3rd Prize Rs.3500/-
06495 06713 11067 14754 22006
55647 65576 81221 85817 93846
4th Prize Rs.200/-
0763 2003 2058 2418 4291 4325 6569
8218 8611 8954
5th Prize Rs.100/-
1108 1413 1995 2415 3333 6268 6426
8373 9325 9411
6th Prize Rs.50/-
0048 1345 3016 4375 5777 7045 8843
0337 1544 3020 4390 5863 7098 8897
0367 1814 3158 4632 6127 7108 8965
0526 1966 3260 4801 6223 7196 9205
0543 1989 3339 4819 6248 7559 9208
0556 2141 3642 4872 6343 8205 9339
0635 2151 3857 4913 6458 8314 9550
0707 2193 3876 4914 6499 8326 9684
0925 2252 3976 4942 6589 8421 9722
0939 2268 4046 5037 6594 8478 9875
1048 2332 4167 5168 6697 8705
1100 2764 4239 5318 6784 8773
1110 2873 4249 5325 6826 8813
1202 2888 4288 5396 6830 8828
1244 2949 4292 5707 6855 8829

DAY - KUIL SERIES Dr No:167
1st Prize Rs.100000/- 657341
2nd Prize Rs.7000/- 29185
3rd Prize Rs.3500/-
01334 08124 26973 44711 46057
64481 66426 81836 81872 87059
4th Prize Rs.200/-
1160 2650 4379 6373 6707 7569 7794
7869 7874 8670
5th Prize Rs.100/-
0478 1907 3939 4208 4496 5602 6748
7709 7943 8316
6th Prize Rs.50/-
0004 1083 2595 3932 5159 7208 9398
0015 1133 2663 3964 5161 7408 9417
0028 1286 2741 4106 5440 7462 9444
0049 1484 2900 4202 5796 7472 9476
0100 1616 2945 4259 5899 7801 9554
0131 1634 2970 4275 6046 7915 9705
0215 1640 2971 4367 6050 7978 9709
0232 1903 2977 4421 6076 8074 9909
0273 1946 3072 4616 6119 8583 9922
0274 1986 3260 4816 6158 8766 9964
0363 2069 3302 4845 6202 8905
0382 2246 3534 4847 6249 9039
0388 2451 3610 4915 6486 9043
0419 2530 3728 4934 6614 9158
0971 2576 3891 5045 6758 9300

### ROSA DEER SUPER TUESDAY
DrawDate on:27/12/22

DAY - ROSA SERIES Dr No:167
1st Prize Rs.100000/- 884738
2nd Prize Rs.7000/- 88920
3rd Prize Rs.3500/-
24767 44023 44507 48318 53465
58465 65812 76110 77918 86002
4th Prize Rs.200/-
1137 2322 3291 4018 4216 5415 5695
7320 8176 9866
5th Prize Rs.100/-
1015 2463 2551 3104 4196 4509 6081
6667 6822 6895
6th Prize Rs.50/-
0006 1432 2343 3644 5226 6583 8268
0025 1538 2376 3737 5295 6731 8317
0088 1542 2563 3884 5466 6958 8517
0128 1599 2567 3925 5547 6983 9040
0255 1635 2655 3945 5648 6985 9561
0299 1711 2696 4137 5667 7052 9589
0360 1763 2717 4395 5760 7297 9669
0535 1774 2798 4586 5764 7696 9695
0565 1797 2897 4614 5770 7790 9725
0574 1842 2953 4700 5802 7818 9744
0631 2035 2981 4822 6261 7863
0667 2072 3036 4823 6301 7894
0676 2109 3100 4841 6440 7895
1037 2204 3149 4932 6528 8019
1149 2213 3579 5045 6555 8078

DAY - DEER SERIES Dr No:167
1st Prize Rs.100000/- 243926
2nd Prize Rs.7000/- 82710
3rd Prize Rs.3500/-
04380 35256 43563 51042 78031
79044 87734 88380 94928 99422
4th Prize Rs.200/-
0647 0925 2371 4662 5941 6328 6771
8837 8935 9681
5th Prize Rs.100/-
1619 2251 2667 4669 7418 8379 8949
9138 9198 9484
6th Prize Rs.50/-
0148 1781 3347 4313 5903 7287 8474
0186 1862 3385 4438 6037 7416 8551
0285 1881 3446 4572 6142 7451 8970
0300 2175 3456 4581 6173 7747 9021
0525 2385 3505 4648 6176 7879 9063
0642 2426 3639 4723 6215 7936 9182
0797 2500 3798 4834 6309 8117 9403
0963 2571 3824 5306 6396 8172 9455
1094 2777 3837 5419 6617 8173 9520
1608 2843 3917 5468 6701 8278 9733
1678 2903 4019 5512 6714 8289
1699 2971 4056 5519 6756 8323
1718 2997 4181 5696 6799 8338
1727 3019 4249 5771 6876 8394
1740 3115 4259 5788 7179 8450

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:27/12/22

DAY - THANGAM SERIES Dr No:167
1st Prize Rs.100000/- 459159
2nd Prize Rs.7000/- 26497
3rd Prize Rs.3500/-
10477 11992 21472 31467 34957
54233 56085 79268 87111 87918
4th Prize Rs.200/-
1305 1401 1801 2458 2667 2900 4212
6169 9121 9438
5th Prize Rs.100/-
0163 0871 1131 2176 4513 5821 6157
7460 8391 8742
6th Prize Rs.50/-
0089 1644 3190 4082 5027 6677 8879
0289 1666 3204 4171 5062 6701 8941
0299 1949 3233 4234 5086 6885 9092
0488 1987 3277 4287 5270 6897 9132
0557 2023 3359 4381 5326 7185 9143
0655 2205 3393 4397 5395 7321 9490
0669 2236 3429 4514 5577 7397 9545
0694 2375 3466 4609 5767 7520 9658
0748 2467 3520 4661 5882 7529 9919
0897 2512 3529 4731 5923 8002 9921
1154 2681 3640 4754 6101 8305
1218 2764 3897 4889 6268 8360
1354 2765 3898 4890 6298 8434
1493 2835 3928 5013 6491 8646
1515 2905 4003 5024 6543 8806

DAY - VAIRAM SERIES Dr No:26
1st Prize Rs.50000/- 164973
2nd Prize Rs.7000/- 79049
3rd Prize Rs.3500/-
23508 44231 47657 47755 63641
74569 75931 84748 89921 91566
4th Prize Rs.200/-
0262 0321 3943 5646 6381 6958 7632
8033 9451 9634
5th Prize Rs.100/-
0223 1219 1468 1802 3367 6515 6735
7573 8710 9638
6th Prize Rs.50/-
0023 1731 3437 4713 6008 7629 9269
0086 1772 3808 4876 6061 7659 9273
0150 1892 4072 4889 6063 7745 9319
0269 2176 4154 4983 6156 7857 9374
0361 2273 4184 5235 6366 7936 9385
0393 2321 4209 5283 6427 7967 9527
0500 2334 4251 5325 6475 8041 9582
0586 2515 4332 5345 6666 8143 9637
0650 2560 4394 5429 6762 8224 9752
0854 2609 4499 5515 6867 8684 9830
0865 2642 4526 5540 7056 8839
1105 2755 4540 5628 7172 8845
1317 2852 4546 5637 7176 8894
1417 3046 4601 5651 7313 8937
1460 3202 4651 5884 7595 9254

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:27/12/22

DAY - NALLANERAM SERIES Dr No:167
1st Prize Rs.50000/- 293323
2nd Prize Rs.7000/- 11544
3rd Prize Rs.3500/-
03799 12183 32721 38362 55794
63069 67770 83378 85068 88707
4th Prize Rs.200/-
0096 0455 2709 2963 3594 4946 6125
6971 8914 9452
5th Prize Rs.100/-
0118 1851 2875 2984 3361 4168 4355
5878 7580 9720
6th Prize Rs.50/-
0229 1842 2855 4173 6008 7392 8941
0364 1866 3124 4175 6185 7437 9106
0476 1924 3138 4367 6637 7452 9120
0596 2053 3144 4406 6648 7722 9261
0726 2296 3148 4609 6731 7804 9388
0876 2367 3351 4632 6769 7826 9475
0888 2464 3375 4733 6812 8020 9597
0939 2518 3503 5073 6908 8090 9774
1037 2541 3719 5135 6921 8159 9831
1114 2542 3737 5447 6947 8229 9840
1206 2578 3785 5492 6961 8324
1228 2657 3969 5521 6967 8691
1421 2679 3996 5580 6978 8783
1627 2765 4039 5819 7022 8820
1722 2810 4162 5960 7078 8934

DAY - MANI SERIES Dr No:26
1st Prize Rs.50000/- 435604
2nd Prize Rs.7000/- 66887
3rd Prize Rs.3500/-
01627 10226 16209 24226 33250
37211 37554 47183 76836 92376
4th Prize Rs.200/-
1221 3439 3559 3873 4104 4810 5276
5539 5682 7148
5th Prize Rs.100/-
0100 0659 1401 2203 3785 6466 6651
6937 8100 8208
6th Prize Rs.50/-
0036 1291 3170 4418 6001 7339 9366
0187 1304 3181 4507 6070 7391 9482
0258 1732 3215 4734 6254 7559 9621
0264 1908 3415 4820 6309 7828 9630
0291 1978 3475 4925 6473 8010 9635
0302 2144 3516 4942 6713 8093 9680
0334 2153 3561 5007 6755 8167 9710
0602 2192 3778 5150 6825 8213 9897
0620 2410 3957 5289 6854 8627 9967
0656 2463 4029 5346 6909 8634 9989
0692 2802 4049 5546 7126 8697
0829 2856 4115 5634 7189 9045
0868 2971 4293 5663 7265 9059
0890 3086 4317 5701 7272 9149
0914 3147 4403 5907 7334 9331

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:27/12/22

DAY - KUMARAN SERIES Dr No:167
1st Prize Rs.50000/- 433418
2nd Prize Rs.7000/- 55122
3rd Prize Rs.3500/-
07397 10821 13873 19846 19950
21057 32566 37239 59277 88478
4th Prize Rs.200/-
0076 0796 1454 1646 2553 3709 6150
7308 7853 8641
5th Prize Rs.100/-
0429 0774 1037 3272 3687 4349 4452
6312 6652 8183
6th Prize Rs.50/-
0228 1341 2790 4156 5493 7469 9438
0349 1589 2876 4352 5540 7673 9440
0439 1654 2923 4405 6037 7951 9601
0517 1663 3110 4434 6203 8039 9711
0522 1781 3162 4480 6320 8363 9719
0585 1816 3415 4565 6414 8681 9746
0630 1831 3665 4591 6471 8733 9752
0637 1835 3702 4670 6531 8802 9763
0653 2026 3707 4686 6658 8819 9783
0706 2113 3729 5085 6852 8843 9943
0997 2128 3765 5320 6895 8979
1052 2342 3865 5379 7001 9044
1069 2394 3879 5413 7152 9116
1122 2426 3883 5417 7171 9144
1186 2547 4041 5481 7380 9241

DAY - VISHNU SERIES Dr No:167
1st Prize Rs.50000/- 938222
2nd Prize Rs.7000/- 72800
3rd Prize Rs.3500/-
04020 08957 12723 40952 55844
61633 62492 83008 95028 98626
4th Prize Rs.200/-
0621 1394 2686 3173 6731 7268 8164
8560 8605 9966
5th Prize Rs.100/-
1200 2777 2857 2885 2973 4549 5714
7231 8036 9487
6th Prize Rs.50/-
0066 2153 3378 5209 6899 8024 8897
0231 2224 3395 5257 6926 8292 8923
0333 2463 3472 5323 6984 8316 9189
0480 2480 3900 5639 7001 8332 9368
0540 2517 3919 5682 7131 8441 9373
0603 2560 4180 5752 7270 8470 9478
0760 2577 4183 5876 7394 8538 9530
0908 2610 4190 5910 7413 8587 9590
1049 2703 4261 5973 7510 8659 9615
1120 2809 4373 6020 7653 8690 9803
1556 2876 4666 6368 7787 8695
1882 2978 4874 6477 7880 8717
1947 3012 4918 6502 7985 8785
2077 3131 4955 6511 7990 8814
2101 3371 5050 6725 8018 8894

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:27/12/22

SWARNALAXMI SERIES Dr No:167
1st Prize Rs.50000/- 321117
2nd Prize Rs.7000/- 43406
3rd Prize Rs.3500/-
19645 21701 32841 43905 54144
54837 65266 76634 87402 98527
4th Prize Rs.200/-
0854 0905 1540 1861 1891 7532 7715
8736 8876 9547
5th Prize Rs.100/-
0478 1558 2298 2455 6186 6482 7077
7217 8130 9172
6th Prize Rs.50/-
0002 1824 2968 4582 6262 7674 9106
0150 1841 3107 4784 6325 7808 9223
0324 2057 3130 4807 6334 7868 9292
0348 2071 3461 4999 6365 7903 9302
0614 2085 3534 5355 6436 8098 9344
0632 2101 3553 5436 6497 8252 9449
0968 2106 3876 5450 6692 8331 9607
0980 2157 3919 5626 6838 8566 9907
1097 2325 4053 5727 6886 8610 9932
1107 2454 4240 5782 7110 8650 9982
1246 2556 4259 6027 7216 8719
1263 2668 4311 6090 7388 8787
1325 2669 4462 6192 7439 8903
1386 2779 4491 6213 7588 8947
1769 2925 4500 6259 7590 9060

DAY - LION SERIES Dr No:26
1st Prize Rs.50000/- 153806
2nd Prize Rs.7000/- 86859
3rd Prize Rs.3500/-
18736 29341 29621 31365 42749
53725 64662 75270 86350 97268
4th Prize Rs.200/-
0524 3216 4727 4865 5552 6405 6973
6985 7486 8821
5th Prize Rs.100/-
0360 0461 0746 2553 3375 3500 4771
7932 9417 9445
6th Prize Rs.50/-
0212 1723 4182 5287 6333 7628 8759
0329 2106 4229 5613 6507 7660 8852
0393 2158 4332 5648 6508 7713 8950
0517 2227 4533 5848 6687 7825 8994
0535 2269 4579 5941 6689 7900 9077
0608 2826 4715 6009 6710 7954 9192
0802 2930 4836 6027 6756 7956 9195
0947 2952 4862 6084 6881 8003 9387
0959 2981 4864 6167 7028 8046 9790
1020 3046 4954 6168 7058 8047 9948
1069 3058 5053 6170 7107 8297
1157 3094 5077 6171 7136 8308
1282 3432 5106 6251 7280 8467
1445 4117 5200 6307 7284 8517
1545 4172 5220 6331 7297 8585

# హెల్మెట్ నిబంధనలపై పునర్:పరిశీలించాలి

## శిథిలావ్యవస్థ క్వార్టర్లపై దృష్టిసారించాలి-గౌతం శంకరయ్య

రామగిరి, డిసెంబర్27, ప్రభాతవార్త

కార్మికులు నిత్యం డ్యూటీకి వచ్చే క్రమంలో ఇంటినుంచే హెల్మెట్ పెట్టుకురావలనే నిబంధనపై యాజమన్యం పునర్పరిశీలించాలని, హెల్మెట్ లేదని ఆయా గనుల ప్రధాన గేట్ వద్దనే కార్మికులను అడుకోవడం మానుకొని, కార్మికులు నివసించే పలు క్వార్టర్ల శిథిలావ్యవస్థలో ఉన్నాయని, వాటిని పూర్తిస్థాయిలో రిపేర్ చేయించాలని టీబీజీకేఎస్ ఆర్జీ3 ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళ్ళితే ఆయన మంగళవారం సెంటీనరీకాలనీలో మాట్లాడారు. రామగిరి మండలం లోని సింగరేణి సంస్థ ఆర్జీ3, ఏపిఎ ఏరియాలో పరిధిలో వివిధ గనుల్లో పని చేసే కార్మికులు డ్యూటీకి వచ్చే క్రమంలో వారి రక్షణ దృష్ట్యా హెల్మెట్ ధరించాలనే యాజమన్యం సూచన సంతోషకరమేనని, కానీ వారు హెల్మెట్ ధరించకుంటే కార్మికులను ప్రధాన గేట్ వద్దనే అడ్డుకోవడం



మాను కోవాలని అన్నారు. ముందు సెంటీనరీకాలనీలో నివసించే పలు క్వార్టర్లు అనేకంగా శిథిలావ్యవస్థలో ఉన్నాయని కార్మికుల, కుటుంబ సభ్యుల రక్షణ దృష్ట్యా ముందు వాటిని పూర్తి స్థాయిలో రిపేర్ చేయించి కార్మి కుల కుటుంబాల సభ్యు లకు భధ్రతను కల్పించాలని గౌతం శంకరయ్య డిమాండ్ చేశారు.

## ఉచిత హోమియో వైద్య శిబిరానికి విశేష స్పందన

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం సీతంపేట గ్రామంలో మంగళవారం నిర్వహించి ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని విశేష స్పందన లభించింది. హోమియోపతి డాక్టర్ శ్రీవాణి, సర్పంచ్ నగేష్‌లు ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామానికి చెందిన సుమారు 150 మంది ఈ వైద్య శిబిరంలో పాల్గొనగా డాక్టర్ శ్రీవాణి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామంలో అనారోగ్య సమస్యలపై ప్రజలు సర్పంచ్ దృష్టికి తీసుకుపోగా, వెంటనే స్పందించి హోమియోపతి వైద్యురాలిచే ఈ ఉచిత శిబిరాన్ని నిర్వహించడం పట్ల సర్పంచ్, డాక్టర్‌కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జక్కుల ఓదెలు, ఎఎన్ఎం దుర్గా, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### - ముత్తారం ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని లక్కారంలో గల ప్రభుత్వ పాఠశాలలో చేపడుతున్న మన ఊరు మన బడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్ సూచించారు. ఈ మేరకు మంగవారం ఆయన పనులను పరిశీలించారు. నాణ్యతతో కూడిన పనులను త్వరితగతిన చేపట్టాలని గుత్తేదారుకు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపిఓ బైరి వేణు మాధవ్, సర్పంచ్ అత్తె లలిత చంద్రమౌళి, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, రమేష్ తదితరులున్నారు.

## గంటలోనే దొంగతనం చేధించిన పోలీసులు

రాయికల్, ప్రభాతవార్త

మండలం లోని కుమ్మరి పల్లి గ్రామానికి చెందిన ఉడుత శ్రీనివాస్ అనే వ్యక్తి రాయికల్ పట్టణంలో ఓ సెల్ పాయింట్ నిర్వ హిస్తు న్నాడు. కిరాయి డబ్బులు రూ. లక్ష 30వేల



రూపాయలను కిరాయి కట్టేందుకు తెచ్చిన డబ్బులను ఓ దొంగ దొంగలించి పారిపోతుండగా రాయికల్ ఎస్సై కిరణ్‌కుమార్ సమాచారం ఇవ్వడంతో ఎస్సై కిరణ్‌కుమార్ పోలీసు సిబ్బందిని అలర్ట్ చేయడంతో ఇద్దరు యువకుల సహాయంతో పోయిన రూ. లక్ష 30వేలు రికవరీ చేసి బాధితునికి అప్పగించారు.

## పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని గోపరపల్లి గ్రామానికి చెందిన బండి గట్టయ్య (33) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. వివరాలలోకి వెళితే.... బండి గట్టయ్య వ్యవసాయ భూమిలో సేద్యం చేసుకుంటూ హార్వేస్టర్ డ్రైవర్‌గా కొనసాగుతున్నాడు. తన వ్యవసాయ భూమిలో పంట నష్టం జరగడంతో ఆర్థిక పరిస్థితి బాగాలేనందున మద్యానికి బానిసై ఈనెల 18న పురుగుల మందు తాగడంతో పరిస్థితి గమనించిన కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఇతని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోత్కపల్లి ఎస్ఐ ఏ. మహేందర్ తెలిపారు. కాగా గట్టయ్యకు ఇద్దరు కూతుర్లు కలరు.

## రైతు, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై కేసు నమోదు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మండలంలోని కొనరావుపేట గ్రామానికి చెందిన విలాసాగర్ జ్యోతికిరణ్ అనే మహిళ అదే గ్రామానికి చెందిన తోట తుక్కయ్య రైతు పొలంలో వరినాట్ల కూలీ పనులకు వెళ్ళగా విద్యుత్‌ఘాతానికి గురికాగా...సంబంధితా పొలం యాజమాని, గ్రామ విద్యుత్ ఆధికారుల నిర్లక్ష్యం వల్లనే విద్యుత్‌ఘాత ప్రమాదం జరిగిందని మెట్‌పల్లి ఎస్సై మన్మథరావుకు మంగళవారం బాధిత మహిళ కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. వివరాళ్ళోకి వెళితే...ఈనెల 20న తోట తుక్కయ్య రైతుపొలంలో ఉదయం 10గం.లకు వరినాట్లు వేస్తున్న తరుణంలో అక్కడే ఉన్న పొలం ఒడ్డున ఉన్న ట్రాన్స్ ఫార్మర్ కు ఎలాంటి రక్షణ ఏర్పాట్లు అమర్చకపోవడంతో ప్రమాదవశాత్తు జ్యోతికిరణ్‌కు తీవ్ర గాయాలవ్వగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కాగా సంబంధిత పొలం యాజమాని రైతు పొలంలో ట్రాన్స్‌ఫార్మర్‌కు రక్షణ ఏర్పాట్లు చేయకపోవడం, విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇట్టి ఘటన జరిగిందని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపించారు.

## నేరాలు-దారుణాలు



## ఎస్‌యూ డిగ్రీ పరీక్షల్లో 12 మంది డిబార్

కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:

శాతవాహన యూనివర్సిటీ(ఎస్‌యూ)డిగ్రీ పరీక్షల్లో 12 మంది డిబార్ అయినట్లు,యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీరంగా ప్రసాద్ ఒక ప్రకటనలో మంగళవారం పేర్కొన్నారు.డిగ్రీ 3వ సెమిస్టర్‌లో 4గురు,5వ సెమిస్టర్‌లో 8మంది విద్యార్థులు పరీక్ష కేంద్రాల్లో మాల్ ప్రాక్టీస్ చేస్తూ మంగళవారం పట్టుబడటంతో,వారిని డిబార్ చేసినట్లు ఆయన తెలిపారు.

## మేదరి సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్‌ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా మేదరి సంఘం జిల్లా అధ్యక్షులుగా మదిర రవీందర్ ఎన్నికైన సందర్భంగా ఆయనను జమ్మికుంట బిఆర్ఎస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా జమ్మికుంట మండల మేదరి సంఘం మండల అధ్యక్షునిగా చింతల శ్రీనివాస్‌ని ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు టంగుటూరి రాజ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,మేదరి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వొకేషనల్ కోర్సుల ప్రారంభం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

2022-23 సంవత్సరానికి గాను సింగరేణి సేవా సమితి ఆర్జీ 2 ఆధ్వర్యంలో నిర్వహించే వొకేషనల్ కోర్సులైన టైలరింగ్, మగ్గం, బ్యూటిషీయన్, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులను ఈ నెల 29న గురువారం కమ్యూనిటీ హాల్‌లో ప్రారంభించనున్నట్లు ఏరియా డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీలలో యోగా సెంటర్స్‌ను కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న మహిళలు హాజరు కావాలని కోరారు.

# తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల ఆందోళన

### ధరణి పోర్టల్ రద్దు చేయాలని డిమాండ్

### రైతుల భూసమస్యలు పరిష్కరించాలి

### రెవెన్యూ రికార్డుల్లో తప్పులపై,అధికారుల నిర్లక్ష్యంపై ఆంధోళన

బుగ్గారం,ప్రభాతవార్త :



ధరణి పోర్టల్ ద్వారా ఏర్పడ్డ సమస్యలు 5 సంవత్సరాలు అయినా పరిష్కారంకు నోసుకోకపోవడంతో విసిగివేసారిన బుగ్గారం రైతులు మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు.గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నక్క చంద్రమౌళి ఆధ్వర్యంలో బుగ్గారం రైతులు తహశీల్దార్ కార్యాలయ ముందు దర్నా నిర్వహించారు.రైతు సమస్యలపై,ధరణి పోర్టల్ ద్వారా ఏర్పడ్డ సమస్యలపై,రెవెన్యూ శాఖ రికార్డులలో గల్లంతైన భూముల పట్ల,అధికారుల నిర్లక్ష్యం పట్ల నినాదాలు చేశారు.ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలని,రైతుల సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని,రికార్డులలో సరి చేయాలని వారంతా డిమాండ్ చేశారు. రికార్డుల్లో గల్లంతైన భూముల వివరాలు తెలపకుండా పిర్యాదు చేసినా స్పందించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు,సిబ్బందిపై రైతులు మండిపడ్డారు.ధరఖాస్తు చేసి ఫీజులు చెల్లించినా పహాణీ నకలు ఇవ్వడం లేదని, ఆన్‌లైన్‌లో సర్వే రుసుము చెల్లించినా సర్వే చేయడం లేదని రైతులు అధికారుల ప్రవర్తనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే తమ సమస్యలు పరిష్క రించకపోతే బాదిత రైతులంతా ఒక సంఘంగా ఏర్పడి న్యాయ పోరాటం చేస్తామని హెచ్చ రించారు. అనంతరం బుగ్గారం తహ శీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ కోర్ కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి,కో చైర్మన్ పెద్దనేని రాగన్న, విడిసి ఉపాధ్యాక్షులు సుంకం ప్రశాంత్, కళ్లెం నగేష్,ఏలేశ్వరం శంకరయ్య,బాధిత రైతులు నక్క రాజలింగు, పుప్పాల గంగన్న,పుప్పాల వినోద్, జంగ నీరజ్,సామల్ల శ్రీను,ముదారి ఉమేష్, కోలేటి మహేష్, పరుమల్ల వెంకటేష్, చింతపండు బుచ్చన్న, గననేని రవి,ఎం. సత్తయ్య, సీగిరి మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

వార్త

నిశ్చలమైన, ప్రశాంతమైన మనస్సే మనిషికి గొప్ప భాగ్యం.

-జాన్ లాసెటర్

-సెయింట్ అగస్టీన్

# నష్టాల సాగు ఇంకెన్నాళ్లు?

మాటలు కోటలు దాటుతుంటే చేతలు గడపదాటలేదంటారు. వ్యవసాయం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు ఇందుకు అద్దంపడుతుంది. కోట్లాది రూపాయలతో ఎన్నోరాయితీలతోపాటు రైతుల సంక్షేమం కోసం మరెన్నో కార్యక్రమాలు చేపడుతున్నా రైతుల జీవనవిధానంలో ఆశించిన మార్పు రావడంలేదు. రానున్న ఐదేళ్లలో రైతుల ఆదాయం రెట్టింపుచేస్తామని కేంద్ర పెద్దలు బహిరంగంగానే ప్రకటించి ఐదేళ్లు గడిచిపోయినా రెట్టింపు సంగతి దేవుడెరుగు నష్టాలు పెరిగిపోతున్నాయి. ఎవరెన్ని మాటాడినా, ఇంత చేశామని చెప్పుకుంటున్నా దేశంలో రైతుల పరిస్థితి నానాటికి దిగజారిపోతున్నది.కారకులు ఎవరైనా, కారణాలు ఏమైనా రైతులు ఎంతోకాలంగా బలైపోతూనే ఉన్నారు. 'నీ చేతన్ నా చేతన్ వరమడిగిన కుంతిచేతన్, వాసవి చేతన్… అరయంగా కర్ణుడీల్గె ఆర్వురి చేతన్' అన్నట్లు రైతుల ఈదుస్థితికి ఎంతోమంది మరెన్నో విభాగాలతోపాటు ప్రకృతిచేస్తున్న విన్యాసాలు కూడా కారణమవుతున్నాయి. గత దశాబ్దంగా ప్రకృతి రైతుల పట్ల పగబట్టి వ్యవహరిస్తున్నదేమోననిపిస్తున్నది. అయితే అతివృష్టి, లేకుంటే అనావృష్టితో దేశంలోని రైతులు అల్లాడిపోతున్నారు. కొన్నిరాష్ట్రాల్లో అతివృష్టికి గురైతే మరికొన్ని రాష్ట్రాల్లో అనావృష్టి గురవుతున్నాయి. ఒకే రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో పరిస్థితి తీవ్ర అనావృష్టి కాగా, మరికొన్ని జిల్లాలు అతివృష్టితో అల్లాడిపోతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వం చేతనైనంత చేయూతనిస్తుంది. తోటి మానవులుగా ఎందరో వ్యక్తులు, ఎన్నో స్వచ్ఛందసంస్థలు చేతనైనంత సహాయం చేస్తున్నాయి. కానీ అతివృష్టితో, వరదలతో సర్వం కోల్పోయిన వారిని ఈ సహాయాలు ఎన్నిఅయినా తాత్కాలిక ఉపశమనం కలిగిస్తాయే తప్ప నష్టాలఊబి నుండి వారిని బయటకు తీసుకురాలేవు. తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల పట్ల కొంత శ్రద్ధ చూపెడుతున్నారు. రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలు ప్రవేశపెట్టి ఏదో చేయాలనే తపన పడుతున్నారు. రైతులపక్షపాత ప్రభుత్వంగా తమ పాలనను అభివర్ణించే ప్రయత్నం కూడా చేస్తున్నారు.కాని రైతులను దగాచేస్తున్న దళారులను మరికొందరి మోసగాళ్లపై ఉక్కుపాదం మోపడంలో మాత్రం తెలుగు రాష్ట్రాల అధినేతలు అంతగా సఫలీకృతం కావడం లేదు. రైతులకు కావలసింది మాటలు, బాటలు, వాగ్దానాలు కాదు. ఎవరి దయాదాక్షిణ్యాలమీదనో బతకాలని దేశంలో ఏరైతు కోరుకోడు. వారికి న్యాయబద్ధంగా రావలసింది, కావలసింది అందేలా చూడాల్సిన బాధ్యత అటు కేంద్ర, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. అందులో పాలకులువైఫల్యం చెందుతున్నారు. ఈ వైఫల్యాలు అన్నదాతల ఆత్మహత్యలకు, వ్యవసాయరంగం కుదేలైపోవడానికి ప్రధాన కారణం. ఈ విషయాన్ని విస్మరించి ఏదేదో చేస్తామని ప్రకటించడం ఎంతవరకు న్యాయమో పెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి.మొత్తం వ్యవసాయరంగానికి మూలం విత్తనాలు, ఎరువులు.అలాగే మొలచిన మొక్కలను చీడపీడలు ఆశించకుండా కాపాడే క్రిమిసంహారక మందులు, పెరుగుదలకు ఉపయోగపడే ఎరువులు అత్యంత ప్రధానమైనవి. నాణ్యమైన విత్తనాలను సరసమైన ధరలకుసకాలంలో అందించాలి. ఆ ప్రయత్నం చేస్తున్నట్లు పాలకులు చెప్పుకుంటున్నా వాస్తవపరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. నకిలీ, నాసిరకం విత్తనాలు దేశమంతా సరఫరా అవుతున్నాయి. తలతాకట్టుపెట్టి అప్పోసాప్పోచేసి మొత్తం పెట్టుబడిపెట్టి శ్రమంతాచేసిన తర్వాత కోతకు వచ్చే సమయంలో అవి నాసిరకానివో, నకిలీవో అనితేలితే రైతులు కుప్పకూలిపోతున్నారు. అప్పులుచేసే మార్గంలేక, మళ్లీ అప్పు పుట్టక, మరో తోవకానరాక, ఆత్మాభిమానం చంపుకొని అప్పులవారి ముందు తలవంచుకొనలేక అన్నదాతలు ఆత్మార్పణ చేసుకుంటున్నారు. ఒకరుకాదు, ఇద్దరు కాదు వేలాదిమంది నేలతల్లిని నమ్ముకున్న హాలికులు అదే భూమిలో అర్థాంతరంగా కలిసిపోతున్నారు. రైతులు ఇలా మోసపోకుండా రైతులను దగాచేసే వారిని కట్టడి చేసేందుకు పటిష్టమైన విత్తనచట్టాన్ని తీసుకువస్తామని పాలకులు ఏనాటినుంచో హామీల మీద హామీలు ఇస్తున్నారు. అవి కాగితాలకు, ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. ఈ విషయంలో కేంద్రపెద్దలు ఎందుకు శ్రద్ధ తీసుకోవడం లేదో అర్థంకాదు.ప్రస్తుతం ఉన్నవిత్తన చట్టం రైతులకంటే దళారుల రక్షణకే ఉపయోగపడేలా ఉంది. దీనిని మార్చాలని విత్తనచట్టం రైతులకు కవచంలా ఉండేలా రూపొందించాలని రైతులు చేస్తున్న విజ్ఞప్తులు అటకెక్కించారనే చెప్పొచ్చు. ఏళ్లతరబడి ఆ చట్టం పార్లమెంటులో నిద్రపుచ్చుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. పార్లమెంటు ఆమోదం పొంది చట్టం రూపం దాల్చకుండా ఈ నకిలీ వ్యాపారస్తులే అడ్డుపడుతున్నారనే ప్రచారానికిబలం చేకూరేలా ప్రస్తుత ధోరణులున్నాయి. రైతులకు ఆదాయాన్ని రెట్టింపుచేయకపోయినా కనీసం రైతులకు కొంత మేరకైనా రక్షణకల్పించి ఈ విత్తనచట్టానికి విముక్తి కల్పించాలి.రైతులను ఇలా దగాచేసివారి జీవితాలతో ఆటలాడుతున్న నకిలీ వ్యాపారులను 'టాడా'వంటిచట్టాన్ని ప్రయోగించి నిరోధించాలి. రాజకీయాలకు అతీతంగా ఆశ్రితపక్షపాతం లేకుండా కొరడా ఝుళిపించగలిగితే రైతులకు న్యాయం చేసినవారవుతారు.అలాగే ఎరువుల విషయంలోనూ గిట్టుబాటుధర విషయంలోనూ కేంద్రపెద్దలు శ్రద్ధచూపగలిగితే రైతులకు కొంతలోకొంత మేలు చేసినవారవుతారు. ఇంత పెద్ద జనాభాకు కావలసిన ఆహారోత్పత్తులు వారి 'చెమట' పుణ్యమనే విషయాన్నిపాలకపెద్దలు విస్మరించరాదు. రైతుల సంక్షేమమే ధ్యేయమని చెప్పుకుంటున్నపాలకులు చట్టాలే వారిని సంహరిస్తుంటే చూస్తుండడం భావ్యంకాదు.

ప్రార్థనకు ముఖ్యమైది హృదయం కాని, కంఠం కాదు.



మహాత్మాగాంధీ

దయగల హృదయం, దీవించే చేతులు అవే మనకు దైవభిక్ష.



స్వామి చిన్మయానంద

# ప్రజావాక్కు



## ప్రక్షాళన అవసరం

నిరుద్యోగం,పేదరికం పెరిగిపోతుండడంతో మనిషి అప్పనంగా లభించే ఆదాయం కొరకు మార్గాలు వెతుక్కుంటున్నాడు. రాజకీయాలను అందుకు ఒక అనుకూలమైన మార్గంగా ఎంచుకుంటున్నారు. దాని బలంతో మానవత్వాన్ని మరిచి హింసను ప్రవృత్తిగా చేసుకొని దోపిడీలకు, దౌర్జన్యాలకు, హత్యలకు తెగబడుతున్నారు.విస్తారంగా లభిస్తున్న మద్యం, మాదకద్రవ్యాలు అతడిని మరింతగా ప్రేరేపిస్తున్నాయి. సుపారీల సంస్కృతికి లోబడిపోతున్నాడు. దానితో అతడు అవినీతిని ఆశ్రయిస్తూ అక్రమ సంబంధాలు నెరుపుకుంటూ అందులోనే వినోదిస్తూ కరడుగట్టిన నేరస్తుడిగా మారిపోతున్నాడు. డబ్బుకోసం ఇతరులనే కాకుండా సొంత కుటుంబ సభ్యుల్ని చంపేందుకు కూడా వెనుకాడడంలేదు. ఇటువంటి క్రూరులపట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించరాదు. వారికి ఉరిశిక్షలు వేయించాలి.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

## రైతు సమస్యలకు పరిష్కారం చూపాలి

రాష్ట్రంలో, దేశంలోఅత్యధికంగా ప్రతి రైతు కుటుంబంపై రూ. 2.45 లక్షల అప్పు ఉందంటే రైతు కుటుంబాల దయనీయ పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అప్పుల ఊబిలో కూరుకుపోయి బలనమ్మరణాలకు పాల్పడుతున్న రైతుల విషాద వార్తలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి.70శాతం జనాభా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న రాష్ట్రంలో ఇలాంటి దుస్థితి కొనసాగరాదు. రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు తక్షణం రాష్ట్రంలో రైతాంగ సమస్యలపై దృష్టిసారించాలి. రైతు సంఘాల నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి పరిష్కార మార్గాలు ఆలోచించాలి. సాగునీటి వనరుల సద్వినియోగానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. పోలవరం ప్రాజెక్టుతోసహా అన్ని పెండింగ్ ప్రాజెక్టులు ఒక నిర్దిష్ట గడువులోపు పూర్తి చేసి ప్రతి ఎకరాలకు సాగు నీరు అందించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## సజ్జల వ్యర్థ ప్రేలాపనలు!

రుషికొండ అక్రమ తవ్వకాలపై రాష్ట్ర హైకోర్టు కమిటీ వేయడం మంచిదేనని ప్రభుత్వ సలహాదారు సజ్జల వ్యాఖ్యానించడం విడ్డూరంగాఉంది. నిన్నటి వరకు అక్కడకు ఎవరినీ వెళ్లకుండా నిర్బంధాలు విధించారు.కోర్టులో సమర్థించుకుంటూ వాదనలు వినిపించారు. కమిటీ నివేదిక తప్పు పడితేబాధ్యులు ఎవరు? ప్రభుత్వం మరల సుప్రీంకోర్టుకు పోకుండా నివేదికను గౌరవిస్తుందా?ఇలాంటి సున్నిత అంశంపైసలహాదారు తగుదునమ్మా అంటూ మీడియా ముందుకు రావడం ఏమిటి?

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## రాయితీల పునరుద్ధరణ అవసరం

రైళ్లలో గతంలో సాధారణ ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని 58 ఏళ్లు నిండిన మహిళలకు 50 శాతం, 60 ఏళ్లు నిండిన పురుషులకు 40శాతం రాయితీలను కల్పిస్తున్నారు. ఎన్నో ఏళ్ల నుంచి అమలవుతున్న ఈ రాయితీలను కరోనా పుణ్యమాని సీనియర్ సిటిజన్స్ రాయితీలను రైల్వేశాఖ నిలిపివేసింది. తర్వాత అంతటా సాధారణ పరిస్థితులు నెలకొన్నా రాయితీల పునరుద్ధరణ జరగలేదు. ఇక ఈ రాయితీల వల్ల ప్రభుత్వానికి ఎంతో భారమవుతోందని,కాబట్టి ఇకపై ఎటువంటి రాయితీలను ఇవ్వడం కుదరదని రైల్వే మంత్రి చేసిన ప్రకటన సీనియర్ సిటిజన్లకు తీవ్రనిరాశే మిగులుస్తోంది.సీనియర్ సిటిజన్లకు వారి వయస్సు,ఆర్థికపరిస్థితి దృష్ట్యా ఉచిత ప్రయాణం, ఉచిత వైద్య సౌకర్యం, 24గంటలు అంబులెన్స్ సర్వీసులు, ఉచిత నర్సింగ్ వంటి సౌకర్యాలు ప్రవేశపెట్టాలని ఎప్పటినుంచో డిమాండ్ వినిపిస్తోంది.ఈ దిశగా ఇండియన్ ఎయిర్ లైన్స్ విమాన ధరలలో సీనియర్ సిటిజన్లకు 50 శాతం రాయితీలు ప్రవేశపెట్టింది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## విశ్వసనీయత ఎక్కడ?

ముఖ్యమంత్రి నా ప్రభుత్వంలో లంచాలు లేవని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉంది. ఏకంగా మంత్రులపై ఆధారాలతోసహా అవినీతిఆరోపణలువస్తున్నాయి.సదరు మంత్రులు ఆత్మరక్షణలో పడి పొంతనలేని, వితండ వాదనలకు దిగుతున్నారు. మరోవైపు,అంత ఆదర్శపాలన అయితే జి.ఓలను రహస్యంగా ఉంచడం ఎందుకు? రాజ్యాంగ సంస్థ కాగ్ అడిగిన సమాచారం ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితి గతంలో వినలేదే? నిత్యం అధికారులు కోర్టు గుమ్మం ఎక్కవలసిన దుస్థితి ఎన్నడూ చూడలేదే? ఇంకా చెప్పాలంటే ప్రభుత్వ ప్రతి నిర్ణయం వెనుక పెద్ద దోపిడీ ఆలోచన ఉంది. అందుకే సొంత పార్టీ వారితో సహా ఎవరూ ఈ ప్రభుత్వాన్ని విశ్వసించడం లేదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## నేరాల వైరస్‌కు కళ్లెం వేయలేమా?

సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న గంజాయి స్కాంలకు డ్రగ్స్ లకుస్త్రీలపై జరుగుతున్న హత్యాచారాలకు కళ్లేమే లేకుండాపోయింది. ప్రతిష్టాత్మకమైన హైదరాబాద్ పోలీసు వ్యవస్థకు కట్టడి చేయడం సవాల్‌గా మారింది. సైబర్ నేరగాళ్లను హైదరాబాద్ పట్టణానికి మచ్చ తెస్తున్నారు. చీకటి వ్యాపారస్తులను రాజకీయాలకు అతీతంగా కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రేమించుకునే యువతీయువకులలో ఆలోచనా విధానం మారాలి.

-పూసాల సత్యనారాయణ, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మన ఊరు, మన బడి లక్ష్యాన్ని చేరుకునేదెప్పుడు?

*ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయక వాటిలో సౌకర్యాలు కల్పించకపోవడం మరోకవైపు ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీలను ప్రభుత్వం నియంత్రణ చేయలేకపోవడం వలన పేదలకు నాణ్యమైన ప్రాథమిక విద్యఅందని ద్రాక్షలాగే రాష్ట్రంలో మిగిలిపోయింది. పేదలకు కనీస నాణ్యమైన ప్రాథమిక విద్యను ప్రభుత్వరంగంలో అందించలేకపోతే ప్రభుత్వం చెబుతున్నట్లుగా రాష్ట్రంలో పెరిగిన సంపదకి జరిగిన అభివృద్ధికి అర్థంఏమి ఉంటుంది. 2020 నీతి ఆయోగ్ ప్రకటించిన సుస్థిరాభివృద్ధి సూచిక డాష్ బోర్డు నివేదిక ప్రకారంగా నాణ్యమైన విద్యను అందించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో 10వస్థానంలో ఉండటం గమనార్హం.*



డాక్టర్ తిరునహరి శేషు

దేశంలోనూ, రాష్ట్రంలోనూ మానవ వనరుల నాణ్యతను పెంచడానికి గుణాత్మకమైన మార్పును సాధించడానికి సామాజిక అవస్థాపనా నిర్మాణంలో భాగమైన విద్య, ఆరోగ్య రంగాలను ప్రభుత్వాలు బలోపేతంచేయాలి.స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల కాలంలో విద్యాఆరోగ్య రంగాలను బలోపేతం చేయడం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన విధానాలు ప్రత్యేక పథకాలు ఆశించిన స్థాయిలో విజయవంతం కాకపోవడం వలన కోట్లాది పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందుబాటులోకి రాకపోవటం విచారకరం. విద్యారంగంలో ప్రైవేటీకరణ ప్రారంభమైన తరువాత కార్పొరేట్‌శక్తుల ప్రవేశంతో విద్య అత్యంత ఖరీదైన వస్తువుగా మారుతుంటే మరొకవైపు ప్రభుత్వరంగంలో విద్యావ్యవస్థ ప్రభుత్వాల నిర్లక్ష్యంతో నానాటికి హీనస్థితిలోకి నెట్టివేయబడుతుంది.విద్యావ్యవస్థలో సమూల మార్పుల కోసం భారత ప్రభుత్వం జాతీయ నూతన విద్యావిధానాన్ని ప్రవేశపెడుతున్న తరుణంలో నాణ్యమైన విద్యను ముఖ్యంగా ప్రాథమిక విద్యను పేదలు అందుకోవాలంటే ప్రభుత్వరంగంలో విద్యావ్యవస్థను బలోపేతం చేయడంతోపాటు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల రూపురేఖలను మార్చాల్సిన బాధ్యతను ప్రభుత్వాలు చేపట్టాలి.తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమ నాయకత్వం ప్రజలకు అనేక హామీలు ఇచ్చింది. నిధులు,నీళ్లు నియామకాలతోపాటు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయితే కేజి నుండి పిజి వరకు నాణ్యమైన ఉచిత కార్పొరేట్ ఇంగ్లీష్ మీడియం విద్య అందిస్తామని కీలక హామీని ఇచ్చారు. సమైక్యాంధ్రప్రదేశ్‌లో ఆంధ్ర ప్రాంతంలో ఏర్పాటు అయిన విద్యాసంస్థలు ఇక్కడ ఏర్పాటు కాలేదు. ప్రాథమిక పాఠశాల నుండి విశ్వవిద్యాలయాల వరకు ఆంధ్ర ప్రాంతంతో పోలిస్తే తెలంగాణ ప్రాంతం వివక్షతకు గురైందనే చెప్పాలి. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంత బిడ్డలు నాణ్యమైన విద్యకు దూరమైనారు కాబట్టే రాష్ట్రంఏర్పాటైన తర్వాత ప్రభుత్వరంగంలో నాణ్యమైన విద్య అందుతుందని, విద్యావ్యవస్థ సమూల ప్రక్షాళన కావించబడుతుందని ఆశించారు. కానీ నేతల మాటలు, వాగ్దానాలు నీటిమీద రాతలుగానే మిగిలిపోతూ ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో విద్యావ్యవస్థను ప్రక్షాళన చేయడం కోసం ప్రభుత్వబడులను ప్రభుత్వ విద్యావ్యవస్థలను బలోపేతం చేయడానికి హామీమేరకు కేజి నుండి పిజి వరకు ప్రభుత్వ రంగంలో విద్యను అందచేయడానికి, ప్రభుత్వం చేపట్టిన చర్యలు పెద్దగా ఏమీ లేవనే చెప్పాలి. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో విద్యావిధానం రూపొందించకపోగా ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం ఉన్నత విద్యలో ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు అనుమతి ఇచ్చి విద్యావ్యవస్థను మరింత దిగజార్చిందనే భావన వ్యక్తం అవుతుంది. తెలంగాణ రాష్ట్రంలో దరిదాపు 26,065 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 1300 పాఠశాలలో విద్యార్థులు లేరనే సాకుతో మూసివేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా ఈ పాఠశాలలో విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులను కల్పించడంతో పూర్తిస్థాయిలో బోధన సిబ్బందిని నియమించడంలో ప్రభుత్వం విఫలమైంది. శౌచాలాయాలు,ఫర్నిచర్ బోర్డులు, తాగునీరు,విద్యుత్ డిజిటల్ సౌకర్యాలు వంటశాలలు, పాఠశాల భవనాల నిర్మాణం లాంటి సౌకర్యాల కల్పనపై ప్రభుత్వం దృష్టిపెట్టలేదు. కానీ తెలంగాణ రాష్ట్రానికి భిన్నంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించడానికి డ్రాప్ అవుట్స్‌ని తగ్గించడానికి మనబడి నాడు,నేడు కార్యక్రమాన్ని 2019లోనేచేపట్టింది. అదేవిధంగా ఢిల్లీ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో తీసుకువచ్చిన సంస్కరణలు సర్వోదయ పాఠశాల ఏర్పాటుతో ఆ రాష్ట్రాలలోని



ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఎదగటం, ఫలితాలు సాధించడంతోపాటు ఎన్రోల్మెంట్ కూడా పెరిగింది అనే విషయాన్ని గమనించాలి. మరొకవైపు కేంద్రప్రభుత్వం కూడా దేశంలోని 14,597ప్రభుత్వపాఠశాలలను ఎంపిక చేసుకొని సౌకర్యాలను మెరుగుపరచడానికి మౌలిక వసతులు కల్పన కోసం 27,360కోట్ల రూపాయల వ్యయంతో పిఎం అనే వినూత్న పథకాన్ని ప్రకటించింది. కానీ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను అధునీకరించడానికి మౌలికవసతుల కల్పనకు 2022-23 రాష్ట్ర బడ్జెట్‌లో మన ఊరు, మనబడి మన బస్తీ మనబడి కార్యక్రమం కింద రూ.7289 కోట్లను కేటాయించింది. ఈ పథకం కింద మొదటిదశలో 9123 పాఠశాలలో చేపట్టే 12 రకాల మౌలిక సదుపాయాల కల్పన కోసం 3417 కోట్ల రూపాయలను కేటాయించింది. కానీ ఇప్పటివరకు కేవలం 1200 పాఠశాలలో మాత్రమే పనులను పూర్తిచేశారు. మన ఊరు, మనబడి పథకం కింద మొదటి దశలో ఎంపిక చేసిన పాఠశాలలోనే పనులను పూర్తి చేయలేకపోయిన ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని పాఠశాలలో సౌకర్యాల కల్పనకు ఎంత సమయం పడుతుందో చెప్పలేని స్థితిలో ప్రభుత్వం ఉంది.ప్రభుత్వ బడ్జెట్‌లో నిధులు కేటాయించినప్పటికీ వాటిని విడుదల చేయడంలో, ఖర్చు చేయడంలో శ్రద్ధ కనపరచకపోవడం వలన పాఠశాలలో సౌకర్యాలు కల్పనకు కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం పనులను మధ్యలో నిలిపివేసి వెళ్లిపోవడంతో పథకం లక్ష్యం నీరుగారిపోతుంది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం వలన ప్రభుత్వ పాఠశాలలో దుస్థితి అందులో చదువుకుంటున్న విద్యార్థుల పరిస్థితి నానాటికి దుర్భరంగానే మారిపోతుంది. తెలంగాణ రాష్ట్రంలో 2124 పాఠశాలలో మరుగుదొడ్లు అలాగే 11,124 పాఠశాలలో తాగునీరు సౌకర్యాలు లేవు అని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజ్యసభలో నివేదికను సమర్పించారు. బాసర ట్రిపుల్ ఐటిలోని పరిస్థితులు సరూర్‌నగర్ జూనియర్ కళాశాలలో నెలకొన్న పరిస్థితులే రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలో ఉన్నాయనేది వాస్తవం. నిబంధనల ప్రకారం ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక టాయిలెట్ ఉండాలి. కానీ సరూర్‌నగర్ జూనియర్ కళాశాలలో 700 మంది విద్యార్థులు ఉంటే ఒకే ఒక టాయిలెట్ ఉన్నటువంటి అధ్వానమైన పరిస్థితులలో తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాలలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా మరుగదొడ్ల సౌకర్యం లేకపోవడం వల్ల ఆడపిల్లలు తీవ్రమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వపాఠశాలలో సౌకర్యాలను మెరుగుపరచడానికి చర్యలు చేపట్టకపోవడం శోచనీయం. బాసర విద్యార్థులు సరూర్‌నగర్ విద్యార్థులు ఉద్యమించిన తరువాతనే ఆయా విద్యాసంస్థలలో సౌకర్యాలు మెరుగైనాయి. కాబట్టి ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు మౌలిక వసతులుకల్పించే విధంగా పౌర సమాజం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వపాఠశాలలో సౌకర్యాలే కాక ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ నియామకాలు చేపట్టకపోవడం మరొకపెద్ద సమస్యగా మారింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత ఒకే ఒకసారి టీచర్ రిక్రూట్మెంట్ టెస్ట్ ద్వారా ఎనిమిది వేల ఉపాధ్యాయ నియామకాలు మాత్రమే చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి ముఖ్యంగా పాఠశాల విద్యకునిధులు పెంచడమే కాదు. కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో ఖర్చుచేస్తూ లక్ష్యాలను చేరుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. 2021-22 బడ్జెట్‌లో పాఠశాల విద్యకు 11735 కోట్ల రూపాయలు కేటాయిస్తే 2022-23 బడ్జెట్‌లో ఆ కేటాయింపులను 13,725కోట్లకు పెంచారు. మొత్తం రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగం వాటా 6.2శాతంగానే ఉంది. కాబట్టి రాష్ట్ర బడ్జెట్ ఏర్పాటు చేస్తారు. విద్యారంగానికి 10శాతం నిధులు కేటాయించి ఖర్చు చేసినప్పుడే ఆశించిన వాస్తవిక ఫలితాలు సాధించే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన ఎనిమిది సంవత్సరాల కాలంలో గురుకుల రెసిడెన్షియల్ విద్యాసంస్థలు ఏర్పాటే పెద్ద విజయంగా ప్రభుత్వం భావిస్తుంది. కానీ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయక వాటిలో సౌకర్యాలు కల్పించకపోవడం మరొకవైపు ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీలను ప్రభుత్వం నియంత్రణ చేయలేకపోవడం వలన పేదలకు నాణ్యమైన ప్రాథమిక విద్యఅందని ద్రాక్షలాగే రాష్ట్రంలో మిగిలిపోయింది. పేదలకు కనీస నాణ్యమైన ప్రాథమిక విద్యను ప్రభుత్వరంగంలో అందించలేకపోతే ప్రభుత్వం చెబుతున్నట్లుగా రాష్ట్రంలో పెరిగిన సంపదకి జరిగిన అభివృద్ధికి అర్థంఏమి ఉంటుంది. 2020 నీతి ఆయోగ్ ప్రకటించిన సుస్థిరాభివృద్ధి సూచిక డాష్ బోర్డు నివేదిక ప్రకారంగా నాణ్యమైన విద్యను అందించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో 10వస్థానంలో ఉండటం గమనార్హం. ●

# రష్యా, ఉక్రెయిన్ శాంతిబాట పట్టాలి..

కనుమ ఎల్లారెడ్డి

దాదాపు పది నెలలకుపైగా యుద్ధ వాతావరణంలో రెండు దేశాలు ఉన్నాయి. అయితే రష్యా కాస్త మెత్తబడినట్లుగా కనిపిస్తోంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ అమెరికా పర్యటనతో రష్యా ఆలోచనలోపడింది. దౌత్య మార్గాల ద్వారా యుద్ధాన్ని ముగిస్తామని పుతిన్ వ్యాఖ్యానించడం గమనార్హం. ఇప్పటికే రష్యా యుద్ధంలో చాలా నష్టపోయింది. ఇక ఉక్రెయిన్ సంగతి సరేసరి. నష్టపోయిన ప్రాంతాలను మరమ్మతులు చేయడం, రెండు దేశాలకు భారమే. రష్యా ఆర్థిక స్థితిలో ఉన్నా, ఎటొచ్చి ఉక్రెయిన్ పరిస్థితే అగమ్యగోచరం. అందునిమిత్తమే జెలెన్స్కీ స్వయంగా అమెరికా వెళ్లి బైడెన్ సంప్రదించి అక్కడ సభలో మాట్లాడి అందరి అభిమానాన్నిపొందాడు. ఉక్రెయిన్‌కు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని, యుద్ధంలో దెబ్బతిన్న ప్రాంతాలకు మరమ్మతులు, వాటి నిర్వహణకు భారీగా నిధులు ఇవ్వనున్నామని ప్రకటించారు. ముఖ్యంగా ఉక్రెయిన్ రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తామని అందునిమిత్తం అమెరికా వారికి ఆయుధాలు సమకూర్చుతుందనేది నగ్న సత్యం. ఉక్రెయిన్ ఇంతవరకు లొంగకపోవడం అమెరికా చేస్తున్న సహాయసహకారాలే ఆ విషయం జెలెన్స్కీ అమెరికాలో పర్యటనతో తేటతెల్లం అయింది. అందుకు అమెరికా కూడా ఉక్రెయిన్‌కు భారీ సహాయం అందిస్తానని మాటఇచ్చింది. ఇవన్నీ నిశితంగా గమనించిన రష్యా, ఉక్రెయిన్‌తో యుద్ధం ఇప్పుడిప్పుడే ముగియదు అనుకున్నాడో ఏమో వెంటనే ఆయనలో మానవత్వం నిద్రలేచి యుద్ధాన్ని ముగిస్తానని చెప్పడం, అందుకు దేశాల దౌత్య మార్గాలే శరణ్యమని కీలక ప్రకటన చేశాడు. జెలెన్స్కీ అమెరికా కాంగ్రెస్‌లో మాట్లాడిన మాటలు పుతిన్ కళ్లు తెరిపించాయని భావించవచ్చు. నూతన సంవత్సరంలో కూడా అణుదాడులు ఉంటాయని చెప్పి వెంటనే మాట మార్చడం చూస్తుంటే పుతిన్ మెత్తబడినట్లుగా కనిపిస్తోంది. యుద్ధంలో రష్యా సైనికులు నానా బాధలు అనుభవిస్తున్నారు. పడరాని అగచాట్లు పడుతున్నారు. సైనికుల ధీనగాథ వర్ణనాతీతం. ఇది చూసైనా పుతిన్ మనసు మారాలి. ఇప్పుడు అమెరికాతో సంభాషించే అవకాశం రష్యాకు వచ్చింది. యుద్ధం చేయాలనే కోరిక తమకులేదని, మా ఆందోళన, పరిస్థితి అమెరికా కాని పశ్చిమ దేశాలు కాని సరైనరీతిలో అర్థం చేసుకోలేదని అందుకే యుద్ధం ఉధృతమైందని పుతిన్ వ్యాఖ్యానించారు. కనీసం మా మాట వినడానికి కూడా వాళ్లు ఇష్టపడటం లేదని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ తెలిపారు. యుద్ధం వల్ల నష్టం అని మాకు తెలుసు అయినా ఉక్రెయిన్ దేశాల సహాయం ఆర్థించి యుద్ధం ఉధృతం చేసింది. ఇప్పటికీ మేము చర్చలకు సిద్ధంగా ఉన్నామని అయినా ఉక్రెయిన్ వాటి మిత్రపక్షాలు రష్యాను దెబ్బతీయాలని లక్ష్యంతో పనిచేశాయని అందుకే యుద్ధం భీకరంగా తయారైందని రష్యా ఆరోపణ. యుద్ధం ముగింపునకు తాము కిడ్స్‌కోరుకుంటున్నామని ఇదే మాట భారత ప్రధాని నరేంద్రమోడీతో నేను చెప్పానని ఈ సందర్భంగా పుతిన్ వ్యాఖ్యానించారు. రష్యా యుద్ధం ముగించాలంటే దౌత్యమార్గం ద్వారా రెండు దేశాలు అర్థవంతమైన చర్చలు జరపాలి అనే వ్యాఖ్య ద్వారా అమెరికా స్పందించింది. పుతిన్‌తో మాట్లాడేందుకు బైడెన్ సిద్ధంగా ఉన్నారని అమెరికా అధికార ప్రతినిధి కిర్బీ వెల్లడించారు. యుద్ధం ఇంతవరకు రావడం రష్యా చేసిన క్రియలే కారణం. రష్యా తేలికగా ఉక్రెయిన్‌ను లొంగదీసుకోవచ్చు అనే మిషతో ఉంది.కాని అందుకు విరుద్ధంగా ఉక్రెయిన్ పోరాడటం రష్యాను ఆలోచనలో పడవేసింది. తరచి చూస్తే ఉక్రెయిన్ ధైర్యమంతా అమెరికానే. అమెరికా అండతోనే అది ముందుకు సాగింది. అమెరికాతోపాటు అనేక దేశాలు ఉక్రెయిన్‌కు అండగా నిలిచాయి. ఉక్రెయిన్ దెబ్బ తిన్నా చాలినన్ని ఆర్థిక సహకారం, అంతేస్థాయిలో ఆయుధాలు అందుకున్నారు. అది గ్రహించే పుతిన్ ఇక యుద్ధం కొనసాగించ కూడదు అని నిర్ణయించుకున్నారు. ఇప్పుడు రష్యా ఒక అడుగు ముందు వేయాలి. యుద్ధానికి ముగింపు దౌత్య మార్గాల ద్వారా సాధ్యమనే విషయాన్ని గ్రహించి అమెరికాతో ఫలవంతమైన చర్చలు జరిపితే సత్ఫలితాలు వస్తాయి. ఇక కొద్ది రోజులలో నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న దరిమిలా రష్యా పంతాలు, ఆధిపత్య ధోరణులు విడనాడి శాంతితో అడుగు ముందుకు వేయాలి. అదే రష్యా చేస్తే ఖచ్చితంగా సత్ఫలితాలు ఉంటాయి. రష్యా, ఉక్రెయిన్ పౌరులు కూడా సంతోషిస్తారు. ప్రస్తుత తరుణంలో దేశాలు ఐక్యతతో ఉండాలి. సమస్యలు ఉత్పన్నం కాకూడదు. కలిసికట్టుగా ఉంటేనే మంచిది అని తలంచి రెండు దేశాలు అడుగు ముందుకు వేయాలి. ఇప్పుడు రష్యా నుంచే శాంతి చర్చల మాట వినిపిస్తోంది. కాబట్టి ఉక్రెయిన్ దీనిని అవకాశంగా తీసుకుని చర్చలు ప్రారంభించాలి. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య అమెరికా సహా దేశాలు, ఆ దేశ ప్రజల భద్రత గురించి నిర్ణయాలు తీసుకుంటే మంచిది. రెండు దేశాలు తీవ్రంగా నష్టపోయాయి. రెండు దేశాల సైనికులు కూడా యుద్ధంపట్ల ముభావంగా ఉన్నారు. కనుక కొత్త సంవత్సరంలో విశ్వశాంతికి అడుగుపడుతుందని రష్యా, ఉక్రెయిన్ యుద్ధం పరిసమాప్తి కావడం ప్రపంచ దేశాలకు నూతన సంవత్సరం కానుకగా ఉండాలి. ●

# మాతృభాష పరిరక్షణ ఎన్నికల వాగ్దానమేనా?

ఒబ్బిని సన్యాసిరావు

తమిళనాడులోని సాలెంలో డి.ఎమ్.కె.పార్టీకి చెందిన ఓ 85 ఏళ్ల కార్యకర్త, కేంద్ర ప్రభుత్వం హిందీని తమిళనాడులో అమలుకి పూనుకున్నందుకు నిరసనగా ఆత్మహత్య చేసుకున్నాడన్న వార్త తమిళ భాషాభిమానులు అప్రతిహతంగా తమ భాషా పరిరక్షణా ఉద్యమంలో భాగంగా కొనసాగిస్తున్న దృఢమైన నిబద్ధత గల నిరసనలకు తార్కాణమని చెప్పవచ్చు. అలాగే తమిళ ప్రజలు భాషని ఎంత పవిత్రంగా ఆరాధిస్తారో, పూజిస్తారో అన్నది ఈ సంఘటన తెలియచేస్తుంది. ఎన్నికల రుతువు ఆగమన వేళ, తాజాగా ఇక్కడ తెలుగుజాతి, తెలుగు ప్రజలు అన్న పదాలు రాజకీయ పక్షాల సభల్లో ప్రతిధ్వనిస్తుంది. ఓ పక్క తెలుగువారి తెలంగాణ రాష్ట్రం కోసం ఏర్పడిన రాజకీయ పార్టీ తెలంగాణ పదాన్ని భారత్‌గా మార్చుకున్నా సరే. రాజకీయ పక్షాలన్నీ రకరకాలుగా ప్రచార వాహన సామగ్రి సమకూర్చుకోవడం, రకరకాల నినాదాలు సిద్ధం చేసుకోవడం,నానా విధాల ఎత్తుగడలు ప్రదర్శించడం ఉధృతిగా జరుగుతున్నాయి. అయితే ఏ కోశానా ఈ మొత్తం రాజకీయ పక్షాల్లో తెలుగుజాతి భాషా సంస్కృతుల మనుగడ గురించి గాని, ఉనికి గురించి కాని, వాటి పరిరక్షణ గురించి కాని ఎటువంటి ప్రస్తావన రావడం లేదు. తేటతెల్లంగా మాతృభాష మునిగిపోతున్న దృశ్యాలు కళ్లముందు కదలాడుతున్నా సరే. జాతి గౌరవం గురించి, చరిత్ర గురించి కాని ఇసుమంతైనా స్పృహలేదు. వేదన లేదు. తమ సొంత భాషలో ఘనమైన పుట్టుదెప్పులతో పరస్పర వాగ్బాణాలతో గెలుపు ప్రయోజనాల దిశగా సాగిపోతుంటారు. వర్తమానమంతా రాజకీయ పక్షాల ఆర్థిక నేరారోపణల రుతువుగానే ప్రదర్శించబడుతుంది. సాధారణంగా పాత్రికేయ వృత్తిలో భాగంగా ఎంతో మంది రాజకీయ నాయకులని కలుస్తున్నప్పటికీ, వాళ్లని వెంటాడే దృశ్యం ఏమిటంటే, ఎంతగా రాజకీయ నాయకులు విదేశాలలో నివసించడం జరిగినా, దేశ, దేశాలు చుట్టుముట్టినా, తప్పనిసరిగా ఎన్ని ఇబ్బందులైనా ఎదుర్కొని, వాళ్లందరూ తిరిగి తమ స్వదేశాలకు, సొంత ప్రాంతాలకు తిరిగి వచ్చేస్తుంటారని, అలాకాకపోతే ఆ నాయకులు, ప్రజల మధ్య లేక శక్తులు ఉడిగిన వారైపోతుంటారని ఓ పాత్రికేయుడు తన అనుభవాన్ని వివరించడం జరిగింది. ఈ నేపథ్యం దృష్ట్యానైనా పాలకులు తమ సొంత



ప్రాంత జాతిభాషా సంస్కృతుల మనుగడనీ, ఉనికినీ కాపాడవలసిన నైతిక బాధ్యత వహించవలసి ఉంది. ఇటీవల హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన ఎన్నికలలో హిందుత్వం మీద హిమాచలత్వం గెలిచిందని అక్కడి విశ్లేషకులు నిఖార్సుగా అభిప్రాయపడ్డారు. అక్కడి ప్రజలు తమ ప్రాంత భాషా సంస్కృతులు, వేషభాషలు, ఆహార విహారాలు, పండుగలూ, పబ్బాలు మొదలైన వాటికి ప్రాధాన్యమిచ్చి బయటి వాతావరణ ప్రలోభాలకి లోనుకాకుండా సొంత నేల సంస్కృతికి విలువిచ్చి ఓట్లు వేశారని తెలిసింది. ఈనేపథ్యంలో కూడా తెలుగు పాలకులు తెలుగుజాతి సంస్కృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉంది. ఇటీవలి కాలంలో భారతీయ నర్సుల విశిష్టమైన సేవలను గుర్తించి తమ దేశానికి ఆహ్వానించిన సందర్భంగా ఫిన్లాండ్ దేశం కుటుంబాలతో ఆ దేశం వలస వెళ్లిన వాళ్లకి, వివిధ సదుపాయాల కల్పనలో భాగంగా పిల్లల పగటి సంరక్షణతోపాటు, అక్కడి స్థానిక భాష నేర్చుకోవడానికి అయ్యే ఖర్చులో సగభాగం భరిస్తుందని చెప్పుకొచ్చారు. ఇలా ప్రతిచోటా, ప్రతి సన్నివేశంతో స్థానికతతోపాటు, జాతి ఆచార వ్యవహారాలతోపాటు భాషా సంస్కృతుల పరిరక్షణలు కూడా మనకి ద్యోతకమవుతున్నాయి. దేశ సాంస్కృతిక విజ్ఞాన వారసత్వ సంపదని పరిచయం చేయడంతోపాటు పునరుద్ధరించాలన్న సంకల్పంతో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కూడా నూతన విద్యా విధానంలో భాగంగా కొత్త కోర్సులు రూపకల్పనచేస్తుంది ఇంగ్లీష్ తోపాటు ఆధునిక భారతీయ భాషల్లో. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఓ తీర్పులో ప్రతీ ఒక్కరి చిన్న చిన్న మూలుగులని కూడా వింటుందని అన్నారు. వ్యక్తి స్వేచ్ఛ, ప్రాథమిక హక్కుల పరిరక్షణలో భాగంగా వ్యక్తి స్వేచ్ఛా హక్కు చాలా విలువైనదని, తోసిపుచ్చడానికి వీలులేదని, మన రాజ్యాంగం గుర్తించిందని కూడా వక్కాణించారు. సాంకేతికంగా చూస్తే అర్టిఫిషియల్ మేధస్సుతో గూగుల్, వందకిపైగా భారతీయ భాషలలో ఇంటర్నెట్‌ని కూడా అభివృద్ధి చేస్తున్నది. ఆరంభశూరత్వం అపవాదుని తొలగించుకొని తెలుగు రాష్ట్రాలు, మృగ్యమైపోతున్న తమ మాతృభాషని పరిరక్షించుకోవడం అన్నది నిర్వివాదాంశం. అందుకు అన్ని రాజకీయ పక్షాలు తమతమ ఎన్నికల వాగ్దానాలలో భాగంగా తెలుగు భాషా పరిరక్షణని తప్పనిసరి చేయాలి. ఉద్యమ గాలులు వీస్తూనే ఉన్నాయి. మాటలు మూగబోయి పిడుగులు పడేవరకు తాత్సారం చేయకూడదు. ●

జగిత్యాల వార్త

# సింగరేణి పర్యాటకానికి ఆర్టీసీ చొరవతో శ్రీకారం

**- తొలి అడుగుగా రామగుండం గనులు, ఎన్టీపీసీ సందర్శన**

**- సింగరేణి దర్శణ్ ప్రారంభోత్సవంలో డైరెక్టర్ ఎన్.బలరాం**

*గోదావరిఖని/యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*

దక్షిణ భారత దేశంలో ప్రగతి వెలుగులకు మూలకారణమైన సింగరేణి సంస్థ తెలంగాణలో గల అతి పెద్ద పరిశ్రమ అని, ఇక్కడి గనుల్లో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి, పర్యావరణ హిత చర్యలు తిలకించి అస్వాదించదగినవని, తెలంగాణ ఆర్టీసీ వారు ఈ కేంద్రాలను పర్యాటక ప్రాంతాలుగా గుర్తిస్తూ సింగరేణి దర్శణ్ పేరిట పర్యాటక యాత్రను ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని, దీన్ని ప్రజలందరూ



సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ ఫైనాన్స్, పిఅండ్‌పి ఎన్.బలరాం అన్నారు. మంగళవారం హైదరాబాద్ బస్ భవన్‌లో తెలంగాణ దర్శణ్ బస్సు ప్రారంభోత్సవంలో ఆయన ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎండి.సజ్జనార్‌తోపాటు పాల్గొని ప్రసంగించారు. సింగరేణిలో ఉపరితల గనులు, డంప్ యార్డ్‌లు, కృత్రిమ సరస్సులు, ఎక్కో పారు వంటి అనేక సందర్శ నీయ స్థలాలున్నాయని, భవి ష్యత్‌లో వీటిని కూడా సింగరేణి దర్శణ్‌లో చేర్చవచ్చని సూచిం చారు. సింగరేణి సంస్థ 13 దశా బ్దాలుగా సేవలు అంది స్తుండగా, ఆర్టీసీ 9ద శాబ్దాలుగా సేవలు అందిస్తోందని, వినూత్న ఆలో చనలతో ప్రజల సౌకర్యం కోసం పాటు పడటం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సంద ర్శనకు విచ్చేసే ప్రయా ణికులకు సింగరేణి దర్శణ్ ఒక తీపి జ్ఞాపకంగా మిగిలిపోతుందని అన్నారు. సంస్థ సిఅండ్‌ఎండి ఎన్.శ్రీధర్ ఆదేశాల మేరకు జిడికె 7ఎల్ఇపి గనిలోనూ, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం, మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో ప్రయాణికుల కోసం అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. కార్యక్ర మంలో ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులున్నారు.

## సెస్ వైస్ చైర్మన్‌గా తిరుపతి

**-బీఆర్ఎస్ శ్రేణుల్లో సంబురాలు**

**-హార్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు**

*కోనరావుపేట,ప్రభాతవార్త*



కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన దేవరకొండ తిరుపతి సెస్ డైరెక్టర్‌కు వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండు సార్లు బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన తిరుపతికి అదిష్టానం పోటీ లేకుండా వైస్ చైర్మన్ పదవిని కట్టబెట్టింది. దీంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో సంబరాలు మిన్నంటాయి. కాగా ప్రతిష్టాత్మకమైనా సెస్ పాలకవర్గంలో సిరిసిల్లకు చైర్మన్ పదవి దక్కగా, కోనరావుపేట సెస్ డైరెక్టర్ తిరుపతికి వైస్ చైర్మన్ పదవి రావడం పై మండల ప్రజలకు హార్షం వ్యక్తం చేస్తున్నారు.మంగళవారం జరిగిన చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల ఎన్నికల ప్రక్రియలో చైర్మన్ రామారావుకు దక్కగా, వైస్ చైర్మన్‌గా తిరుపతి ఎన్నిక కావడంతో మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,నాయకులు, కార్యకర్తలు తిరుపతిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పూర్తి స్థాయిలో సేవలందిస్తామన్నారు. అదేవిధంగా తనకు వెన్నంటి ఉండి ముందు నడిపించిన ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు, జడ్పీ చైర్మన్ అరుణ, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్యలతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మధుకర్ యాదవ్

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



యాదవ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రంగధామునిపల్లి గ్రామానికి చెందిన ఈర్తి మధుకర్ యాదవ్‌ను నియమిస్తూ జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ నియామక పత్రం మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా మధుకర్ యాదవ్ మాట్లాడుతూ యాదవుల సమస్యల పరిష్కా రానికి, యాదవుల హక్కుల సాధన కోసం కృషి చేస్తానన్నారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యాక్షుడు ఎలుక భగవాన్ యాదవ్,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బల్కం మల్లేష్ యాదవ్,ఎలుక రాజు యాదవ్,ఉద్యోగలు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.మధుకర్ యాదవ్ నియామకం పట్ల గొల్లపల్లి మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జక్కుల తిరుపతి యాదవ్,మారం మనోహర్ యాదవ్,జిల్లా కార్యదర్శి ఏదుల గంగాధర్ యాదవ్,గొల్లపల్లి పట్టణ అధ్యక్షులు గోపు రాకేష్ యాదవ్,మహేష్ యాదవ్,ఎలుక తిరుపతి యాదవ్,ఈర్తి చంద్రయ్య యాదవ్‌లు హర్షం వ్యక్తం చేశారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి భూమి కేటాయించాలని వినతి

*ముత్తారం, ప్రభాతవార్త.*

ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు భూమి కేటాయించాలని కోరుతూ పెద్దపల్లి కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ముత్తారం తహశీల్దార్‌కు సర్పంచ్ సముద్రాల రమేష్ మంగళవారం వినతి అందజేశారు. గ్రామంలోని ప్రభుత్వ స్థలాలైన 617, 618లో గల భూమిని దీని కోసం కేటాయించి, రైతుల సమస్యను పరిష్కరించాలని ఈ వినతి ద్వారా ఆయన కోరారు. క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని వినతి పత్రం ద్వారా విన్నవించారు.

## టిటియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా నసిమ్ అహ్మద్

*జగిత్యాల,ప్రభాతవార్త :*



టిటియు రాష్ట్ర అసోసియేట్ అధ్య క్షులుగా నసిమ్ అహ్మద్ నియ మితుల య్యారు.జగిత్యాల పట్టణంలోని ఉర్దూ ప్రైమరీ స్కూల్లో సోషల్ సబ్జెక్టులో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడని ఇదివరకు ఉన్న పిర్టీయూ సంఘానికి రాజీనామా చేసి టిటియూలో చేరినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు జితేంధర్ రెడ్డి పేర్కొన్నారు.నసీం అహ్మద్ రాకను స్వాగతించిన టిటియు జగిత్యాల శాఖ అధ్యక్షులు జితేంధర్‌రెడ్డి,ప్రధాన కార్యధర్శి పరంకుశం శ్రీధీప్,రాష్ట్ర అసోసియేట్ నాయకులు గాదె శ్రీనివాస్‌లు నేరుగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మునగాల మణిపాల్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరుకొండ నరసింహాస్వామిల వద్దకు తీసుకొనిపోగా నసీం అహ్మద్‌ను టిటియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.టిటియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా నసీమ్ అహ్మద్ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## టిఎల్ఎం సన్నాహక సమావేశం

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

ప్రాథమిక పాఠశాల విద్యను పటిష్టం చేయడానికి ప్రభుత్వం చేపట్టిన తొలి మెట్టు సన్నాహక కార్యక్రమం ఈ నెల 29,30 తేదీలలో ఎలిగేడు జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు మండల నోడల్ అధికారి ఎం సుందర్శన్ తెలిపారు. మండల స్థాయి బోధన అభ్యాసన సామాగ్రి ఉపాధ్యాయులు వినియోగిస్తున్న బోధన అభ్యాసన కృత్యాలు ప్రదర్శిస్తామన్నారు.29 తెలుగు పరిసరాల విజ్ఞానం ముప్పయిన ఆంగ్లం గణితం బోధన విధానాలు వివరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ నోడల్ అధికారి గుజ్జుల జీవన్‌రెడ్డి, రిసోర్స్ పర్సన్స్ బొల్లం ప్రవీణ్,భాస్కర్,బాలకృష్ణ,నవీన్,శ్రీనివాస్,స్వామి,కిరణ్‌లు పాల్గొన్నారు.

## బైండోవర్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**- నిబంధనలు అతిక్రమించినందుకు ఇద్దరి నుంచి రూ.15వేల చొప్పన జప్తు**

*ముత్తారం, ప్రభాతవార్త.*

బైండోవర్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ముత్తారం ఎస్ఐ బేతి రాములు హెచ్చరించారు. బైండోవర్ నిబంధనలు అతిక్రమించిన ఇద్దరికి 15వేల రూపాయల చొప్పన జప్తు చేయించినట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముత్తారం గ్రామానికి చెందిన తాడూరి శ్రీనివాస్, తాడూరి శ్రీధర్‌లు మద్యం సేవించి పదే పదే గొడవలకు దిగుతుండటంతో గతంలో తహశీల్దార్ ముందు బైండోవర్ చేసి లక్ష రూపాయలు జప్తు చేసినట్లు తెలిపారు. మళ్లీ వీరు నిబంధనలను అతిక్రమించినందుకు గాను కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తహశీల్దార్ ముందు హాజరు పరచగా, వీరికి 15వేల రూపాయల చొప్పన జరిమానా విధిస్తూ నోటీసులు ఇవ్వగా, ఇరువురి నుంచి 15వేల రూపాయల చొప్పన జప్తు చేసినట్లు తెలిపారు. ఇక నుంచి ఎవరైనా పదే పదే గొడవలు చేస్తూ, ప్రజా శాంతికి భంగం కలిఇంచే విధంగా ప్రవర్తిస్తే వారిపై కేసులు నమోదు చేసి, బైండోవర్ చేస్తామని హెచ్చరించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే

*కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :*



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఉషన్నపల్లి గ్రామానికి చెందిన నాగిరెడ్డి,మహేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మృతుని కుటుంబ ఆర్థిక స్థితిగతులు తెలసుకొని తన వంతు సహాయంగా సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి చేతుల మీదుగా 5000 రూపాయలు మంగళవారం అందించి తమ ఉదారతను చాటుకున్నారు. అలాగే ఎంపీపీ నూనేటి సంపత్ మాట్లాడుతూ ప్రజలకోసం పనిచేయడానికి ప్రభుత్వం ఉన్నదని తెలుపుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి,ఎంపీటీసీ కదురు మానససతీష్,వార్డు సభ్యులు అనుముల భాగ్య చంద్రయ్య,ఎండి హుస్సేన్,ఆవుల తిరుపతి,డైరెక్టర్లు ముస్కు తిరుపతి, ముసుకు శ్రీనివాస్,నాగిరెడ్డి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు కిట్ల పంపిణీ

*మేడిపల్లి, ప్రభాతవార్త*



మేడిపల్లి మండల కేంద్రంలోని ప్రజలకు ఫైలేరియా కిట్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎఎన్ఎం సుజాత మాట్లాడుతూ ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు గుర్తించి వారికి ఇంటి వద్ద చేసుకోవాల్సిన వ్యాయాములు, శుభ్రతకు తెలియజేస్తూ బకెట్ మగ్గు టవల్ సబ్బు ఆంటీబయోటిక్ క్రీమ్ అందజేశారు. ఈ కిట్లపై వ్యాధిగ్రస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం స్వరూప, ఆశావర్కర్లు మనమ్మ, సుశీల, వ్యాధిగ్రస్తులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ జాబ్‌కార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలి

**ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి**

*పెంబి,ప్రభాతవార్త :*

ఉపాధిహామీ పథకంలో పనిచేసే కూలీలు అందరూ వారి జాబ్‌కార్డులకు తప్పనిసరిగా ఆధార్‌కార్డును అనుసంధానం చేసుకోవాలని ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 29 తేదీ వరకు అనుసంధానం ప్రక్రియ కొనసాగుతుందని, పెంబి మండలంలోని ఉపాధిహామీ కూలీలు పంచాయతీ కార్యదర్శులను కాని, ఫీల్డ్ అసిస్టెంట్‌లను కాని సంప్రదించి జాబ్ కార్డులకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎంబిబిఎస్ సీట్లు.. దేశంలో తెలంగాణది అగ్రస్థానం



- బి-కేటగిరిలో స్థానిక విద్యార్థులకు 85 శాతం రిజర్వేషన్
- సిఎం కెసిఆర్ నిర్ణయాలతో ఆరోగ్య తెలంగాణ
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** ముఖ్య మంత్రి కె చంద్రశేఖరరావు తీసు కుంటున్న నిర్ణయాల కారణంగా తెలంగాణలోనే ఉంటూ వైద్య విద్యను అభ్యసించేందుకు అవకా శాలు విస్తృతమయ్యాయని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు తెలిపారు. ఎంబీబీఎస్ సీట్ల విషయంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు. సూపర్ స్పెషాలిటీ వైద్యంతోపాటు వైద్యవిద్యను రాష్ట్రంలో మరింత పటిష్టం చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు సత్ఫలిస్తున్నాయన్నారు. కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుతోపాటు.. బి-కేటగిరీ సీట్లలో స్థానిక విద్యార్థులకు 85 శాతం రిజర్వేషన్ కల్పించడం.. ఎస్టీ రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచడం వంటి విప్లవాత్మకమైన చర్యలతో డాక్టర్ కావాలనే తెలంగాణ విద్యార్థుల కలను సుసాధ్యం చేస్తున్నాయన్నారు. చైనా, ఉక్రెయిన్, రష్యా, ఫిలిప్పైన్స్ వంటి దూరదేశాలకు వెళ్లి వ్యయప్రయాసలకోర్చి, పరిచయం లేని భాషల్లో ఎంబీబీఎస్ విద్యను అభ్యసించే కష్టాలు విద్యార్థులకు తప్పుతున్నాయని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాలతో విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థికభారం నుంచి ఉపశమనం లభిస్తుందన్నారు. తెలంగాణ లోనే ఉంటూ డాక్టర్ విద్యను అభ్యసించేందుకు అవకాశాలు విస్తృతం కాగా.. వైద్య సేవలు మారుమూల జిల్లాల్లోని ప్రజలకు సైతం చేరువ అవుతున్నాయని మంత్రి స్పష్టం చేశారు. ఇక జనాభా ప్రాతిపదికన ఎంబీబీఎస్, పీజీ సీట్ల విషయంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం గొప్ప విషయమన్నారు. సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు ఆరోగ్య తెలంగాణ లక్ష్యాన్ని మరింత చేరువ చేస్తున్నాయన్నారు.

### క్రైకాల, చలపతిరావు

## కుటుంబసభ్యులను పరామర్శించిన టిడిపి అధినేత చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 27:** సీనియర్ నటుడు క్రైకాల సత్యనారాయణ ఇటీవల కన్ను మూసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు..



క్రైకాల సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. చంద్రబాబు మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లో క్రైకాల నివాసానికి వెళ్లారు. నవరస నటనా సార్వభౌముడి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం క్రైకాల కుటుంబ సభ్యులను పరామర్శించారు. సత్యనారాయణ మృతి బాధాకరమని, ఆయన మృతితో తెలుగు సినీ పరిశ్రమ గొప్ప నటుడిని కోల్పోయిందన్నారు.

సీనియర్ ఎన్టీఆర్‌తో 100కు పైగా సినిమాల్లో నటించడం అరుదైన రికార్డ్ నెలకొల్పారని చెప్పారు. సత్యనారయణ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. 1996లో టిడిపి నుంచి ఎంపీగా గెలిచారని గుర్తు చేశారు. క్రైకాల కుటుంబ సభ్యులకు చంద్రబాబు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇటీవల మృతి చెందిన మరో సీనియర్ నటుడు చలపతిరావు కుటుంబ సభ్యులను కూడా చంద్రబాబు పరామర్శించారు. చలపతిరావు చిత్రపటానికి నివాళులు అర్పించారు. చలపతిరావు కుమారుడు రవిబాబుతో మాట్లాడారు.

## ఇద్దరు పిల్లలను వాగులోకి తోసిన తల్లి

### వారిద్దరు మృతి

**కామారెడ్డి, డిసెంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధి :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ శివారులోని పెద్దపూల్ కెనాల్‌లో ఇద్దరు చిన్నారులు మృతి చెందడం మిస్టరీగా మారింది. పిల్లల తల్లి వీరిద్దరినీ నీటిలో తోసేసినట్లు తెలుస్తోంది. అయితే ఆమె చెబుతున్న వివరాలకు పొంతన లేకపోవడంతో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మహారాష్ట్రలోని ఉద్గీర్ పట్టణానికి చెందిన చౌహాన్ మోహన్, అరుణ దంపతులకు యువరాజ్ (4), అనోన్య(6 నెలలు) పిల్లలు ఉన్నారు. అయితే కొంతకాలంగా అరుణ భర్తతో గొడవలు పడుతున్నట్లు సమాచారం. దీనితో నిజామాబాద్ నగర శివారు నాగారంలోని గొల్లగుట్ట తండాలోని తల్లిగారింటి వద్ద ఆమె ఉంటోంది. కాగా అరుణకు ఆమె భర్త ఫోన్‌చేసి వెంటనే ఉద్గీర్‌కు రావాలని చెప్పాడు. దీనితో భర్త వద్దకు వెళతానని అరుణ సోమవారం సాయంత్రం బయలుదేరింది. బాన్సువాడ శివారు ప్రాంతంలో ఉన్న పెద్దపూల్ కెనాల్‌లోకి పిల్లలను విసిరేసింది. స్థానికులు ఈ విషయాన్ని గమనించి వెంటనే వాగులోకి దూకి పిల్లలను బయటకు తీసి ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అయితే వారిద్దరూ అప్పటికే మృతి చెందారని డాక్టర్లు ధృవీకరించారు. సమాచారం అందుకున్న డిఎస్పీ జగన్నాథరెడ్డి, సిఐలు మహేందర్‌రెడ్డి ఆసుపత్రికి వెళ్లి దర్యాప్తు చేపట్టారు. తల్లి అరుణను ప్రశ్నించగా నిజామాబాద్ నుంచి ఆటోలో వస్తుండగా డ్రైవర్ తనపై అఘాయిత్యం చేయడానికి ప్రయత్నించాడని, దీనితో పిల్లలను వాగులోకి తోసేసినట్లు చెప్పింది. అయితే అమె చెబుతున్న కథనం సరికాదని పోలీసులు భావిస్తున్నారు. ఈ ప్రాంతంలోని సిసి పుటేజీలను పరిశీలించగా ఆటో వెళ్లినట్లు ఎక్కడా దృశ్యాలు నమోదు కాలేదు. దీనితో ఈ ఘటనలో అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అరుణ సరిగ్గా సమాధానాలు ఇవ్వలేని స్థితిలో ఉండటంతో వివిధ కోణాల నుంచి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అరుణను మాతాశిశు కేంద్రానికి తరలించారు. ప్రస్తుతం అనుమానాస్పద మృతి కేసుగా నమోదుచేసి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలి

- పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), డిసెంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డులో జరిగిన అవకతవకలపై న్యాయవిచారణ జరిపించి, ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్, ఉపాధ్యక్షులు మల్లు రవి, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు వద్ద తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అధ్యక్షులు శివసేనారెడ్డి సమరదీక్ష చేపట్టగా వారు మద్దతు తెలిపి, నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షలకు హాజరైన అనేక మంది అభ్యర్థులు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం మార్కులు కలిపి, పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు న్యాయం చేయాలని, లేనిపక్షం అభ్యర్థులు చేసే పోరాటాలకు తమ పార్టీ మద్దతు సంపూర్ణంగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం శివసేనారెడ్డి మాట్లాడుతూ మిలటరీకి, వేరే రాష్ట్రాలలో పోలీస్ అభ్యర్థులకు లేని నిబంధనలు తెలంగాణాలో పోలీస్ అవ్వాలనుకునే అభ్యర్థులకు పెట్టి ఇబ్బందులకు గురిచేయటం దారుణమని ధ్వజమెత్తారు. తెలంగాణ పోలీస్ బోర్డు చేసిన తప్పిదం వల్ల లక్షల మంది జీవితాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గత కొన్ని సంవత్సరాలు చదువుకుని, అనేక ట్రెనింగ్‌లు తీసుకున్న అభ్యర్థుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణ స్టేట్ లెవెల్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఇచ్చిన తప్పుడు ప్రశ్నల వల్ల దాదాపు లక్షమంది అభ్యర్థులు నష్టపోయే ప్రమాదం ఉందని, ఆ మార్కులు అభ్యర్థులకు కలపాలని హైకోర్టు తీర్పు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేయకపోవటం దారుణమన్నారు. తెలంగాణ ప్రభుత్వం



యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలోని సమరదీక్షకు మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్ నేతలు

స్పందించి, హైకోర్టు తీర్పు అమలుచేసి, అభ్యర్థులకు న్యాయం చేసేవరకు తెలంగాణ యూత్ కాంగ్రెస్ పక్షాన పోరాడుతామని హెచ్చరించారు. ఈ సమరదీక్షలో ఉపాధ్యక్షులు ప్రభాకర్, ప్రవల్లికనాయక్, శివకుమార్‌రెడ్డి, వెంకట్, ప్రదీప్, సునిత, దివ్య తదితరులు పాల్గొన్నారు.

### హైదరాబాద్ శివార్లలో దారుణం

## నగల కోసం వృద్ధురాలి దారుణహత్య

**సరూర్‌నగర్, డిసెంబరు 27, ప్రభాత వార్త:** హైదరాబాద్ శివార్లలో దారుణం జరిగింది. బంగారు, వెండి ఆభరణాల కోసం ఓ వ్యక్తి.. తనకు పరిచయ మున్న ఒక వృద్ధురాలిని దారుణంగా కడతేర్చాడు. సదరు వృద్ధురాలిని ఏకంగా గొడ్డలితో నరికిచంపి ఎటువంటి ఆనవాళ్లు దొరకకుండా ఉండేం దుకు మృతదేహాన్ని ముక్కలు ముక్కలు చేసి కాల్చి బూడిద చేయ డమే కాకుండా దాన్ని డ్రైనేజీలో పారబోసాడు. వృద్ధురాలు కనిపించ కుండా



పోయిన రెండు నెలల తర్వాత ఈ దారుణం బయటపడడం గమనార్హం. నగల కోసం నిందితుడు ఈ ఘాతుకానికి పాల్పడడం స్థానికంగా కలకలం రేపింది. ఈ హత్యోదంతంలో ఓ మహిళ కూడా సహక రించినట్లు తెలిసింది. ఎట్టకేలకు రెండునెలల తర్వాత వృద్ధురాలి అదృశ్యం మిస్టరీ వీడడం గమనార్హం. స్థానికంగా తీవ్ర సంచలనం రేకెత్తించిన ఈ ఘటన రాచకొండ పోలీస్ కమీషనరేట్ కిందకు వచ్చే బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ ఉదంతానికి సంబంధించిన పూర్తి వివరాలు గ్రామస్తుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. బాలాపూర్ గ్రామానికి చెందిన బొర్ర బాలమ్మ (62) హైదరాబాద్ వాటర్ వర్క్స్‌లో బహదూర్‌పురా ఏరియాలో అటెండర్‌గా పని చేసి రెండు సంవత్సరాల క్రితం రిటైర్ అయ్యింది. అయితే బాలాపూర్‌లోనే ఎస్సీ బస్తీలో ఆమె ఇంటి పక్కనే కేశంపేట్ మండలం తొమ్మిదిరేకులకు చెందిన రాములు అనే వ్యక్తి స్వంత ఇంట్లో నివసిస్తూ బాలాపూర్, మల్లాపూర్ వ్యవసాయ బావుల వద్ద కూలీగా పని చేస్తున్నాడు. ఇదిలా ఉండగా గత అక్టోబర్ నెలలో వచ్చిన సూర్యగ్రహణం తర్వాత ఇంటిని శుద్ధి చేయడానికి రాములుతో తెప్పించుకున్న ఆవు పేడతో బాలమ్మ ఇంటిని శుద్ధి కూడా చేసుకుంది. ఆ తర్వాత అక్టోబర్ 27 నుండి బాలమ్మ కనిపించకుండా పోయింది. దీంతో ఆమె కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ప్రయోజనం లేకపోవడంతో బాలాపూర్ పిఎస్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసు కింద నమోదు చేసుకున్నారు. అయితే రోజులు, వారాలు, దాదాపు రెండు నెలలు గడుస్తున్నా బాలమ్మ ఆచూకీ మాత్రం దొరకలేదు. ఎట్టకేలకు రాములుపై అనుమానంతో పోలీ సులు విచారణ జరిపి సిసి కెమెరాలు పరిశీలించగా బాలాపూర్ ఆర్‌సిఐ రోడ్డులో వెళ్తున్న దృశ్యాలు కనిపించాయి. దీంతో నిందితుడిని అదుపు లోకి తీసుకొని విచారణ జరపగా ఘోర హత్యోదంతం వెలుగు చూసింది. నిందితుడితోపాటు లలిత అనే మహిళ ఈ హత్యలో పాలుపంచుకున్నట్లు తెలిసింది. బాలమ్మ ధరించిన పాతకాలం బంగారు గుండ్లు, గంటీలు, కమ్మలు.. అదేవిధంగా వెండి వడ్డాణం, కాళ్ల కడియాల కోసం నిందితులు బాలమ్మను మల్లాపూర్ సమీపంలోని వ్యవసాయ బావి వద్ద గొడ్డలితో నరికిచంపడమే కాకుండా ముక్కలు చేసి కాల్చి బూడిదను స్థానిక దేవతల గుట్ట పరిసరాల్లోని కాలనీల డ్రైనేజీల్లో ఆ బూడిదను పారేసారు. అరెస్టు చేసిన నిందితుల వద్ద నుండి వృద్ధురాలి ఆభరణాలను పోలీసులు స్వాధీ నం చేసుకున్నట్లు తెలిసింది. పోలీసు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో వృద్ధురాలి దారుణహత్య విచారణ జరుగుతున్నది.



బస్‌డిపో వెనుక కాలనీలో నిరుపేదలను కలుసుకుని వివరాలు తెలుసుకుంటున్న చాడ వెంకటరెడ్డి

## పేదల ఇళ్ల నిర్మాణానికి ఆరు లక్షలు కేటాయించాలి

### నిరుపేదలను కలిసిన సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ

**హుస్నాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త :** హుస్నాబాద్‌లోని బస్ డిపో వెనకగల కాలనీలోనూ అలాగే మాజీ ఎంపిపి స్వర్గీయ కోమటి రాజవీరు కాలనీలోనూ సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకటరెడ్డి అక్కడి ఇళ్లులేని నిరుపేదలను కలుసుకుని వారి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడి నిరుపేదలు తమ బాధలు ఆయనకు విన్నవించుకున్నారు. ఇళ్ల సర్వే విషయంలో అధికారపార్టీ నాయకులు తమకు ఏమీ సంబంధం లేదంటూనే మరోవైపు సర్వే చేస్తున్న అధికారులతో కలిసి తిరగడం పలు అనుమానాలకు తావిస్తున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణం ఖర్చుపై చాడ వెంకటరెడ్డి స్పందిస్తూ 6లక్షల రూపాయలను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

తెలంగాణ సాయుధ పోరాట వీరుడు బద్దం ఎల్లారెడ్డి 44వ వర్ధంతి సందర్భంగా చాడ వెంకటరెడ్డి హుస్నాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన పొట్లపల్లి గ్రామ సర్పంచ్ దేవసాని సుశీల భర్త దేవ సాని రాజారెడ్డి కుటుంబాన్ని సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకటరెడ్డి పరామర్శించి ఓదార్చారు. రాజారెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

# నాసిరకం భోజనంతో పలువురు విద్యార్థులకు అస్వస్థత

- రాత్రి పూట జెఎన్‌టియు గేటు ముందు ధర్నా
- ప్రిన్సిపాల్ హామీతో విరమణ

**జోగిపేట, చౌటకూరు డిసెంబరు 27, ప్రభాతవార్త:** కొద్దిరోజులుగా నాణ్యత లేని భోజనం పెడుతుండటంతో ఇబ్బందులు పడుతున్నామని, సోమవారంరాత్రి భోజనం అనంతరం పలువురు విద్యార్థులకు వాంతులు కావడంతో ఆగ్రహించిన విద్యార్థులు రాత్రి పది గంటలకు తీవ్ర చలిలోనే జెఎన్‌టియు క్యాంపస్ బయటకు వచ్చి ధర్నాకు దిగారు. తమకు రెండు వారాలుగా నాణ్యతలేని భోజనం పెడుతున్నారంటూ వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భోజనం విషయంలో నాణ్యత పాటించని మెస్ కాంట్రాక్టర్‌ను వెంటనే తొలగించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. తమకు క్వాలిటీ లేని భోజనం అందిస్తుండటంతోనే పలువురు విద్యార్థులకు వాంతులు అయి అస్వస్థతకు గురయ్యారని విద్యార్థులు తెలపారు. ప్రిన్సిపాల్ వచ్చి తమకు ఈ విషయంలో హామీ ఇస్తేగాని ధర్నా విరమించేదిలేదని విద్యార్థులు భీష్మించుకు కూర్చున్నారు. ఈ విషయం జెఎన్‌టియు ప్రిన్సిపాల్ నర్సింహకు సమాచారం అందించటంతో ఆయన ఆ రాత్రి జెఎన్‌టియుకు వచ్చి ధర్నా చేస్తున్న విద్యార్థులను సముదాయించారు. ఇకనుంచి భోజనం విషయంలో ఎలాంటి సమస్య లేకుండా చూస్తామని, అవసరమైతే మెస్ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటామని విద్యా ర్థులను సముదాయించి, భరోసా ఇవ్వటంతో విద్యార్థులు ధర్నా విరమించారు.



హాస్టల్‌లో విద్యార్థుల నుంచి వివరాలు సేకరిస్తున్న ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్

**మిషన్ భగీరథ నీటివల్లే సమస్య: జెఎన్‌టియు ప్రిన్సిపాల్ నర్సింహా**

హాస్టల్‌లో విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత లేదనే విషయం సరైందికాదని, అయితే కొద్దిరోజులుగా తాము మిషన్ భగీరథ నీళ్లను తాగుతున్నామని, ఈ నీటివల్లే విద్యార్థులకు ఈ సమస్య వచ్చి ఉండవచ్చని జెఎన్‌టియు ప్రిన్సిపల్ నర్సింహా తెలిపారు. విద్యార్థులకు అందించే భోజనం విషయంలో మెస్ కమిటీ ఉంటుందని, ఇప్పటివరకు భోజనంలో సమస్యలుంటే ఆ కమిటీ వారు తమ దృష్టి తీసుకువస్తారని ఆయన పేర్కొ న్నారు. ఏదిఏమైనప్పటికీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే విషయంలో మెస్ కాంట్రాక్టర్‌కు కఠినమైన ఆదేశాలు ఇస్తామని, అందుకు స్పందించకుంటే ఆ కాంట్రాక్టర్‌ను తొలగించేందుకు సిఫారసు చేస్తామని ఆయన తెలిపారు.

**నాణ్యమైన భోజనం అందించాల్సిందే: అందోలు ఆర్డీవో**

జెఎన్‌టియు హాస్టల్‌లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం విషయంలో తలెత్తిన సమస్యాపై రాత్రిపూట విద్యార్థులు ధర్నా చేయటంతో మంగళవారం ఉదయమే అందోలు ఇన్‌చార్జి ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ జెఎన్‌టియు సుల్తాన్‌పూర్‌లో విచారణ చేపట్టారు. అన్ని వివరాలను ఆయన విద్యార్థులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో మెస్ కమిటీ సభ్యులనుంచి వివరాలు సేకరించటంతోపాటు హాస్టల్‌లోకి వెళ్లి విద్యార్థులతో నేరుగా మెస్‌లో అందిస్తున్న భోజనం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కొక్కిరాల సురేఖ

## కాంగ్రెస్ పార్టీ పోలింగ్ బూత్ కమిటీల నియామకం

**హాజీపూర్, ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతకి ఓటు హక్కు కలిగించే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శ్రమించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పిలుపునిచ్చారు. సోమవారం హాజీపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామ బూత్ స్థాయి కమిటీ ఎన్నికల సమావేశంలో సురేఖ పాల్గొని పార్టీ భవిష్యత్తుపై మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ... మరో ఏడాదిలో ఎన్నికల సమర శంఖం పూరించే అవకాశాలు మెండుగా ఉన్నట్లు సంకేతాలు అందుతున్న తరుణంలో పాటుపడాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.

ఓటు హక్కుపై 18 ఏండ్లు నిండిన యువకులను జాగ్రుతం చేయాలని సూచించారు. 18 ఏండ్లు నిండిన యువకులకు ఓటు హక్కు కల్పించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చురుకుగా వ్యవహరించాలని కోరారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు పాటుపడాలన్నారు. దీనికోసం గ్రామ కమిటీలను ఎన్నుకున్నట్లు తెలిపారు. హాజీపూర్ మండల కేంద్రం గౌరవ అధ్యక్షుడిగా బైరి రాజయ్య, అధ్యక్షుడిగా మల్యాల రాజేశం, ఉపాధ్యక్షులుగా రావుల దుర్గయ్య ప్రధాన కార్యదర్శిగా నరసయ్య, 105వ బూతు అధ్యక్షుడిగా ఎల్లయ్య 106వ బూతు అధ్యక్షుడిగా మల్యాల తిరుపతి ఎన్నికైనట్లు డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ వెల్లడించారు. హాజీపూర్ మండలంలోని టీకానపల్లి గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షునిగా బాలమల్లు, అధ్యక్షునిగా తవుడు సతీష్, ఉపాధ్యక్షుడిగా ఒరుగంటి తులసయ్య ప్రధాన కార్యదర్శిగా పంసలా రవి, 107వ బూతు అధ్యక్షుడిగా బి. సత్తయ్య, 108వ బూత్ అధ్యక్షుడిగా తవుడు సురేష్ ఎన్నికైనట్లు తెలిపారు.

# ఒకటి, రెండు రోజుల్లో గ్రూప్-2 నోటిఫికేషన్

- 783 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసే అవకాశం

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఒకటి, రెండు రోజుల్లో తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) శుభవార్తను అందించనుంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న గ్రూప్-2 ఉద్యోగాల భర్తీ కోసం నోటఫికేషన్‌ను జారీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఉద్యోగాల్లో కొన్నింటిని గ్రూప్-2లో చేరుస్తూ ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో గ్రూప్-2లో పోస్టుల సంఖ్య పెరిగింది. ఈ నేపథ్యంలో 783 పోస్టుల భర్తీ కోసం గ్రూప్-2 నోటిఫికేషన్‌ను టీఎస్‌పీఎస్‌సీ జారీ చేసే అవకాశం ఉంది. ఇప్పటికే గ్రూప్-4 నోటిపికేషన్‌ను 9168 పోస్టులకు జారీ చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వివిధ ప్రభుత్వశాఖల్లోని పోస్టుల ఖాళీల కోసం వివిధ నోటిఫికేషన్లను జారీ చేస్తున్న టీఎస్‌పీఎస్‌సీ ఇప్పుడు 783 పోస్టుల భర్తీ కోసం గ్రూప్-2 నోటిఫికేషన్‌ను జారీ చేసే అవకాశం ఉంది.

# పోలీసు పోస్టుల భర్తీల్లో ఆరోపణలపై రిక్రూట్‌మెంట్ బోర్డు వివరణ

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు భర్తీలలో భాగంగా అభ్యర్థులకు జరుగుతున్న పిఎంటి, పిఈటి పరీక్షలపై వస్తున్న విమర్శలకు పో లీసు నియామక మండలి మంగళవారం నాడు వివరణ ఇచ్చింది. అర్హత పరీక్షల్లో గెలుపొందిన అభ్యర్థులకు నిబంధనల మేరకు పిఎంటి, పిఈటీ అంశాలలో పరీక్షలు ని ర్వహిస్తున్నామని, ఇవి సాధారణంగానే వున్నాయని, ఎవరూ ఇబ్బందులు పడడం లేదని నియామక మండలి ఛైర్మన్ శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా హైదరా బాద్, సైబరాబాద్, రాచకొండ, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్లగొం, సిద్దిపేట్‌లలో పిఎంటి, పిఈటీ జరుగుతున్నాయని, సంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్‌లలో ఇవి పూర్తయినట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు 70 శాతం అభ్యర్థులు పిఎంటి, పిఈటీలలో పాల్గొన్నారని, మిగతా వారికి మరో ఎనిమిది లేదా తొమ్మిది రోజుల్లో వీటిని పూర్తి చేస్తామని ఆయన వెల్లడించారు. కాగా పిఎంటి, పిఈటీ నిర్వహణపై వస్తున్న విమర్శలపై ఆయన వివరణ ఇస్తూ ఇవి సాధారణంగానే వున్నాయని తెలిపారు. గతంలో ఐదు అంశాలలో పోటీలు వుండగా ఇప్పుడు మూడింటికి కుదించామని ఆయన పేర్కొన్నారు. పిఎంటి, పిఈటీ నిర్వహణ కేంద్రాల వద్ద సిసి కెమెరాలుల వున్నాయని, అంతా పారదర్శకంగానే జరుగుతోందని, ఎక్కడా ఎలాంటి అక్రమాలకు తావులేకుండా వుందని ఆయన తెలిపారు. లాంగ్‌జంప్, షార్ట్‌పుట్ అంశాలలో మూడుసార్లు అవకాశం

**సాధారణంగానే పిఎంటి, పిఇటి**

**54 శాతానికిపైగా అభ్యర్థులు ఉత్తీర్ణత సాధిస్తున్నారు**

**గర్భిణుల ఈవెంట్లను వాయిదా వేసిన బోర్డు**

ఇస్తున్నామని, లాంగ్‌జంప్‌లో పురుషులు 83 శాతం, మహిళలు 80 శాతం విజయం సాధిస్తున్నారని, షార్ట్‌పుట్‌లో పురుషులు 93 శాతం, మహిళలు 96 శాతం విజయం సాధిస్తున్నారని ఆయన తెలిపారు. అభ్యర్థుల ఎత్తు కొలతలకు డిజిటల్ పద్ధతి వాడుతుండడం వల్ల ఎవరికి నష్టం లేదని మండ లి ఛైర్మన్ తెలిపారు. మొత్తం మీద పిఎంటి, పిఈటీ పోటీలలో 54 శాతం వరకు ఉత్తీర్ణత సాధిస్తున్నారని, ఇది గతంలో జరిగిన భర్తీలో వున్న 52 శాతానికంటే ఎక్కు వేనని ఆయన తెలిపారు. కాగా భర్తీల సమయంలో కోర్టుల ఆదేశాలను పాటిస్తున్నామని, ఎక్కడా ఉల్లంఘనలు లేదని ఆయన వెల్లడించారు. కోర్టుల ఆదేశాల విషయం లో అభ్యర్థులు తమకు తెలిసిన వారివద్ద వివరాలు తెలుసుకోవాలని, అడ్డగోలుగా ప్రచారం చేసేవారి మాటలను నమ్మవద్దని ఆయన కోరారు. కాగా పిఎంటి, పిఈటీలకు అర్హత సాధించిన గర్భిణీలకు ప్రస్తుతం వీటిని నిర్వహించడం లేదని, కోర్టు ఆదేశాలతో వీరికి రాత పరీక్షలకు అనుమతిస్తున్నామని మండలి ఛైర్మన్ తెలిపారు. అయితే ఈ విషయంలో సదరు మహిళలు నియామక మండలికి ఒక లేఖ అందించాల్సి వుంటుందని, దీని తరువాత రాత పరీక్షల్లో వీరు ఉత్తీర్ణులయితే తుది ఫలితాలు వచ్చిన నెల రోజుల వ్యవధిలో వీరు పిఎంటి, పిఈటీలలో విజయం సాధించాల్సి వుంటుందని, దీని తరువాత వచ్చిన మార్కుల ఆధారంగా ఉద్యోగం లభిస్తుందని ఆయన తెలిపారు. గర్భిణీలు పిఎంటి, పిఈటీలలో ప్రస్తుతం మినహాయింపు పొందేందుకు పోలీసు నియామక మండలికి లేఖ అందించాల్సి వుంటుందని, లేఖలు అందించని వారికి తుది రాత పరీక్షకు అనుమతి ఇవ్వబోమని ఆయన తెలిపారు. కాగా పిఎంటి, పిఈటీ పోటీలలో విజయం సాధించిన అభ్యర్థులకు త్వరలోనే తుది రాత పరీక్షలు నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు.

## జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు గురుకుల విద్యార్థిని ఎంపిక



అనూష

**లక్షెట్టిపేట, ప్రభాతవార్త :** డిసెంబరు 16 నుండి 19 వరకు మంచిర్యాల జిల్లా కేంద్రంలో మంచిర్యాల కబడ్డీ అసోసియేషన్ నిర్వహించిన 32వ ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ పోటీల్లో లక్షెట్టిపేట గురుకుల విద్యార్థినీ డి. అనూష మంచిర్యాల జిల్లా జట్టు తరపున పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 32వ సబ్ జూనియర్ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఎం.లలితకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ జట్టు తరపున డి. అనూష ఈ నెల 27 నుండి 31 వరకు జార్ఖండ్‌లో నిర్వహించే జాతీయస్థాయి పోటీలో పాల్గొననున్నట్లు పిఇటి మల్లికామమత తెలిపారు. ఈ విద్యార్థినిని సాంఘిక సంక్షేమ గురుకులాల కార్యదర్శి సర్ రోనాల్డ్ రాస్, స్పోర్ట్స్ ఆఫీసర్ డాక్టర్, రామ్ లక్ష్మణ్, మంచిర్యాల జిల్లా కబడ్డీ అధ్యక్షుడు నడిపెల్లి దివాకర్‌రావు తదితరులు అభినందించారు.

# మంథనిలో వైభవంగా అయ్యప్ప అరట్టు శోభయాత్ర

**- భక్తి శ్రద్ధలతో అయ్యప్ప భక్తుల నృత్యాలు**

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంలోని అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో మంగళవారం వైభవంగా అరట్టు ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున స్వామివారికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం భక్తులు అయ్యప్ప ఉత్సవవిగ్రహాన్ని స్థానిక గోదావరినదికి ఊరేగింపుగా తీసుకెళ్లి గోదావరినదిలో చక్రస్నానం నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామి అరట్టు ఉత్సవంలో భాగంగా పట్టణంలో శోభయాత్రను నిర వ్రహించారు. ఈ శోభయాత్ర సందర్భంగా అయ్యప్ప భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నృత్యాలు చేస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయం కమిటీ చైర్మన్ గురుస్వామి ఒడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ డిసెంబర్ 27న శబరి మలలో లక్షలాది మంది అయ్యప్ప భక్తులు అరట్టు ఉత్సవాన్ని నిర్వహి స్తారని దానిలో భాగంగానే మంథని పట్టణం లో ప్రతి సంవత్సరం ఈ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, బిజెపి రాష్ట్ర నాయ కుడు చందుపట్ల సునిల్‌రెడ్డితో పాటు పలు వురు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.






## విజయోత్సవ ర్యాలీ

సిరిసిల్ల టౌన్, డిసెంబర్ 27, ప్రభాతవార్త :



సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్) నూతన పాలకవర్గం కొలువు తీరిన అనంతరం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. మంగళవారం సెస్ ప్రధాన కార్యాలయంలో సెస్ చైర్మన్‌గా చిక్కాల రామరావు, వైస్ చైర్మన్‌గా దేవరకొండ తిరుపతిలు ఎన్నికైన తరువాత పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పాతబస్టాండ్‌లోని నేతన్న విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా పలువులు నాయకులు చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్‌లను సన్మానించారు.

## 30న కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

మంథని - ప్రభాతవార్త



సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఈనెల 30న వ్యాసరచన పోటీలు నిర్వహించ బడుతాయయని మంథని మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కొండ రవిందర్ తెలిపారు. మంగళవారం జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆధేశాల మేరకు సావిత్రిబాయి పూలే 192వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించబడుతాయని ఆయన తెలిపారు. దీనిలో భాగంగా మహిళా హక్కుల సాధన కొరకు సావిత్రి బాయిపూలే పోషించిన పాత్ర అనే అంశంపై తేది 30న వ్యాసరచన పోటీలు నిర్వహించటం కోసం మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గుంజపడుగు, కన్నాల, ఎక్లాస్‌పూర్, ఆరెంద పాఠశాలలకు సమాచారం ఇవ్వటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార ్యదర్శి ఆశోక్, ఉపాధ్యక్షుడు బర్ల సుధాకర్, గంట ప్రశాంత్, మండల కార్యదర్శి కారెంగుల సురేశ్ పాల్గొన్నారు.

## గీత పారిశ్రామిక సంఘం నూతన కార్యవర్గం

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



మండలంలోని గొల్లపల్లి, నారాయణరావుపల్లి గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎల్లమ్మగుడి దేవాలయం వద్ద ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పొన్నం నారాయణగౌడ్, ఉపాధ్యక్షులుగా నాగపురి లింగయ్య, కోశాధికారిగా మొలుగూరి సత్తయ్య, సభ్యులుగా నాగపురి కొమురయ్య, గున్నాల సత్తయ్య, బాలసాని పరుశరాములు, బొమ్మ తిరుపతి, మొలుగూరి శ్రీనివాస్, గుర్రం రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం గీత కార్మికులను అభివృద్ధి కొరకు పథకాలను తీసుకువచ్చి గీతకార్మికులను ఆదుకోవాలని కోరారు.

## 'సర్పంచ్‌లకు తెలియకుండానే నిధులు డ్రా చేశారంటూ నిరసన

**-డిజిటల్ కీ ఇప్పించాలంటూ ఎంపిడివోకు వినతి**

ప్రభాతవార్త,గంగాధర



కేంద్రప్రభుత్వం 15వ ఆర్థికసంఘం ద్వారా గ్రామ పంచాయితీలకు విడుదలయిన నిధులు తమకు తెలియకుండానినే బ్యాంకు నుండి డ్రా అయ్యాయంటూ గంగాధర మండలం సర్పంచ్‌లు మంగళవారం మండలపరిషత్ కార్యాలయం ముందు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. డిజిటల్ కీ ఇప్పించాలంటూ మండల పరిషత్ అభివృద్ధి అధికారికి కు వినతి పత్రం సమర్పించారు. గత ఏప్రిల్ నెలలో 15 ఆర్థికాసంఘం నిధులకు బ్యాంకు ఖోతాలు తీసినట్లు తెలిపారు. వీటికి డిజిటల్ కీ లు ఇవ్వకుండా, ఎలాంటి సమాచారం లేకుండా డబ్బులు డ్రా అయినట్లు తెలిపారు. డ్రా చేసిన డబ్బులపై విచారణ జరుపాలని అన్నారు. బాధ్యులయిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. సర్పంచ్‌లందరికి వెంటనే డిజటల్ కీ ఇచ్చి పాస్వర్డ్ ఇవ్వాలని కోరారు.

# రైతు రుణమాఫీ చేయని తెలంగాణ ప్రభుత్వం గద్దె దిగాలి

**ధరణీ వ్యవస్థను రద్దు చేసి రైతులను వెంటనే విముక్తి చెయ్యాలి**

**జిల్లా ధర్నాకు తరలిన చిగురుమామిడి మండల బీజేపీ శ్రేణులు**

చిగురుమామిడి, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలోని రైతులను నిలువున ముంచుతున్న, మోసం చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం వెంటనే గద్దె దిగిపోవాలని, ఒక్క రైతు బంధు పేరుతో 36 రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సబ్సిడీలు, పంటల నష్ట భీమా పరిహారాన్ని అందివ్వకుండా రైతు నడ్డీ విరుస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అతి త్వరలో తగిన గుణపాఠం చెబుతారని కరీంనగర్‌లో నిర్వహింప తలపెట్టిన బీజేపీ ధర్నా కార్యక్రమంలో మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు దుడ్డెల లక్ష్మినారాయణ అన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫేస్టోలో ఇచ్చిన ఏకకాలంలో పూర్తి స్థాయి రైతురుణ మాఫీ హామీ ఇప్పటి వరకు అమలు కాలేదని, ఇది ప్రభుత్వ అసమర్దత కాదా అని ప్రశ్నించారు ? ఇక సామాన్య రైతులకు రెవెన్యు ధరణీతో ఒరిగినది ఏమీ లేదని, రైతు తన స్వంత భూమి పట్టా బుక్కులో ఎక్కించుకోలేని దౌర్భాగ్య ధరణీ వ్యవస్థను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముందు జిల్లా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా నిర్వహింప తలపెట్టిన ఒక రోజు ధర్నాకు చిగురుమామిడి మండలం నుండి బీజేపీ పార్టీ శ్రేణులు తరలి వెళ్ళినట్లు లక్ష్మినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు దురిశెట్టి సంపత్, జిల్లా నాయకులు చెప్యాల మురళి, మండల ప్రధాన కార్యదర్శులు పోలోజు సంతోష్, పైడిపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కంది శంకర్, మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, ఓబీసీమోర్చ మండల అధ్యక్షుడు గారదాసు సతీష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గూళ్ళ సాయి, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయం సిబ్బందికి మాస్కులు పంపిణీ

మంథని - ప్రభాతవార్త



మంథని ఆర్డీవో కార్యాలయం సిబ్బందికి డివిజన్ అడ్మినిస్ట్రేటీవ్ అధికారి, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు తూము రవిందర్ ఆధ్వ ర్యంలో మంగళవారం కార్యాల యం సిబ్బందికి మాస్కులతో పాటు సానిటైజర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా వైరస్ నియంత్రణకు ప్రతి ఒక్కరు తప్పని సరిగా మాస్కులు ధరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్‌తాహసీల్దార్లు తిరుపతి, లక్ష్మితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఓసిపి 3 సిహెచ్‌పి ఉద్యోగుల సంబురాలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

అధికారులు, సూపర్ వైజర్లు, టెక్నిషియన్లు కార్మికుల సమష్టి కృషితో 2022 సంవత్సరంలో సింగరేణి సంస్థ నిర్వహించిన కార్యక్రమాలకు త్యంత ప్రతిభ కనబరిచిన గనులకు, విభాగాలకు ప్రోత్సాహకరంగా ఇచ్చే రోలింగ్ సీల్డ్ గత ఏడాది ఒకసారి రాగా, రెండవ సారి కూడా ఓసిపి 3 సిహెచ్‌పికి రావడంతో సింగరేణి ఆవిర్భావ వేడుకల్లో జిఎం చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం ఓసిపి 3 సిహెచ్‌పి ఉద్యోగులు సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిఎం కమిటీ సభ్యులు సత్యం, సిహెచ్‌పి ఫిట్ సెక్రటరీ ఆవుల లచ్చయ్య, ఓసిపి 3 సిహెచ్‌పి ఉద్యోగులు పాల్గొన్నారు.



# స్వామియే శరణం అయ్యప్ప అంటూ మారుమ్రోగిన ఆలయం

- అభిషేక ప్రియునికి భక్త జన నీరాజనం
- కనుల పండువగా హరిహరసుతుని పడిపూజ
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు







**కోరుట్ల, ప్రభాతవార్త :** స్వామి శరణం, అయ్యప్ప శరణం, భగవాన్ శరణం, భగవతీ శరణం అంటూ భక్తుల స్మరణతో శ్రీహరిహరసుతుని పడిపూజ మహోత్సవం కనుల పండువగా జరిగింది. కేరళలోని శబరిమలలో నిర్వహించే మండలపూజలో భాగంగా పట్టణంలోని శ్రీ అయ్యప్ప, జ్ఞాన సరస్వతి, శనైశ్చర ఆలయంలో హరిహరసుతుని పడిపూజ మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు పాలెపు రామకృష్ణశర్మ వైదిక నిరా వ్యహణలో గణపతి, సుబ్రహ్మణ్య, అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తులకు పంచామృతాభిషేకాలు, పుష్పార్చన, ప్రత్యేక పూజలు



నిర్వహించారు. అష్టాదశ కళశాభిషేకం చేపట్టారు. ముందుగా ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ప్రారంభించారు. మహా పడిపూజలో భాగంగా ఆలయ గౌరవాధ్యక్షుడు చిదురాల నారాయణ, అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ చేతుల మీదుగా దివ్యపదునెట్టంబడి పూజ నిర్వహించారు. ఈ మహా జాతర వేడుకల్లో పట్టణంతో పాటూ పరిసర గ్రామాల నుండి వేలాది మంది భక్తులు పాల్గొనగా, స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో ఆలయమంతా మారుమ్రోగి పోయింది. అనంతరం స్వామివారిని రథంపై అలంకరించి ఆలయం చుట్టూ రథోత్సవం నిర్వహించి, మహిషిని సంహరించారు. ఈ వేడుకల్లో కోరుట్ల ఎమె మ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పాల్గొని పూజలు నిర్వహించి, ఆలయ అభివృద్ధికి రూ. 10లక్షలు కేటాయిస్తానని హామి ఇచ్చారు. కోరుట్ల నియోజకవర్గ బీజేపీ నాయకులు సురభి నవీన్‌కుమార్ పాల్గొని పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం స్వామి వారికి శ్రీవేంకటేశ్వరాలయం, శ్రీసాయిబాబా ఆలయం, శ్రీమహదేవస్వామి ఆలయాలతో పాటూ శభరీష సేవాసమితి, క ంఠేశ్వరసేవా సమితి, హరిహరపుత్ర నిలయం సభ్యులు పట్టు వ్రస్తాలు సమర్పించారు. ఈ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కోరుట్ల సీఐ రాజశేఖర్‌రాజు, కోరుట్ల ఎస్సై సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షుడు చిద్రాల నారాయణ, అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు, అయ్యప్ప దీక్షాపరులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్వే మజ్దూర్ ఖాళీల భర్తీకై వ్రాత పరీక్షలు



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియా ఆధ్వర్యంలో సర్వే మజ్దూర్ ఖాళీల భర్తీకై సెక్టార్ 3 సింగరేణి స్కూల్‌లో వ్రాత పరీక్షలను మంగళవారం నిర్వహించారు. ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం పర్యవేక్షణలో ఈ రాత పరీక్షలు నిర్వహించారు. 5 సర్వే మజ్దూర్ ఖాళీల భర్తీకై నిర్వహించిన పరీక్షలకు 71 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 59 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వ్రాత పరీక్షల కమిటీ సభ్యులు ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, ఏరియా సర్వే అధికారి బివివివి ప్రసాద్ రావు, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్ ఈ పరీక్షలు నిర్వహించారు. పాఠశాల హెడ్ మాస్టర్ ఎం.పురుషోత్తం, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# అటకెక్కుతున్న ఆర్‌ఎఫ్‌సిఎల్ సమస్య?

- ఓ బడా వ్యాపారి వద్ద 50లక్షల డిపాజిట్
- దాంతో సమస్య పరిష్కారం కాదంటున్న నాయకులు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్‌ఎఫ్‌సిఎల్) బాధితుల సమస్య పరిష్కారం మరింత కాలయాపన జరిగే అవకాశాలున్నాయి. దాదాపుగా సంవత్సరం కాలంగా నానుతున్న బాధితుల సమస్య పరిష్కారం చేయడానికి జాబ్స్ మాఫియాకు పాల్పడిన వారెవరూ చిత్తశుద్ధితో లేరని అర్థం అవుతుంది. ఆందోళనలకు సిద్ధపడిన బాధితులను ఏదో ఒక కుంటి సాకు చెపుతూ ఎప్పటికప్పుడు వాయిదా వేస్తున్నారు. ఇలా వాయిదాలతో విసిగి వేసారిన బాధితులు శాంతియుతంగా ఒక మౌన ప్రదర్శనలు చేయడానికి సిద్ధం అయితే ఆ ప్రదర్శనలు కూడా అడ్డుకొన ఇ పోలీసులు తాజాగా చేసిన ఒప్పందం కూడా అమలు జరిపేందుకు సబ్ కాంట్రాక్టర్లు సిద్ధంగా లేనట్లు సమాచారం. ఇటీవల ఈ ప్రాంతంలోని ఒక మార్వాడి బడా సేటుకు ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితుడు ఇవ్వడానికి 50లక్షల రూపాయల డిపాజిట్ చేసినట్లు తెలుస్తోంది. అయితే మరో సబ్ కాంట్రాక్టర్ ఒక ముఖ్య ప్రజాప్రతినిధిని చూపిస్తున్నట్లు తెలిసింది. ఇదంతా ఇప్పట్లో జరిగే పని కాదని అఖిల పక్షం నాయకులలో ముగ్గురు వాధిస్తుండగా మరో నాయకుడు డబ్బులు వసూలు అయిన ప్రకారం చెల్లించాలని వాధిస్తున్నట్లు తెలుస్తుంది. అయినా కేవలం 50లక్షల రూపాయలు ఒకరి వద్ద డిపాజిట్ చేస్తే ఆ డబ్బులు ఎవరికి ఇస్తారు అన్న వాధనలు జరుగుతున్నాయని సమాచారం. ఏది ఏమైనా అసలు వందలాది మంది నుంచి వసూలు చేసిన కోట్లాది రూపాయలు ఏమైనట్లు అని తీవ్రంగా చర్చలు జరుగుతున్నాయి. అమాయక నిరుద్యోగుల నుంచి భారీగా వసూలు చేసిన డబ్బుల కోసం మరో ఉద్యమం జరిగే అవకావాలు కనిపిస్తున్నాయి. సమస్య మాత్రం నివురుకప్పిన నిప్పులా ఉంది. అనేక మలుపులు తిరుగుతున్న ఈ సమస్య ఏ విధంగా పరిష్కారం అవుతుందో అంతుబట్టడం లేదు.

## బుక్‌స్టాల్‌ను సందర్శించిన మంత్రి కొప్పుల ఈశ్వర్






**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న జాతీయ పుస్తక ప్రదర్శనను మంగళవారం నాడు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సందర్శించారు. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సీయల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బుక్ స్టాల్‌ను మంత్రి కొప్పుల ఈశ్వర్ సందర్శించి ప్రసంగించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ రెసిడెన్సియల్ విద్యార్థులు రచించిన పలు పుస్తకాలను ఆలిశెట్టి ప్రభాకర్ సభ వేదిక మీదుగా మంత్రి ఆవిష్కరించారు. భవిష్యత్ తరాలకు ఉపయోగకరంగా అర్ధవంతమైన రచనలు చేసిన విద్యార్థినులను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలురు గౌరీ శంకర్, సోషల్ వెల్ఫర్ రెసిడెన్సీయల్ విద్య సంస్థల కార్యదర్శి రోనాల్డ్ రోస్, మామిడి హరికృష్ణ, విఆర్ శర్మ, అయినంపూడి శ్రీలక్ష్మి, సంధ్య, దీప్తి, సహా పలువురు పుస్తక ప్రియులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ సిరిసిల్ల సెస్ పుల్‌పాం చెబితే.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా

మొదటి పేజీ తరువాయి...

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అద్యక్షుడు బండి సంజయ్ సిరిసిల్ల సెస్ పుల్‌పాం చెబితే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామ చేస్తానని మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సవాల్ చేశారు. మంగళవార సిరిసిల్ల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెస్ ఎన్నికల్లో 15 స్థానాలు బిఆర్ఎస్ గెలువగానే బండి సంజయ్‌కు పిచ్చి ఎక్కిందని ఆరోపించారు. నియోజవర్గానికి రూపాయి తేని బండి పర్యటిస్తే గుర్తు పట్టే పరిస్థితి లేదన్నారు. బండికి దమ్ముంటే సెస్ పుల్‌పాం చెప్పాలని డిమాండ్ చేశారు. సెస్ పుల్‌ఫాం చెబితే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామ చేస్తానని ప్రకటించారు. బండికి రైతుల గురించి తెలువదని అబద్దాలు చెప్పి పోరగాండ్లను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. తెలంగాణలో బిజెపికి స్థానం లేదని ఈ ఎన్నికలు తేల్చి చెప్పాయని రసమయి తెలిపారు. బిఆర్ఎస్ రైతుల పార్టీ అని సిఎం కెసిఆర్ లాంటి నాయకుడు దేశానికి అవసరం కోరుకుంటున్నట్లు తెలిపారు. రైతుల అవసరాలను గుర్తించే నాయకుడు కెసిఆర్ అని గతంలో ఈ ప్రాంతంలో వలసలు వెళ్ళడం, రైతులు చనిపోయిన సంఘటనలు ఉన్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో మధ్యమానేరు మన ప్రాంతానికి గుండెకాయ లాంటిదని పెర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా కోటి ఎకరాలకు సాగునీరు అందుతుండడంతో వలసలు ఆగిపోయాయని, రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. సెస్ ఎన్నికల్లో పదిహేను స్థానాలు గుంజుకుంటే వచ్చినవి కాదని రైతులు ఓట్లు వేసి గెలిపించారని తెలిపారు. సిరిసిల్లలో అభివృద్ధి, సంక్షేమం చూస్తోంటే రామన్న రాజ్యం కనిపిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. మోడి నుంచి రూపాయి కూడ బండి సంజయ్ తేలేదని విమిర్శించారు. బిజెపికి తెలంగాణలో స్థానం లేదని తెలిపారు. రైతులను అరిగోస పెట్టిన కేంద్రం ప్రస్తుతం కల్లాలు వద్దంటున్నారని తెలిపారు. రైతులు బిఆర్ఎస్ కెసిఆర్ అంటే విశ్వాసం ఉండబట్టే ఓట్లు వేసి గెలిపించారని తెలిపారు. బిఆర్ఎస్ ఎక్కడ గెలిచినా బండి సంజయ్ గుంజుకున్నారని గగ్గోలు పెడుతున్నారని సెస్ ఎన్నికల పలితాలు తెలంగాణలో పునరావృతం అవుతాయని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, పవర్‌లూం కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అద్యక్షుడు జిందం చక్రపాణి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు, వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి డైరెక్టర్‌లు దిడ్డి రమాదేవి శ్రీనివాస్, దార్నం లక్ష్మినారాయణ, నామాల ఉమ, ఆకుల దేవరాజం, ఆకుల గంగారాం, కొట్టపల్లి సుదాకర్, మాడుగుల మల్లేశం, శ్రీనివాసరావు, రవీందర్ రెడ్డి, గౌరినేని నారాయణరావు, సందుపట్ల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసిఆర్ రైతులకు రుణమాఫీని వెంటనే అమలు చేయాలి

**- రాష్ట్ర రైతులకు మేలు చేయనోళ్లు,దేశ రైతులకు మేలు చేస్తారా..?**
**- రైతుల అభివృద్ధి కోసం కేంద్రప్రభుత్వం కృషి చేస్తుంది**
**- కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట బిజెపి శ్రేణుల నిరసన దీక్ష**
**- బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి**

**కరీంనగర్,ప్రభాతవార్త:** కిసాన్ సర్కార్ అని గొప్పలు చెప్పుకుంటున్న సీఎం కేసిఆర్,గత ఎన్నికల సమయంలో ఇచ్చిన రైతుల రుణమాఫీ హామీని,రాష్ట్రంలో ఎందుకు అమలు చేయడం లేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రశ్నించారు.మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో రైతులకు రుణమాఫీ చేయాలని,ధరణి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ అమలు చేయడం చేతకానోళ్లు,దేశంలో రైతులకు మేలు చేస్తారా అని విమర్శించారు.ధరణి పోర్టల్‌తో రాష్ట్రంలో భూ సమస్యలు మరింత పెరిగిపోయాయని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రైతుల జీవితాలతో కేసిఆర్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని అన్నారు.పంటలు వేయకూడదని రైతులకు ఆంక్షాలు విధించిన సర్కార్ తెలంగాణ రాష్ట్రంలోనే ఉందన్నారు.పంట కొనుగోలు సమయంలో రైతులను అనేక ఆంక్షలతో వేదిస్తు తాలు,తరుగు పేరిట కోతలు విధిస్తూ ఆర్థికంగా రైతులు నష్ట పోయేలా రాష్ట్రం ప్రభుత్వం





చేస్తుందని విమర్శించారు.కేంద్రప్రభుత్వం అందిస్తున్న ఫసల్ భీమా పథకాన్ని రాష్ట్రంలో అమలు కాకుండా,రైతుల నోట్లో రాష్ట్ర సర్కార్ మట్టి కొడుతుందని ఆరోపించారు.ధరణితో అనేక భూ వివదాలు,సమస్యలు తలెత్తాయని,పెద్దోళ్లకు అనుకూలంగా సామాన్యులకు షాపంగా ధరణి పోర్టల్ మారిందన్నారు.ప్రభుత్వ కార్యాలయల చుట్టూ కాళ్ల అరిగేలా తిరిగిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర రైతుల సంక్షేమం కోసం కేంద్రప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని అన్నారు.రైతన్నల శ్రేయస్సు కోసం ప్రధాని మోడి అనేక చర్యలను తీసుకుంటున్నారని అన్నారు.ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం ద్వారా అర్హులైన రైతులందరికి పంట పెట్టుబడి సహాయం కింద 6వేల రూపాయలను ప్రభుత్వం అందిస్తుందన్నారు.జిల్లాలో ఎక్కడ యూరియ కొరత లేకుండా పంపిన చేస్తుందని తెలిపారు.భూసార పరీక్షలను నిర్వహించి రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా వ్యవసాయ రుణాలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.కేంద్రప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను రైతుల శ్రేయస్సు కోసం దేశంలో అమలు చేస్తుందన్నారు.ఈ నిరసన దీక్ష కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివరామకృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్,వాసుదేవ రెడ్డి,బత్తుల లక్ష్మీనారయణ,బిజెపి నాయకులు మల్లేషం,వెంకటరెడ్డి,సంపత్ రావు,రాపర్తి ప్రసాద్,కటకం లోకెష్,స్వామి,రమణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డికి జెవెల్ ఆఫ్ ఇండియా అవార్డు



**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** అత్యుత్తమ విద్యా బోధన పద్దతుల ద్వారా మంచి ఫలితాలు వస్తాయని,అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో,నరేందర్ రెడ్డికి జెవెల్ ఆఫ్ ఇండియా అవార్డు వచ్చినందుకు,ప్రత్యేక ఆత్మీయ సమావేశాన్ని ఉపాధ్యాయులు ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు.అల్ఫోర్స్ విద్యా సంస్థల ఆరంభం నుంచి ప్రతి విద్యార్థికి ఉత్తమంగా విద్యాను అందించాలనే ఉద్దేశ్యంతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం గొప్ప అవకాశమని తెలిపారు.విద్యా సంస్థలను 33 సంవత్సరాల క్రితం ప్రారంభించానని,నాటి నుంచి నేటి వరకు విశిష్టమైన ఫలితాలను సాధిస్తున్నామని అన్నారు.ఇతర విద్యా సంస్థలకు దీటుగా,అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో విద్యాను అందిస్తున్నామని వెల్లడించారు.న్యూ ఢిల్లీలో జరిగిన శికరాగ్ర సదస్సులో ఈ అవార్డును ప్రకటించడం జరిగిందని అన్నారు.ఈ అవార్డుతో పాటు నగతి బహూమతి,మెడల్,ధ్రువీకరణ పత్రాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు.ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సమావేశంలో పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళలకు భరోసా-వేధింపులపై తక్షణ స్పందన

**- అందుబాటులో టోల్ ఫ్రీ నెంబర్ 181 - బాధిత మహిళలకు అండగా సఖీ కేంద్రం**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** నిత్యం ఏదో ఒక చోట,ఏదో ఒక సంఘటనలో మహిళలు బాధితులు కుమిలి పోతున్నారు.వీటిలో గృహ హింస ఘటనలే ఎక్కువగా ఉంటున్నాయి.ఇలాంటి సమయంలో పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసేందుకు పలువురు చొరవ చూపడం లేదు.వీరికి అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం అన్ని జిల్లాలో సఖీ కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది.జగిత్యాల జిల్లా కేంద్రంలో 26 ఏప్రిల్ 2019న అప్పటి కలెక్టర్ శరత్ దీన్ని ప్రారంభించారు.ఈ కేంద్రానికి సీఈవోగా మూగల జయశ్రీ,గౌరవ సలహాదారుగా సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది హరి అశోక్ కుమార్,అడ్మిన్‌గా మనీలా, పర్యవేక్షకులుగా జిల్లా సంక్షేమ అధికారి నరేష్ వ్యవహరిస్తున్నారు.ఈ కేంద్రం ద్వారా మహిళలు క్లిష్ట సమయాల్లో తగిన సలహాలు,కౌన్సిలింగ్,అవసర సలహాలు అందు కుంటున్నారు. మహిళలకు హక్కులు,చట్టాలపై అవగాహన కల్పిస్తున్నారు.

**సేవలు ఇవీ..:** సఖీ కేంద్రం ముఖ్య ఉద్దేశ్యం ఒకే చోట బాధిత మహిళలకు అన్ని వసతులు,రక్షణతో కూడిన సేవలు అందజేయడం,ఒక్కడ కౌన్సిలింగ్, పోలీస్,న్యాయ,వైద్య,సహాయం లభిస్తుంది.అవసరం ఉన్న మహిళలకు తాత్కాలిక వసతి సౌకర్యాలు ఉంటాయి.ఏ చిన్న కష్టం వచ్చినా మహిళలు హెల్ప్‌లైన్ నెంబర్ 181 ద్వారా సఖీ కేంద్రాన్ని సంప్రదించవచ్చు. ఇది 24 గంటలు పనిచేస్తుంది.దంపతులను వేర్వేరుగా, జంటగా కౌన్సిలింగ్ నిర్వహించి,కలహాలకు కారణాలు తెలుసుకొని తగిన సలహాలు,సూచనలు ఇస్తూ అవసరం అయిన సహాయం అందిస్తూ విడిపోయే జంటలను ఒక్కటిగా చేస్తున్నారు.

**సద్వినియోగం చేసుకోవాలి..: సఖీ అడ్మిన్ మనీలా**



సఖీ కేంద్రాన్ని జిల్లాలోని అన్ని ప్రాంతాలకు,అన్ని రంగాలకు చెందిన మహిళలు సద్వినియోగం చేసుకోవాలి.సఖీ కేంద్రానికి వస్తున్న బాధితులకు అండగా ఉంటున్నాము.అవగాహన సమావేశాలు



నిర్వహిస్తున్నాము.జిల్లా కలెక్టర్ ఆదేశాలు పాటిస్తూ,మా కేంద్ర గౌరవ సలహాదారు హరిఅశోక్ కుమార్,సీఈఓ జయశ్రీ సలహాలు తీసుకుంటూ, జిల్లా సంక్షేమ అధికారి నరేష్ పర్యవేక్షణలో సేవలు అందిస్తున్నాము.

**అతివలకు ఆసరా..:**

**హరి అశోక్ కుమార్, న్యాయవాది, సఖీ గౌరవ సలహాదారు.**



వరకట్న వేధింపులు,అత్యాచారాలకు గురవడం, వ్యభిచార గృహాల్లో మగ్గడం,విడాకుల వరకు వెళ్లిన జంటలకు,నిరాధారణకు గురైన వృద్దులకు,గృహ హింసలు ఎదుర్కొంటున్న మహిళలకు సఖీ కేంద్రం ఆసరాగా నిలుస్తోంది.జిల్లా కలెక్టర్ జి.రవి చొరవతో సఖీ కేంద్రానికి జిల్లా కేంద్రంలో సొంత భవనానికి స్థలం,నిధులు మంజూరు అయ్యి,నిర్మాణ పనులు జరుగుతున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రవికి ధన్యవాదాలు.జిల్లా సంక్షేమ అధికారి నరేష్ పర్యవేక్షణలో సఖీ రాష్ట్రంలో నెంబర్ వన్‌గా నిలవడం హర్షణీయం.

# పార్లమెంట్‌లో చట్టం చేసి ఇక్కడ పోరాటమా?

**- టిఆర్ఎస్ పోరు దీక్షను ఎద్దేవ చేసిన మక్కాన్‌సింగ్**
**- దీక్షల పేరుతో దోపిడీ చేస్తున్న ఎమ్మెల్యే - ప్రజలు అంతా గమనిస్తున్నారు**
**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త** పార్లమెంట్‌లో భాజాపా చేసిన చట్టాలకు మద్ధతు ప్రకటించి చప్పట్లు కొట్టి ఇప్పుడు ఇక్కడ పోరాటాలు, దీక్షలు చేయడం ఏమిటని కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అవహేళన చేస్తూ మాట్లాడారు. సోమవారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేసిన సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం పోరు దీక్ష చేయడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. మంగళవారం ఆయన గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన టిఆర్ఎస్-బిఆర్ఎస్ నాయకులు చేసిన పోరాటానికి ఒక అర్థం ఉండాలని అన్నారు. 2015వ సంవత్సరంలో బిజెపి పార్లమెంట్‌లో చేసిన ఎంఎండిఆర్ చట్టానికి పూర్తిగా మద్ధతు ప్రకటించి చప్పట్లు కొట్టిన టిఆర్ఎస్ నాయకులకు మళ్లి అదే చట్టం ప్రకారం సింగరేణి బొగ్గు గనులను బహిరంగ వేలం వేస్తే ప్రైవేటీకరణ చేయవద్దని ఒక ఎమ్మెల్యే స్థానంలో ఉన్న కోరుకంటి చందర్ ఎలా పోరాటం చేస్తారని ఆయన ప్రశ్నించారు. 2015లో దేశంలోని బొగ్గు గనుల ప్రైవేటీకరణ చేసిన బిల్లును ప్రస్తుతం టిఆర్ఎస్ అనుబంధ టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలిగా ఉన్న కల్వకుంట్ల కవిత ఆ రోజు పార్లమెంట్‌లో ఉన్నారని రాజ్‌ఠాకూర్ గుర్తు చేశారు. పార్లమెంట్‌లో ఆ బిల్లు ఆమోదం చేసిన సమయంలో టిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ సభ్యులుగా కవితతోపాటు ఆ పార్టీ తరుపున బాల్క సుమన్, బోయినపల్లి వినోద్ కుమార్ లాంటి హేమాహేమీలు ఉన్న సంగతి ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు తెలియదు కావచ్చు ఆయన ఎమ్మెలే దీక్షలను అవహేళన చేశారు. అయినా ఎమ్మెల్యే ఇలాంటి దీక్షలు చేసినప్పుడు ఏదో ఒక ప్రయోజనం పొందడం అలవాటు అయిపోయిందని కోరుకంటి చందర్ అవినీతిని ప్రస్తావించారు. మల్యాలపల్లి గ్ర ఆమంలో బూడిద బాదపై పాదయాత్ర దీక్షను చేసి బూడిద టెండర్ దొబ్బాడని, ఇలా ప్రజా సమస్యలు పరిష్కారం చేయాల్సిన ఎమ్మెల్యే పరిసర పరిశ్రమలలో బినామీ పేర్లతో కాంట్రాక్టులు పొంది ప్రజలకు మరింత అన్యాయం చేస్తున్నారని ఆయన తీవ్ర అభియోగాలు చేశారు. సింగరేణి ఓసిపి 5ను లోపాయికారి ఒప్పందాలు చేసుకొని దగ్గరుండి ఓసిపి 5ను ప్రారంభించింది ఎమ్మెల్యే చందర్ కాగా అని రాజ్‌ఠాకూర్ ప్రశ్నించారు. ఓసిపి 5 ప్రారంభం చేయడాన్ని వ్యతిరేకిస్తూ గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అయిదు రోజుల పాటు నిరసనలు తెలియజేస్తూ నిరాహార దీక్ష చేసింది మేము కాదా అని ఆయన గుర్తు చేశారు.

**జనవరి 3న భారీ ధర్నా...:** సింగరేణి కాలరీస్ సంస్థను ప్రైవేట్ పరం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలను భగ్నం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా చేయడానికి నిర్వహించినట్లు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో జరిగే ఈ ధర్నా కార్యక్రమంలో సింగరేణి కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని కార్మిక నిరసనలు తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు గాదం విజయానంద్, ముస్తాఫా, కాల్వ లింగస్వామి, మాదరబోయిన రవి కుమార్, తాళ్లపల్లి యుగేంధర్, గట్ల రమేష్, హరి ప్రసాద్ తదితరులున్నారు.

# జోగాపూర్‌లో మహిళ దారుణ హత్య

**- భూ వివాదాలే కారణమా - విచారణ చేపట్టిన పోలీసులు**

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో గొల్లపల్లి లింగవ్వ(48) అనే మహిళ దారుణ హత్యకు గురైంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. లింగవ్వ తన పాత ఇంటి సమీపంలో కుమారుడు ఉండగా కొడుకు కోసం సోమవారం రాత్రి లింగవ్వ అక్కడికి వెళ్లగా తిరిగి రాలేదు. మంగళవారం ఉదయం భర్త శంకరయ్య వెతకగా ఇంటి సమీపంలో లింగవ్వ పడిపోయి ఉంది. పక్కనే రక్తం మరకలు, బండరాయి ఉండడంతో హత్య జరిగినట్లు పోలీసులు గుర్తించారు. లింగవ్వ కుటుంబానికి గ్రామంలో మరో కుటుంబంతో భూ వివాదాలు ఉన్నట్లు తెలిసింది. భూ వివాదంతోనే మా తల్లి హత్యకు గురైనట్లు కుమారుడు మధు సాగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. చందుర్తి సీఐ కిరణ్ కుమార్, వేములవాడ



పట్టణ సీఐ వెంకటేష్ సంఘటన స్థలానికి చేరుకొని లింగవ్వ మృతిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. శవాన్ని పోస్టుమార్టం తరలించారు.

# తంగళపల్లిలో విజయోత్సవ ర్యాలీ

**- మండల ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటా... - సెస్ చైర్మన్ చిక్కాల రామారావు**

**- బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరించారు..**

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండల కేంద్రంలో సెస్ ఎన్నికల్లో ఘన విజయం సాధించడం పట్ల విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. సెస్ చైర్మన్‌గా ఎన్నికైన చిక్కాల రామారావు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి గ్రామంలో విజయోత్సవ ర్యాలీ తీశారు. ఈ విజయోత్సవ ర్యాలీలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చిక్కాల రామారావు మాట్లాడుతూ సెస్ డైరెక్టర్‌గా గెలిపించిన మండల ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. మంత్రి కేటిఆర్ ఆశీర్వాదంతో సెస్ చైర్మన్‌గా ఎన్నికయ్యానని తెలిపారు. 30 గ్రామాలను సందరి ్శంచి ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీని ప్రజలు మరోసారి ఆదరించారని అన్నారు. ఈ విజయోత్సవ ర్యాలీలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చీటి నరసింగరావ్, ఎంపీపీ పడగల మానస రాజు, జడ్పిటిసి భర్త లింగారెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, కోడూరు భాస్కర్, జిల్లా సర్పం చుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వేణుగోపాలరావు, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ రమణారెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ మిరాల భాస్కర్ యాదవ్, ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పెద్దూరి తిరుపతి, టిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు, టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు అవధూత మహేం దర్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా సహకార సంఘం ఓట్ల లెక్కింపు

**- అధికార దాహంతో బిఆర్ఎస్ అడ్డదారులు తొక్కుతోంది - కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముడికె చంద్రశేఖర్**



**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా సహకార సంఘం ఓట్ల లెక్కింపు జరిగాయని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముడికె చంద్రశేఖర్ అన్నారు. మంగ ళవారం ఆయన మాట్లాడుతూ అధికార దాహం తో బిఆర్ఎస్ పార్టీ అడ్డదారులు తొక్కుతోందని ఆరోపించారు. మద్యం, డబ్బు పంచి బిఆర్ఎస్ నాయకులు గెలిచామని సంబరాలు చేసుకుంటున్నారని ఇక్కడ బిఆర్ఎస్ నాయకులు గెలవ లేదని, మద్యం, డబ్బు మాత్రమే గెలిచాయ న్నారు. అధికారులు సైతం నాయకులకు బానిసలుగా పనిచేస్తున్నారని విమర్శించారు. ప్రజలు సైతం గతాన్ని మరిచి, భవిష్యత్తు గురిం చి ఆలోచించకుండా డబ్బుకు, మద్యానికి అమ్ము డు పోయి ఓట్లు వేస్తున్నారని, భవిష్యత్ తరాలు మనల్ని చూసి నవ్వే విధంగా, బాధపడే విధంగా పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. బిజెపి, బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక రాజకీయ విలువలు తగ్గి, వ్యాపార రాజకీయం మొదలై ందని ఆవేదన వ్యక్తం చేశారు. పూటకో పార్టీ మారే రాజకీయ నాయకులను ప్రజలు రాజకీయంగా అంతం చేయాలన్నారు. ఉచితాల వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని, వారికి ఉపాధి కల్పించాలని, ఉచిత పథకాలు మాకు వద్దు అని ప్రజలు అన ్నప్పుడే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు.

# సంచలన విజయంతో సందుపట్ల సందిసందిలో విజయోత్సవ ర్యాలీ



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** సెస్ ఎన్నికలలో భారీ మెజార్టీతో సంచలన విజయం సాధించిన సందుపట్ల అంజిరెడ్డి విజయోత్సవ ర్యాలీని పట్టణంలోని సంది సందిలో బ్యాండ్ బాజాతో డీజే చప్పుళ్ళతో టపాకాయల మోతతో కార్యకర్తల ఆనం దకేళి మధ్య ర్యాలీ నిర్వహించారు. ఓపెన్ టాప్ జీపులో అక్కరాజు శ్రీని వాస్ రథసారథిగా కల్వకుంట్ల గోపాల్‌రావు సమక్షంలో జడ్పీటీసీ గుండం నర్స య్య, పార్టీ మండల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, సర్పంచ్ గాండ్ల సుమతి, ఉపసర్పంచ్ వేముల రవీందర్‌గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు సర్వర్ పాషా, పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నర్సి ంహారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు శాదుల్ పాషాతో పాటు పలువురు నాయకులు అంజిరెడ్డికి వాహనంలోకి స్వాగతం పలుకగా ర్యాలీలో ఆద్యంతం అంజిరెడ్డి విక ్టరీ సింబల్ చూపిస్తూ ప్రజలకు అభివాదం చేస్తూ మధ్య మధ్యలో వాహనం దిగి ఓటర్లను ప్రత్యక్షంగా కలుస్తూ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. ఇక తమ అభ్యర్థి గెలుపు కోసం పన్నెండు రోజులు అహర్నిశలు కష్టపడి పనిచేసిన కార్యకర్తల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. పట్టణమంతా కుంకుమ, గులాల రంగులతో గులాబీ మయమై ్పోయింది. బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుల ప్రజాప్రతినిధులు చిన్నపాటి స్టెప్పులు అందరినీ అలరించాయి. ఈ ర్యాలీలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మంత్రి కేటిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ మాట్లాడుతూ సెస్ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఐదు సీట్లు గెలిచినప్పటికీ కేటిఆర్ అధికార మదంతో అధికారులను తన చెప్పు చేతల్లో పెట్టుకుని బిజెపి అభ్యర్థులు గెలిచినప్పటికీ ప్రకటించకుండా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారన్నారు. రీకౌంటింగ్ పేరుమీద చెల్లని ఓట్లను చెల్లించి, అధికార పార్టీ అభ్యర్థుల గెలుపు విషయంలో బిజెపి ఏజెంట్లను పాత్రికేయ మిత్రులను అభ్యర్థులను బెదిరించి, కౌంటింగ్ హాల్ నుండి బయటకు పంపి కరెంటును తీసివేసి అడ్డదారుల్లో గెలవడం కోసం వారు చేస్తున్నటువంటి అవినీతిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. దీన్ని నిరసిస్తూ అన్ని మండల కేంద్రాల్లో కేటిఆర్ దిష్టిబొమ్మలను దహనం చేసినట్లు తెలిపారు. అరాచక ప్రభుత్వ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని అన్నారు.

## రాజన్న హుండీ ఆదాయం 94 లక్షల 60 వేలు



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారికి భక్తులు సమర్పించిన వివిధ కానుకల ద్వారా 94 లక్షల 60 వేలు ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో కృష్ణప్రసాద్ తెలిపారు. గత ఐదు రోజులుగా భక్తులు స్వామివారికి సమర్పించిన వివిధ కానుకల హుండీలను మంగళవారం లెక్కింపు నిర్వహించారు. ఈ లెక్కింపులో నగదు రూపేణా రూ.94 లక్షల 60 వేల 590లు, బంగారం 89 గ్రాముల 570 మిల్లీ గ్రాములు, వెండి 4 కిలోల 950 గ్రాములు సమకూరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో కృష్ణప్రసాద్, ఏఈవో హరికిషన్, జయకుమారి, నవీన్, బి.శ్రీనివాస్, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## బ్యాంకు సేవలపై అవగాహనా సదస్సు



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో బ్యాంకు సేవలపై మర్రిగడ్డ, జోగాపూర్ గ్రామాల్లో మంగళవారం అవగాహన సదస్సు ఏర్పా టు చేశారు. విద్యార్థులకు జాన్ దాన్ ఖాతాలపై కళాబృందంచే అవగాహన కల్పించారు. బ్యాంకు మేనేజర్ భానుమూర్తి బ్యాంకు యొక్క సేవలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, వాహన రుణాలు, గృహ నిర్మాణ రుణాలు, పంట రుణాలు, వ్యాపార రుణాలపై అవగాహన కల్పించారు. బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఈత చెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి గాయాలు



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన జవ్వాజి రామస్వామిగౌడ్(50) అనే గీతా కార్మికుడు ప్రమాదవశాత్తూ ఈత చెట్టుపై నుండి పడి గాయాలపాలయ్యాడు. రామస్వామి కల్లు గీసేందుకు ఈత చెట్టు ఎక్కగా మోకు జారడంతో కింద పడడంతో నడుము, కాళ్ళకు గాయాలయ్యాయి. గాయపడ్డ రామస్వామిని వేములవాడ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు. గాయపడ్డ గీత కార్మికున్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచి లింగంపలిల సత్తయ్య ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## నేడు కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రుద్రంగి, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ 137వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం నిర్వహించనున్నట్లు డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏఐసిసి నేత సోనియాగాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో, మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పట్టణ, మండల అధ్యక్షులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొని విజయంతం చేయాలనికోరారు.

## బద్దిపోచమ్మ ఆలయానికి బోనం ఎత్తిన భక్తులు



**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి అనుబంధ ఆలయం బద్దిపోచమ్మ ఆలయంలో అమ్మవారికి భక్తులు బోనమెత్తారు. ఉదయం నుండే భక్తులు నెత్తిమీద బోనాలతో డప్పుచప్పుళ్ల, మేళతాళాల మధ్య ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనం మొక్కు సమర్పించేందుకు గంటలతరబడి క్యూలైన్లలో బారులు తీరారు. భక్తులు అమ్మవారికి బోనం మొక్కుతో పాటు కల్లుసాక సమర్పించారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణంలో రద్దీ నెలకొంది.

## సెస్ చైర్మన్‌ను డైరెక్టర్‌ను అభినందించిన కేజీఆర్

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** సెస్ ఎన్నికల్లో బరిలో నిలిచి గెలిచి ఏకగ్రీవంగా సెస్ చైర్మన్‌గా ఎన్నికైన చిక్కాల రామారావును ముస్తాబాద్ మండల సెస్ డైరెక్టర్‌గా గెలిచిన సందుపట్ల అంజిరెడ్డిని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల గోపాల్‌రావు శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సెస్ ఎన్నికల్లో గెలిచిన ప్రతి డైరెక్టర్‌కు అభినందనలు తెలుపుతూ వారి గెలుపుకు కృషిచేసిన పార్టీ కుటుంబ సభ్యులకు ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.



# పెరుగుతున్న సైబర్ నేరాలు

## తగ్గిన రోడ్డు ప్రమాదాలు,మహిళలపై వేధింపులు

### 2022 క్రైమ్ నివేదికను విడుదల చేసిన సిపి సత్యనారాయణ

*కరీంనగర్ క్రైం,ప్రభాతవార్త:*



డబ్బు కోసం బావమరిదిని స్కెచ్ వేసి హతమార్చిన బావ,భర్తతో కలిసి తల్లిని హతమార్చిన కూతురు,ఆశ్రమంలో చోటు కలిపించిన స్వామీజిని హత్య చేసిన దుండగులు,యజామాని హత్య కుట్ర భగ్నం చేసి తుపాకులు స్వాధీనం చేసుకున్న ఖాకీలు,ఆన్‌లైన్ జూదం,రుణ్ యాప్‌ల విషవలయంలో చిక్కి విలవిల్లాడిపోతున్న బాధితులు,కాలగర్భంలో కలసిపోతున్న 2022 ఏడాది ఎన్నో సంచలన నేరాలకు సాక్షిగా నిలిచింది.కరీంనగర్ పోలీసు కమిషనరేట్ గతేడాదితో పోలిస్తే అన్ని విభాగాల్లో నేరాలు 14.35 శాతం తగ్గుముఖం పట్టినట్లు పోలస్ కమిషనర్ సత్యనారాయణ అన్నారు.ఈ యాడాది 3603 నేరాలు నమోదు కాగా ఇందులో స్వలాభం కోసం ఒక హత్య,దారి దోపిడిలు3,ఇళ్ల దోపిడిలు83,ఇతర దోపిడిలు 152,హత్యలు అత్యాచారాలు 32,దొమ్మిలు 23,కిడ్నాప్‌లు 40,గాయపరిచినవి 505, మోసాలు 531,నేరపూరిత మోసాలు 23 జరిగాయి. ఈ నేరాల్లో దాదాపు రూ.1,81,06,690 సొత్తు దొంగ లించబడగా రూ.84,63,663 సోత్తును స్వాధీనం చేసు కున్నమన్నారు.

**నేరాల నియంత్రణ చర్యలు:**

బ్లూకోట్స్ , పెట్రో కార్లు నిరంతర పర్యవేక్షణ,సిసి కేమెరాల ఏర్పాటు,కరుగట్టిన నేర స్తులపై పీడీ యాక్టులు అమలు,క్రైమ్ టీమ్స్ బలోపేతానికి ఆధునిక టెక్నాలజీ వినియోగం, హిస్టరీ,రౌడీ షీటర్లపై నిరంతరం నిఘా, నిబంధనలు ఉల్లంఘించిన వారిని బైండోవర్, అర్థరాత్రి రోడ్లపై ఆకారణంగా తిరిగే అనుమా నితుల నియంత్రణకు ఆపరేషన్ చబుత్ర, నేరస్తులను గుర్తించేందుకు ఫింగర్ ప్రింట్ డిజైన్,ఫేషియల్ రికగ్రైషన్‌లతో అంతరాష్ట్ర ముఠాలకు చెక్ పెట్టడం,పోలీసు కళా బృందాలతో ప్రజలకు అవగాహన పెంచడంలాంటి చర్యలు చేపట్టినట్లు సిపి తెలిపారు.

**కరీంనగర్ షీటీంకు రాష్ట్రంలో 2వ స్థానం:**

కరీనంరగ్ షీటీం పోకుల గుండెల్లో గుబులుపట్టించి రాష్ట్ర వ్యాప్తంగా 2వ స్థానంలో నిలిచింది.మహిళ,విద్యార్థుల నుండి ఫిర్యాదు అంది వెంటానే స్పందిచడమే కాకుండా వారికి భరోసా కల్పించి ప్రశంసలు పొందారు. అత్యాధునిక సాంకేతికను వినియోగిస్తు పోకిరీల ఆగడాలను కెమెరాల ద్వారా నిక్షిప్తం చేసి, ఆధారాలతో సహ పట్టుకుని శిక్షపడేలా చేసి,తిరిగి అలాంటి నేరాలకు పాల్పడకుండా నియం త్రిస్తున్నారు.ఈ యాడాదిలో 239 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.12 ఐపిసి సెక్షన్ల క్రింద కేసులు,20 పెట్టి కేసులు నమోదు చేశారు.95 మంది పోకీరీలకు కౌన్సిలింగ్ నిర్వహించారు.157 కేసులను పరిష్కరించి అతివులకు అండగా నిలిచారు.

**క్రైమ్ 2022**

గంజాయి నియంత్రణకు 22 స్థానల్లో పట్టుబడగా 59మందిపై కేసులు నమోదు చేశారు.వీరి నుండి దాదాపు 34కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.ఇసుక అక్రమ రవాణా డ్రోన్ కెమెరాల ద్వారా డంప్‌లను గుర్తించి 67 కేసులు నమోదు చేశారు.ఇందులో 26లారీలు,2టిప్పర్లు,870 ట్రాక్టర్లు,11 మహెంద్రా బోలెరా వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.తరచూ నేరాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్న 33మందిపై పీడీ యాక్టు నమోదు చేశారు.18మంది వివిధ పార్టీలకు చెందిన నక్సల్స్ సానుభూతిపరులను అరెస్టు చేసి పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.గ్యాస్ ఏజెన్సీలో పని చేసి యజామానిని హత్య కుట్రను భగ్నం చేసి 2 తుపాకులు స్వాధీనం చేసుకున్న మానకొండూరు పోలీసులు.2022లో పలు నేరాలు చేసిన 637 మంది నేరస్తులు శిక్షింపబడ్డారు.ఇందులో 7మందికి జీవితఖైదు,ఒకరికి పది సంవత్సరాలు శిక్షలు విధింపబడ్డాయి.

**మెగా జాబ్ మేళాతో 3వేల మందికి ఉద్యోగాలు:**

కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో నిరు ద్యోగులకు ఉద్యోగావకాశలు కల్పించేందుకు పోలీసులు నిర్వహించిన,జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది.70కి పైగా కంపెనీలు ఇంట ర్వ్యూలు నిర్వహించి 3వేల మందికి ఉద్యోగాలు కల్పించాయి.విద్యాభ్యాసం కొనసాగించేందుకు కూడా సమయాలు లభించే ఉద్యోగాలు కల్పించడం విశేషం.

---

## అక్రమ ప్రమోషన్లు నిలిపివేయాలి

### నల్ల బ్యాడ్జీలతో విద్యుత్ ఉద్యోగుల నిరసన

*జగిత్యాల,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా కేంద్రంలో విద్యుత్ ప్రగతి భవన్ ఆవరణలో రాష్ట్ర ఓసి,బిసి విద్యుత్ రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా ఓసి,బిసి విద్యుత్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో అక్రమ ప్రమోషన్స్ నిలిపివేయాలని నల్ల బ్యాడ్జీలతో లంచ్ అవర్ డిమానిస్ట్రేషన్‌లో విద్యుత్ ఉద్యోగులు నిరసన చేపట్టారు.ఈ కార్యక్రమం హైకోర్టు ఆదేశాల ప్రకారం డైరెక్టర్ రిక్రూట్మెంట్ వాళ్లకు మెరిట్ కం సీనియార్టీ,ఆర్ఓఆర్ ప్రకారం 2014 జూన్ 02 నుండి అన్ని క్యాడర్లకు పదోన్నతి వర్తింపజేయాలని జగిత్యాల జిల్లా విద్యుత్ సూపరిండెంట్ మరొకసారి వినతి పత్రం అందజేసిన ఉద్యోగులు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి అసోసియేషన్ అధ్యక్షులు ఎండి రహీం,కార్యదర్శి ప్రసాద్,జిల్లా ఓసి అసోసియేషన్ అధ్యక్షులు ప్రమోద్‌కుమార్,కార్యదర్శి అశోక్‌రెడ్డి,డివిజన్ బిసి కార్యదర్శి పని చంద్రశేఖర్,మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షులు సురేష్,కార్యదర్శి అనంతం జిల్లా ఓసి జగిత్యాల డివిజన్ కార్యదర్శి ప్రభాకర్ రావు,మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్ రావు,రాజమల్లు శంకర్,గంగారెడ్డి,శ్రీనివాసరెడ్డి,సత్తు కుమార్,రవి,అధిక సంఖ్యలో బిసి,ఓసి ఉద్యోగులు పాల్గొన్నారు.

---

## సుంపుటం గ్రామంలో మెగా మెడికల్ క్యాంపు

### - నీల్వాయి పోలీస్ ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్సలు

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :*



మంచిర్యాల జిల్లా నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో రామగుండం సీపీ శ్రీ చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్, మంచిర్యాల డీసీపీ అఖిల్ మహాజన్ ఐపిఎస్, ఆదేశాల మేరకు జైపూర్ ఏసీపీ నరేందర్ ఆధ్వర్యంలో చెన్నూర్ రూరల్ సీఐ విద్యాసాగర్, నీల్వాయి ఎస్ఐ నరేష్, పోలీస్ సిబ్బంది ఇటీవల నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంపు నందు 36 మందికి కంటి సమస్య ఉన్నందున ఆపరేషన్ అవసరమని డాక్టర్స్ గుర్తించడం జరిగింది. ఈ రోజు నుండి ఆపరేషన్ అవసరమన్న 36 మందికి మంచిర్యాల పట్టణంలోని చందన కంటి దవాఖాన నందు డాక్టర్ సుఖభోగి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విడతల వారిగా రోజుఇకి అయిదురుగు చొప్పున అందరికి కంటి ఆపరేషన్లు చేయడం జరుగుతుందని ఈ రోజు అయిదుగురు మహిళలను నీల్వాయి పోలీస్ వారు ఆపరేషన్ నిమిత్తం మంచిర్యాల ఆసుపత్రికి పంపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చెన్నూర్ రూరల్ సీఐ విద్యాసాగర్, నీల్వాయి ఎస్ఐ నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

---

## పురపాలక సంఘాల అభివృద్ధి పనుల ప్రణాళికలు రూపొందించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :*



జిల్లాలోని 7 మున్సిపాలిటీల పరిధిలో ఆర్థిక సంవత్సరంలో చేపట్టనున్న అభివృద్ధి పనుల ప్రణాళికలను పూర్తి స్థాయిలో రూపొందించాలని జిల్లా అధనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్ అన్నారు. మంగళవారం జిల్లా అధనపు కలెక్టర్ చాంబర్లో మున్సిపల్ కమీషనర్లు, అధికారులతో పురపాలక సంఘాల అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధనపు కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలోని మున్సిపల్ వార్డులు పరిశుభ్రంగా ఉండాలని, చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని, పూడికలను తొలగించాలని తెలిపారు, చెత్తను రోడ్డుపై వేయకుండా యజమానులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఇంటి పన్ను, వీధి దీపాలు, త్రాగునీటి సరఫరాలపై దృష్టి సారించాలని తెలిపారు. మొక్కలకు నీటిని అందించి పరిరక్షించాలని తెలిపారు. వ్యక్తిగత మరుగుదొడ్లు ఉపయోగించేలా అవగాహన కల్పించాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సంబంధించి అంచనా వ్యయంతో ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

---

## బ్యాంకు సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం సంతోషం

*ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :*



జిల్లాలోని ప్రజలకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ సేవలను అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన పంజాబ్ నేషనల్ బ్యాంకు శాఖను బ్యాంకు జోనల్ మేనేజరన మహమ్మద్ మక్బుద్ అలీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అతిపెద్ద బ్యాంకులలో ఒకటైన పంజాబ్ నేషనల్ బ్యాంకు శాఖను జిల్లా కేంద్రంలో ప్రారంభించడం సంతోషంగా ఉందని, జిల్లాలోని మారుమూల ప్రాంతాలకు సైతం బ్యాంకు సేవలను విస్తరించేందుకు చర్యలు తీసుకుని జిల్లాలోని వ్యవసాయ పారిశ్రామిక రంగాల అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. అర్హత గల ప్రతీ రైతుకు రుణ సదుపాయం కల్పించి అభివృద్ధి చెందేలా తోడ్పడాలని, స్వయం సహాయ సంఘాల సభ్యులకు రుణాలు అందించడం ద్వారా వారి అభ్యున్నతికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ హనుమంత రావు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ సర్కిల్ అధికారి వెంకట నరేష్, శాఖ మేనేజర్ శాజా మొహినోద్దీన్, మాజీ ఎంపిపి బాలేష్‌గౌడ్, పట్టణ ప్రముఖులు, జిన్నింగ్ మిల్లు యజమానులు, బ్యాంకు ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

---

## యోగా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

*ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :*



యోగా శిక్షణకు ఆర్టీసి ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ శ్రీధర్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసి బస్ స్టేషన్ ఆవరణంలో యోగా శిక్షకుడు దొడ్డజి ఆర్టీసి కార్మికులకు యోగ నేర్పించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ పతంజలి ఆధ్వర్యంలో ఆర్టీసి కార్మికులకు ఉచితంగా యోగా శిక్షణను అందిస్తుందని తెలిపారు. ఈ శిక్షణ మూడు రోజుల పాటు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రస్తుత కాలంలో మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే యోగా తప్పక చేయాలని పేర్కొన్నారు.

# ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను పరిశీలించిన పీఓ

ఉట్నూర్, ప్రభాతవార్త:

ఏకలావ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రారంభోత్స వానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఐటీడీఏ పీఓ కె. వరుణ్‌రెడ్డి తెలిపారు. కాగజ్‌నగర్‌లోని ఏక లవ్య మోడల్ రెసిడె న్షియల్ పాఠశాలను మంగళవారం అధికారు లతో కలిసి ఆయన పరిశీలించారు. వసతి గృహం, తరగతి గదు లు, పెయింటింగ్, కాంపౌండ్ వాల్ తదితర నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా పీఓ మాట్లాడుతూ భారత రాష్ట్రపతి ముర్ము ఈనెల 28న భద్రచాలం నుంచి వర్చువల్‌గా ఆన్‌లైన్‌లో ప్రారంభిస్తారని, ఈ నేపథ్యంలో ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించా మన్నారు .అనంతరం ఆసిఫాబా ద్‌లోని క్రీడా పాఠశాలను పీఓ సందరి ్శంచారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాలలో రాణిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీఓ గంగాధర్, డీఈ నిరంజన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# సొసైటీని అభివృద్ధి పరుస్తా

ఆదిలాబాద్‌టౌన్, ప్రభాతవార్త:

వ్యవసాయ సొసైటీని అభివృద్ధి పర్చేందుకు ముందుకు సాగుతామని సొసైటీ చైర్మన్ ముడుపు దామోదర్‌రెడ్డి అన్నారు. వ్యవసాయ సొసైటీ పురపాలక సంఘ సమావేశాన్ని మండలంలోని సుంకిడి గ్రామంలో గల వ్యవసాయ సొసైటీ మార్కెట్‌లో మంగళవారం నిర్వహించారు. ఈసమావేశంలో పురపాలక సంఘాన్ని అభివృద్ధి పర్చడం గురించి అలాగే రైతులకు అన్ని విధాల సహాయపడే విధంగా చూసుకుంటూ సొసైటీలో అన్ని విధాల విత్తనాలు ఎరువులు దొరికే విధంగా చూస్తామని రికవరీ చేస్తూ అవసరం ఉన్న వాళ్లకు లోన్లు అందజేసి రైతుల అభివృద్ధికి కృషి చేస్తామని సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో దామోదర్‌రెడ్డి, వైస్ చైర్మన్ నల్ల పద్మాకర్‌రెడ్డి, సీఈఓ శ్రీనివాస్, డైరెక్టర్లు గంగయ్య, జలందర్, సుధాకర్, మణిరం, ఆశమ్మ, లక్ష్మీ, ప్రతాప్ సొసైటీ, సిబ్బంది గంగయ్య, సాగర్, సత్యనారాయణ, భరత్ పాల్గొన్నారు.



ఆదిలాబాద్ వార్త

## నాయక్‌పోడ్ సంఘ అభివృద్ధికి కృషి

### -సంఘం జిల్లా అధ్యక్షులు సంగేపు ఈశ్వర్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఆదివాసీ నాయక పోడు సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆదివాసీ నాయకపోడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సంగేపు ఈశ్వర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆదివాసీ నాయక పోడు సంఘ కులస్తుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకపోడు కులస్తులు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలన్నారు. చదువుతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమని ప్రతి ఒక్కరూ వారి పిల్లల్ని ఉన్నత విద్యను చదివించాలన్నారు. కులస్తులందరూ ఐక్యమత్యంగా ఉండి సంఘ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈసమావేశంలో సంఘంలోని పలు సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో నాయక సంఘం నాయకులు పిట్ల రాజేశ్, శ్రీనివాస్, అశోక్, కిష్టన్న, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల అభివృద్ధి బీఆర్‌ఎస్‌తో సాధ్యం

### - ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



టీఆర్‌ఎస్ పార్టీ బీఆర్‌ఎస్‌గా మారినప్పటికీ ఒక్క టీ స్థానంలో బీ మాత్రమే మారిందని పార్టీ గుర్తు కారు.. కలరు గులాబీ, పార్టీ సిద్ధాంతాలు అంతా సేమ్ టు సేమేనని ఆదిలాబాద్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జోగురామన్న అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసదంర్భంగా ఆదిలాబాద్ నియోజక వర్గ పరిధిలోని 128 మంది షాదీముబారక్ లబ్దిదారులకు 68 మంది కల్యాణలక్ష్మీ లబ్దిదారులకు ఆర్డీఓ రమేశ్ రాథోడ్, పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ వనజరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు అజయ్, పలువురు కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీటీసీ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



కష్టపడి పండించి పత్తి ఎరుకొని ఇంటి దగ్గర ఉంచుకొని మద్దతు ధర వచ్చి ప్పుడు సంతోషంగా అమ్ము దామని ఉంచు కున్న రైతు సంతోషం కాస్త బాధల్లో పడిపోయింది. తలమడుగు మండలంలోని పల్లి(కె) గ్రామానికి చెందిన రాజిరెడ్డి అనే రైతుకు చెందిన పత్తి పంట సోమవారం రాత్రి షార్ట్ సర్క్యూట్ వల్ల 30 క్వింటాళ్ల వరకు పత్తి కాలి పోవడంతో ఆ రైతు దాదాపు మూడు లక్షల రూపాయల వరకు నష్టపోయినట్లు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. 400 క్వింటాలు పత్తిని నిల్వ ఉంచగా మొత్తం పోయే లోపే ఫైర్ ఇంజన్‌కి సమా చారం అందించగా గ్రామస్తులు నీళ్లు పోసి మంటలు ఆర బెట్టారు. 30 క్వింటాలు బూడిదైన దానికి బాధపడాలో ఆ30 క్వింటా లతో మగితా 350 క్వింటాల్ ఉన్నందున సంతోషపడాలో పాపం ఎటు చూసిన రైతు మాత్రం నష్టపోవడం జరిగింది. మంగళవారం రైతు కుటుంబాన్ని స్థానిక జడ్పీ టీసీ గోక గణేష్‌రెఎడ్డి పరామర్శించారు. ఆయనతో పాటు మాజీ జడ్పీటీసీ బాబన్న, ప్రకాష్ రావు, లింగారెడ్డి, బాబు ఖాన్, గంగన్న పాల్గొన్నారు.

## ఆదివాసీ రైతుల గోసను పట్టించుకోని ప్రభుత్వాలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

తలమడుగు మండలంలోని పల్లి(బి) గ్రామ పంచాయతీ పరిధిలో ఆదివాసీ జంగుగూడలో ఏఐకేఎస్ గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏఐకేఎస్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి



చిల్క దేవిదాస్ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీ రైతుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. దాదాపు ఆదివాసీ ప్రజలు జంగుగూడలో 30 సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్నారన్నారు. కానీ వారికి కనీస సౌకర్యాలు రోడ్లు, మంచినీరు, సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వడంలో ప్రభుత్వాలు వైఫలం చెందాయన్నారు. అనంతరం శాఖ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మెస్రం భాస్కర్, మడావి గణేష్, రైతు సంఘం నాయకులు మెస్రం భీంరావు, నగేష్, అశోక్, ప్రియాంక, బాగుబాయ్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### - టియుడబ్ల్యూజె (ఐజెయు) కార్యవర్గ సభ్యులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నేడు బుధవారం రోజు నిర్వహించబోయే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టియూడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండూరి రవీంధర్, వెంకగారి భూమయ్యలు కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, అదేవిధంగా జర్నలిస్టులకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు, ఇంటి స్థలాలను మంజూరు చేయాలని కలెక్టరేట్ కార్యాలయం ముందు సంఘం తరపున ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా పోరెడ్డి శ్రీనివాస్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ ఆదిలాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా బజార్‌హత్నూర్ మండల వైస్ ఎంపీపీ పోరెడ్డి శ్రీనివాస్‌ను బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ నియమించారు. ఈ మేరకు జిల్లా పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందించి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కార్యవర్గంలో చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బత్తిని సుధాకర్, కార్యదర్శి బలిరాం, కిసాన్ మోర్చా అధ్యక్షులు చట్ల వినీల్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు నిరాడి లింగన్న, గిరిజన మోర్చా అధ్యక్షులు మడావి ప్రకాస్, నాయకులు చందులు పాల్గొన్నారు.

## ధర్నాలో పాల్గొన్న మండల బీజేపీ నాయకులు

నేరడిగొండ, ప్రభాతవార్త:



తక్షణమే రైతు రుణమాఫీ చేయాలని, ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని రాష్ట్ర బీజేపీ పిలుపు మే రకు మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహి ంచారు. అనంతరంకలెక్టర్ కారాలయం ఎదుట చేపట్టిన ధర్నాలో నేర డిగొండ బీజేపీ నాయకులు పాల్గొ న్నా రు.

## ఆసిఫాబాద్ ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

కుమ్రం భీం ఆసిఫాబాద్ మండల ప్రెస్‌క్లబ్ నూతన కమిటిని ఆ కమిటి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు కార్యవర్గంను ఎంపిక చేశారు. గౌరవ అధ్యక్షుడుగా దీకొండ సతీష్, ముఖ్య సలహాదారులుగా గిరీస్‌కుమార్, బాబుగౌడ్, రావుల శంకర్, వేణుగోపాల్,బాల శ్రీనివాస్, అబ్దుల్ రెహమాన్, మహేష్, సలమాదారులుగా సదానందం, రమేష్, హనుమయ్య, అధ్యక్షుడుగా చిన్న సురేష్, ప్రధాన కార్యదర్శిగా అడ్లూరి కృష్ణం రాజు, కోశాధికారిగా కలకుంట్ల శ్రీధర్, ఉపాధ్యాక్షులుగా ప్రకాష్‌గౌడ్, మసాడే సంతోష్, వారణాసి శ్రీనివాస రావు, దేవునూరి, ఆర్గనేజింగ్ సెక్రటరీలుగా చీల నితేష్, సురేష్‌చారి, మేకల శ్రీనివాస్, తిరుపతి చారి, సంయుక్త కార్యదర్శులుగా జానకిరామ్, సొలంకి రమేష్, రాజ్‌కుమార్, అబ్దుల్ గఫార్, సహాయ కార్యదర్శులుగా వెంకట్‌గౌడ్, రవి, అడప సతీష్, భాస్కర్‌చారి, కార్యవర్గ సభ్యులుగా కుమార్, రాందాస్, సయ్యద్ సోల్జర్, రాధాకృష్ణచారి, హన్నన్, శ్రీకాంత్, కిరణ్, మీర్జా సలీం బేగ్‌లు ఏకగ్రీవంగా ఎంపికైనట్లు తెలిపారు. నూతనంగా ఎంపికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఆసిఫాబాద్ మండలంలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా కృషిచేస్తామని హామీ ఇచ్చారు.



## వైభవంగా అయ్యప్ప మహాపడిపూజ

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

జిల్లా కేంద్రంలోని పెద్దవాగు సమీపంలో వెలసిన అయ్యప్ప ఆలయంలో ఆలయ సేవా సమితి ఆధ్వర్యంలో మండల మహాపడిపూజను వైభవంగా నిర్వహించారు. మంగళవారం అయ్యప్ప మండల పడిపూజను పురస్కరించుకొని ఆలయంలో అర్చకుడు నాగేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అదే విధంగా ఉదయం స్వాములు పట్టణంలోని పలు వీధుల గుండా గణేష్, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప చిత్రపటాలతో నగర సంకీర్తన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో జడ్పి ఛైర్మన్ కోవలక్ష్మి, నాగేశ్వర్‌రావుతో ఆపటు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. రాత్రి ఆలయంలో నిర్వహించిన మహాపడిపూజలో స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యమ్రకంలో ఆసిఫాబాద్ మండలంతో పాటు చుట్టూ ఉన్న వాంకిడి, రెబ్బెన కాగజ్‌నగర్ నుండి స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దీంతో ఆలయం ఆవరణ అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది.



## వేటగాళ్లు విద్యుత్ తీగలు అమర్చితే కఠిన చర్యలు

### ... సీఐ శ్రీనివాస్

**వాంకిడి,ప్రభాతవార్త:**

వన్యప్రాణుల కోసం వేటగాళ్లు విద్యుత్ తీగలు అమర్చితే కఠిన చర్యలు తీసుకుంటామని వాంకిడి సిఐ శ్రీనివాస్ అన్నారు. అధికారుల నుండి అనుమతి లేకుండా దొంగతనంగా విద్యుత్ తీగలు అమర్చడం వలన అవి ప్రమాదాలకు దారితీస్తున్నాయని అనుమతులు లేకుండా విద్యుత్ వినియోగించి తమ దృష్టికి వస్తే అలాంటి వారిపై నాన్ బెయిలబుల్ కేసులు, పీడియాక్టు నమోదు చేస్తామని అన్నారు. కావున ఎవరు కూడా అనుమతులు లేకుండా విద్యుత్ తీగలు అమర్చకూడదని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం నార్లాపూర్ గ్రామ శివారు వద్ద వాంకిడి ఎస్ఐ డోలకాసి సాగర్ వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో నార్లాపూర్‌కి చెందిన వడుగురే, బాబాజి అడవి జంతువులను వేటాడడానికి విద్యుత్ తీగలతో వెళ్తుండగా అతన్ని పట్టుకొని అతని వద్ద దొరికిన విద్యుత్ వైర్లు సీజ్ చేసి అట్టి వేటగాడిని అందులోకి తీసుకుని అతనిపై కేసుస నమోదు చేయడం జరిగిందన్నారు. అలాగే గతంలో నేరాలు చేసిన వారిని కూడా పిలిపించి వారిని బైండోవర్ కోసం తహసీల్దార్ కార్యాలయానికి తరలించడం జరిగిందన్నారు. ఇట్టి కార్యక్రమంలో వాంకిడి సీఐ శ్రీనివాస్, ఎస్ఐ సాగర్, కానిస్టేబుల్ ధనరాజ్, హోంగార్డ్ బలరామ్ పాల్గొన్నారు.



## ముగిసిన సద్గురు పూలాజిబాబా సమాధి మహోత్సవం

**జైనూర్,ప్రభాతవార్త:**

మూడు రోజులుగా కొనసాగుతున్న సద్గురు పూలాజీబాబా సమాధి మహోత్సవం మంగళవారంతో ముగిసింది. ఈ సమాధి మహోత్సవానికి జిల్లా నుండే కాకుండా సమీపం రాష్ట్రాల నుండి భక్తులు తండోప తండాలుగా తరలి వచ్చారు. మూడో రోజు సమాధి మహోత్సవం ధ్యాన ధరణతో ప్రారంభం కాగా ముగింపు కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డీఎన్జివో అధ్యక్షుడు అజ్మీరా శ్యాంనాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సద్గురు పూలాజీబాబా సేవలు మరువలేనివన్నారు. ఆ మహానీయుడి హితబోధనలు ఆచరిస్తు జీవితాన్ని ఆధ్యాత్మికం వైపు మలుచుకోవాలన్నారు. సిద్ధేశ్వర ట్రస్టు అధ్యక్షుడు ఇంగ్లె కేశవ్ మాట్లాడుతూ సద్గురు పూలాజీబాబా పేరు మీద గుడి నిర్మాణం చేపట్టనున్నామని, అతి త్వరలో పనులు ప్రారంభించి వచ్చే ఏడాదిలోపు పూర్తి చేస్తామన్నారు. సమాధి మహోత్సవంలో భాగంగా పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు, ధాన్య ధరణ నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ట్రస్టు సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రితేష్ రాథోడ్, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కోట్నాక విజయ్, ట్రస్టు సభ్యులు, భక్తులు ఉన్నారు.



## ఆర్యవైశ్య సంఘం జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ

**కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :** కాగజ్‌నగర్ పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో మంగళవారం వాసవి సేవాదల్ ఆధ్వర్యంలో వైశ్యసంఘం జిల్లా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుమ్రం భీం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గుల్బం చక్రపాణి పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాలెం మురళి, మైలారం మురళి, కొలిపాక రాజన్న, రాచకొండ గిరీష్, పులూల్లరు మధుకర్, గర్రెపల్లి గోపాల్, కంభంపాటి సతీష్, రాచకొండ కిరణ్, బోనగిరి సందీప్, గణపురం రమేష్, తోట వినోద్, బి. రాజేంద్రప్రసాద్, చిలువేరు గంగాధర్, బండ భవాని, యాంసాని నీలిమ, తదితరులు పాల్గొన్నారు.



కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## వాంకిడి నూతన ఎస్ఐకి సన్మానం

**వాంకిడి,ప్రభాతవార్త :**

వాంకిడి మండలానికి ఇటీవల బదిలీపై వచ్చి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన డోలకాసి సాగర్‌ని బీసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు లోబడే లహు కుమార్, విద్యార్థి సంఘం నాయకులు శాలువాతో గనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లోబడే తిరుపతి, ఉమేష్,ఇ.తిరుపతి, ప్రణిత్, రమేష్, విలాస్, శంకర్, సాయి,సుభాష్, రాజేశ్వర్, పాల్గొన్నారు.



## ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల విరసత్ చేయుటకు పెసా మొబాలెజర్లకు సహకరించడం

### ... ఎంపిపి పెందోర్ మోతిరాం

**కెరమెరి,ప్రభాతవార్త :**

ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల విరసత్ చేయుటకు పీసా ముబాలెజర్లకు సహకరించాలని ఎంపిపి పెందూర్ అన్నారు. మంగళవారం ఝరి గ్రామ



పంచాయతీ కెరమెరి మండలంలోని పెస గ్రామ సభ నిర్వహించారు. గత కొన్ని రోజులుగా జరుగుతున్న అటవీ హక్కు పట్టాదారులు అని వార్ధ్య కారణాల వలన మరణించి ఉన్నందుకు వారి వారసులకు విరాసత్ చేయుటకు సువర్ణ అవకాశం అని, అదే విధంగా వివిధ గ్రామ పంచాయతీలో ఉన్న పెస మొబైలైజర్ నిబద్ధతతో పనిచేయస్తున్నారని, వారి సేవలను గుర్తించి గ్రామ వాసులు వారికి సహకరించాలని అన్నారు. ఐటిడిఏ పీఓ అటవీ భూమి వారాసత్ చేయడానికి అవకాశం కల్పించినందుకు వారికి ఎంపిపి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంపై రెవెన్యూ సిబ్బందితో పాటు పెసా కమిటి మండల అధ్యక్షులు మడావి భరత్ భూషన్ ప్రత్యేకంగా శ్రద్ధ చూపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు కుమ్రం నాణేశ్వర్, ఝరి గ్రామ పంచాయతీ సెక్రటరి వాజీద్, పెసా ముబాలైజర్ మెస్రం మాణిక్‌రావు, గ్రామస్థులు, పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు స్వెటర్లు పంపిణీ

**ఏటూర్‌నాగారం, డిసెంబర్ 27,ప్రభాతవార్త:**

ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ నుంచి చలికాల దృష్ట్యా ఆశ్రమ విద్యార్థినీ, విద్యార్థులకు సరఫరా అయినటువంటి స్వెటర్లను గిరిజన సంక్షేమ పాఠశాలలు మరియు మరియు వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు మంగళవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అంకిత్ (ఐఏఎస్) ఆదేశాల మేరకు ములుగు జిల్లాకు 6183 స్వెటర్లను పంపిణీ చేయడం జరిగిందని ఏటూర్‌నాగారం ఏసీఎంఓ మరియు పీఎంఆర్‌సీ ఒక ప్రకటనలో పేర్కొనడం జరిగింది. ఇట్టి స్వెటర్లనుతక్షణమేఏ పంపిణీ చేయాలని ఏసీఎంఓ కోడి రవీంధర్, జీసీడీవో సుగుణ, హాస్టల్ వార్డెన్‌లు మరియు పాఠ శాలల ప్రధా నోపా ధ్యాయులకు మంగళవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోడౌన్ ఇంచార్జి మైనర్‌బాబు, నాగేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## పుణ్యదంతుల వర్ధంతికి హాజరు కావాలని ప్రముఖులకు ఆహ్వానం

జైనూర్,ప్రభాతవార్త:

ఆదివాసుల జీవితాల్లో వెలుగు నింపిన పుణ్య దంపతులు ప్రొఫేసర్ హైమాన్ డార్ఫ్ దంపతుల వర్ధంతి కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా కోరుతూ పద్మశ్రీ కనక రాజు, మార్లవాయి హైమాన్‌డార్ఫ్ యువజన సంఘం నాయకులు ప్రముఖులకు ఆహ్వాన పత్రం అందజేశారు. మంగళవారం హైదరాబాద్‌కు వెళ్లి అక్కడ ఐటిశాఖ మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. డార్ఫ్ దంపతుల వర్ధంతికి హాజరు కావాలని కోరారు. పుణ్య దంపతుల నివేదికానుసారంగా ఆదివాసులకు హక్కులు కల్పించి అభివృద్ధికి పాటుపడాలని కోరారు. డార్ఫ్‌రాసిన పుస్కఆన్ని బహుకరించారు. వర్ధంతికి సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం ట్రైబర్ కమిషనర్ ఇష్టినా బోంగ్టు, శిశు సంక్షేమ శాఖ కమిషనర్ దివ్యదేవరాజన్; ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దంటె విఠల్, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్, ఆదిలాబాద్ జిల్లా జడ్పి చైర్మన్ రాథోడ్ జనార్ధన్‌లకు ఆహ్వాన పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు, రాష్ట్ర హజ్‌కమిటి సభ్యుడు ఇంతియాజ్‌లాల, సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేష్, హైమాన్‌డార్ఫ్ వర్ధంతి నిర్వహాక కమిటి సభ్యులు, కనక కొద్దు, కనక భుజంగ్‌రావు, తదితరులు ఉన్నారు.



## వేటగాళ్లు విద్యుత్ తీగలు అమర్చితే కఠిన చర్యలు తప్పవు

కెరమెరి,ప్రభాతవార్త:

వన్యప్రాణుల కోసం వేటగాళ్లు విద్యుత్ తీగలు అమర్చితే కఠిన చర్యలు తీసుకుంటామని వాంకిడి సిఐ శ్రీనివాస్ అన్నారు. అధికారుల నుండి అనుమతి లేకుండా దొంగతనంగా విద్యుత్ తీగలు అమర్చడం వలన అవి ప్రమాదాలకు దారితీస్తున్నాయని అనుమతులు లేకుండా విద్యుత్ వినియోగించి తమ దృష్టికి వస్తే అలాంటి వారిపై నాన్ బెయిలబుల్ కేసులు, పీడియాక్టు నమోదు చేస్తామని అన్నారు. కావున ఎవరు కూడా అనుమతులు లేకుండా విద్యుత్ తీగలు అమర్చకూడదని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం తుమ్మగూడ గ్రామ శివారు వద్ద కెరమెరి ఎస్ఐ నల్ల వెంకటేష్ పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో తుమ్మగూడకి చెందిన భాదవత్ దుర్గాదాస్ అడవి జంతువులను వేటాడడానికి విద్యుత్ తీగలను తన చేనులో ఉంచగా చేనులో దొరికిన విద్యుత్ వైర్లు సీజ్ చేసి అట్టి వేటగాడిని అదులోకి తీసుకొని అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వాంకిడి సీఐ శ్రీనివాస్, ఎస్ఐ వెంకటేష్, పోలీసు సిబ్బంది ప్రేమ్, శ్రావణ్ పాల్గొన్నారు.



## మహిళల భద్రత కోసమే షీటీం

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :

మహిళల భద్రత కోసమే షీటీం ఏర్పాటు చేయడం జరిగిందని షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని షీటీం ఏఆర్ ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. కుమ్రం భీం జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పి (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు షీటీం, అహ్తు ఆధ్వర్యంలో షీటీం సేవల వినియోగింపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపిరు. ఇందులో భాగంగా మంగళవారం కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. షీటీం పనితీరు. షీటీం సేవలపై మహిళల అక్రమ రవాణా, మహిళల హెల్ప్‌డెస్క్, బాల కార్మికులు,బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, సోషల్ మీడియా వేధింపులు,లింగ సమానత్వం, తదితర వాటి గురించి వివరించారు. మహిళలు అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలని షీటీం నెం.9346987215 కాల్ చేయాలన్నారు. మహిళల భద్రతకే షీటీం పనిచేస్తుందని షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో షీటీం కానిస్టేబుల్‌లు సునిత, అహ్తు సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను పశీలించిన ఐటీడిఏ ప్రాజెక్టు అధికారి వరుణ్‌రెడ్డి

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :

ఏకలవ్య మోడల్ రెసిడెన్షియన్ పాఠశాల ప్రారంబోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఐటిడిఏ పీఓ కె. వరుణ్‌రెడ్డి తెలిపారు. కాగజ్‌నగర్ లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను మంగళవారం అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. వసతి గృహం, తరగతి గదులు, పెయింటింగ్, కాంపౌండ్ వాల్ తదితర నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ భారత రాష్ట్రపతి ముర్ము ఈనెల 28న భద్రాచలం నుండి వర్చువల్‌గా ఆన్‌లైన్‌లో ప్రారంభిస్తారని ఈ నేపథ్యంలో ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలలో సందర్శించడం జరిగిందని తెలిపారు. ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, మొదటి దశలో గృహం, తరగతి గదులు, స్నానపు గదులు, మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్ వంటి నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అనంతరం ఆసిఫాబాద్‌లోని క్రీడా పాఠశాలను పీఓ సందర్శించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగంలో రాణించాలని సూచించారు. పాఠశాల వార్షిక దినోత్సవం సందర్భంగా భవనానికి రంగులు వేయాలని, విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర జాతీయ స్థాయిలో వచ్చిన ప్రశంసా పత్రాలు, అవార్డులను పిఓ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిఓ గంగాధర్, డీఇ నిరంజన్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



## ఖమ్మంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:

రెక్కల ఆస్తిగా చెమట కష్టమే పెట్టుబడిగా గొడ్డు చాకిరీ చేసి మొత్తం సమాజానికి తిండి పెడుతున్న శ్రామిక వర్గమే వ్యవసాయ కూలీలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుర్ర మహేష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 15వ వార్డు ప్రాంతంలో ఈ నెల 29న ఖమ్మం నగరంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరాయి విజయన్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావుల రాజు, బానోత్ బాబు, బానోత్ విజయ్, భూక్యా రవి, మోతీలాల్, ఐలయ్య, బానోత్ బలరాం, ఆంగోతు రమేష్, వెంకన్న, అశోక్, రాపర్తి శ్రీను, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పోలీసు అధికారులతో రాష్ట్ర డిజిపి సమీక్ష

### - జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్

మహబూబాబాద్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:

గత నవంబర్ నెలలో మొత్తం జరిగిన నేర పరిశోధనలపై రాష్ట్ర డిజిపి మహేందర్ రెడ్డి జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ , ఇతర పోలీస్ అధికారులు ఈ కాన్ఫరెన్సులో పాల్గొని వివిధ నేరాలకు సంబంధించిన అంశాలను డిజిపికి వివరించారు. ఈ కాన్ఫరెన్సులో ఎస్పీతో పాటు ఎస్‌బిసిఐ ఫణీందర్, డిపివో అధికారులు డిసిఆర్బీ ఎస్సై ప్రవీణ్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## టీఎస్‌యుటీఎఫ్ జిల్లా కమిటీలో పలువురు ఎంపిక

పాలకుర్తి, డిసెంబరు27 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేసన్ జనగామ జిల్లా కమిటీలో పాలకుర్తి మండలానికి చెందిన ఐదుగురు ఉపాధ్యాయులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘం జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ టీఎస్‌యుటీఎఫ్ జిల్లా కమిటీలో మండలంలోని విస్నూరు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న టి.హేమలత జిల్లా ఉపాధ్యక్షురాలుగా, నేతి కొండయ్య, శాగ నర్సయ్యలు ఆడిట్ కమిటీ సభ్యులుగా, తోట వెంకటేశ్వర్లు అకాడమిక్ సెల్ కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడినట్లు తెలిపారు.ఈసందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు వీరమల్ల బాబయ్య, ప్రధాన కార్యదర్శి చిదురాల రమేష్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

## రెండు పడక గదుల ఇండ్ల పథకంలో అర్హుల నుండి దరఖాస్తు స్వీకరణ

### ... జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :

ప్రభుత్వం పేదవాడికి గూడు కల్పించాలని ఉద్దేశ్యంతో చేపట్టిన రెండు పడల గదుల ఇండ్ల పథకంలో భాగంగా కాగజ్‌నగర్ పట్టణంలోని 1 నుండి 6 వార్డుల వరకు అర్హులైన లబ్దిదారుల నుండి ఈనెల 31వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. మంగళవారం కాగజ్‌నగర్ పట్టణంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశంతో కలిసి సంబంధిత అధికారులు, మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పేదవాడికి సొంతిల్లు ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన రెండు పడక గదుల ఇండ్ల పథకాన్ని అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రెండు పడక గదుల ఇంటి కోసం వచ్చిన దరఖాస్తులను సుకోవాలని ప్రతీ దరఖాస్తును క్షుణంగా పరిశీలించి పూర్తి వివరాలతో కూడిన నివేదికన రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రమోద్, మున్సిపల్ కమీషనర్ అంజయ్య, అధికారులు పాల్గొన్నారు.



# అక్రమ కార్యకలపాలపై ఉక్కుపాదం

మొదటి పేజీ తరువాయి...

తరుచుగా నేరాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి వారి కదిలికలపై నిరంతరం నిఘా ఉంచడం జరిగిందన్నారు. ఎక్కువ నేరాలు చేసే వారిపై పిడి యాక్టును అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.

**2022-నేరాల వివరాలు:** జనవరి 2022 నుంచి డిసెంబర్ 2022 వరకు కమిషనరేట్ పరిధిలో 3603 వివిధ రకాల నేరాలు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఇందులో స్వలాభం కోసం చేసిన హత్యలు-01, దారి దోపిడిలు-03, ఇండ్లల్లో జరిగిన దొంగతనాలు-83, ఇతర దొంగతనాలు-152, హత్యలు-22, అత్యాచారాలు-32, ఉద్దేశపూరిత హత్యలు-03, దొమ్మీలు-23, కిడ్నాప్‌లు-40, గాయపరిచిన నేరాలు-505, మోసాలు-531, నేరపూరిత మోసాలు-23, ఇతర నేరాలు-2089 జరిగినట్లు సిపి వెల్లడించారు. దొంగలించబడిన సొత్తులో ఇప్పటి వరకు 46.74 శాతం రికవరి చేసినట్లు తెలిపారు. 2020, 2021 సంవత్సరాలతో పోలిస్తే ఈ ఏడాది క్రైమ్ రేట్ తగ్గిందని అన్నారు.

**సైబర్ నేరాల నియంత్రణకు ఫోరెన్సిక్ ల్యాబ్:** ఆధునిక యుగంలో టెక్నాలజీ రోజురోజుకు పెరిగిపోతుందని అదేవిధంగా సైబర్ నేరాలు ఎక్కువ అవుతున్నాయని అన్నారు. సోషల్ మీడియా వేదికగా సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఈ నేరాలను నియంత్రించేందుకు కరీంనగర్‌లో ఆధునాతనా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని పని చేసే సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. 2020, 2021 సంవత్సరాల్లో జరిగిన సైబర్ నేరాల కంటే ఈ సంవత్సరం అధికంగా సైబర్ నేరాలు నమోదైనట్లు వెల్లడించారు. సైబర్ నేరాలను నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలను తీసుకుంటూ, కమిషనరేట్ వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

**షీటీమ్‌కు రాష్ట్రంలో రెండవ స్థానం:** కరీంనగర్ కమిషనరేట్ షీటీమ్ విభాగం మహిళల రక్షణ కోసం అత్యంత కీలకంగా పని చేస్తుందని అన్నారు. ఈ విషయం గుర్తించిన రాష్ట్ర ఉమెన్ సేఫ్టీ విభాగం అధికారులు, షీటీమ్ పని తీరును అభినందిస్తూ జిల్లాకు రెండవ స్థానాన్ని ప్రకటించినట్లు తెలిపారు. మహిళల రక్షణ కోసం నిరంతరం పోలీసులు కృషి చేస్తున్నారని, హెల్ప్ డెస్క్‌లను కూడా ప్రారంభించినట్లు పేర్కొన్నారు.

**మాదక ద్రవ్యాల నియంత్రణ ప్రత్యేక చర్యలు:** యువత ప్రదానంగా మాదక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారనే విషయాన్ని పరిగణలోనికి తీసుకొని నియంత్రణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మాదక పదార్థాలు, గంజాయి అక్రమ రవాణాలను నియంత్రించడంలో బాగంగా పోలీస్ శాఖ ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పోలీస్ ప్రత్యేక బృందాల ద్వారా తనిఖిలను నిరంతరం కొనసాగిస్తున్నామని చెప్పారు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన యువతను అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని అన్నారు. 2022లో 22 గంజాయి కేసులు నమోదైనట్లు తెలిపారు.

**విప్లవ సంస్థలకు చెక్:** కమిషనరేట్‌లో ఇప్పటి వరకు విప్లవ సంస్థలకు



చెందిన 18మంది నక్సల్స్ సానుభూతిపరులను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. 42 స్లర్రీ పేలుడు పదార్థాలు, 20 ఎలక్ట్రిక్ డిటోనేటర్లు, 1400 డిటోనేటర్లను వారి దగ్గర నుంచి స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. అదే విధంగా మానకొండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని దగ్గర నుండి రెండు తుపాకులు, తూటాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎటువంటి నక్సల్స్ సంస్థలకు సంబంధించిన కార్యకలపాలు జిల్లాలో జరగకుండా చెక్ పెట్టినట్లు తెలియజేశారు.

**నిందితులకు శిక్షలు పడేలా చర్యలు:** నేరాలకు పాల్పడిన వారికి శిక్షలు పడేలా దర్యాప్తును వేగవంతం చేసి న్యాయ స్థానల్లో ఛార్జిషీట్లను దాఖలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కేసులకు సంబంధించిన సాక్షులను న్యాయ స్థానలకు హాజరయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని తెలిపారు. నవంబర్ నెల వరకు 637 మంది నిందుతులకు శిక్షలను కోర్ట్ విదించిందన్నారు. లోక్‌అదాలత్ ద్వారా రాజీమార్గంలో 1954 కేసులు పరిష్కారం అయ్యాయని అన్నారు. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తున్నారని తెలిపారు. వర్టికల్స్ క్లస్టర్-2వ భాగంలో కరీంనగర్ కమిషనరేట్‌కు రాష్ట్రంలోనే మొదటి స్థానం లబించిందన్నారు. ప్రజల ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యలను పరిష్కరించి పోలీసులకు రాష్ట్ర స్థాయిలో అవార్డులు లబించినట్లు పేర్కొన్నారు. నేరాల నియంత్రణ, చేదన కోసం కమిషనరేట్ వ్యాప్తంగా 8600పైగా సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని వర్గాల ప్రజల సహకారంతో కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు, నేరాల నియంత్రణ, చేదనలో మందంజలో ఉన్నారని తెలిపారు. ప్రజలు వారి సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకువచ్చేందుకు స్టేషన్లలో మంచి వాతవరణం కల్పించినట్లు పేర్కొన్నారు. ప్రజాహిత కార్యక్రమాల నిర్వహణతో అన్నివర్గాల ప్రజలతో సత్సంబంధాలను పెంపొందించుకుంటూ ముందుకుసాగుతామని అన్నారు.

## రోగులకు మెరుగైనా వైద్య సేవలందించాలి

- రెండు రోజులుగా ఆరోగ్య కేంద్రంలో జాతీయ బృందం




**కోనరావుపేట, ప్రభావార్త:** రోగులకు మెరుగైనా వైద్య సేవలందించాలని డాక్టర్ దేవేంద్రకుమార్ బిట్టోరియా అన్నారు. నేషనల్ క్వాలిటి స్టాండర్డ్ బృందం రెండు రోజులుగా ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసింది. మంగళవారం కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరోగ్య కేంద్రంలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, దీనిని మండల ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే రోగులకు వైద్యులు, సిబ్బంది పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నారని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర స్థాయి బృందం పర్యటన చేసిందనీ, జాతీయ బృందమైనా తాము రెండు రోజులుగా ఆస్పత్రిలో వైద్య సేవలను పరిశీలించామన్నారు. తమ బృందం పంపే నివేధిక పైనా ఈ కేంద్రానికి ఎక్స్‌లెంట్ అవార్డు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్‌రావు, వైద్య బృందం అభిషేక్‌సుభాష్, మహేష్‌రావు, సిబ్బంది ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ డిఎం హెచ్‌వో శ్రీనివాస్



**వెల్గటూర్, ప్రభాతవార్త:** కోవిడ్ 19 మాక్ డ్రిల్ సందర్భంగా డిప్యూటీ డిఎం హెచ్‌వో శ్రీనివాస్ వెల్గటూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కరోనా వైరస్ ప్రబలుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్‌లో ఈ మాక్ డ్రిల్ చేయడం జరుగుతుందన్నారు. మాక్ డ్రిల్‌లో కరోనా వ్యాధిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. టెస్టింగ్ కిట్లు, ఆర్టిఫిషియల్ టెస్టు, ఆక్సిజన్ బెడ్స్, సరిపడ మందులు, మాస్కులు, సానిటైజర్స్, పిపిఈ కిట్లు, జిల్లా కేంద్రంలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. కరోనా వైరస్ బారిన పడిన పేషేంట్లకు అడ్మిషన్ చేరుకునే విధంగా జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, ధర్మపురిలోని సామాజిక ఆరోగ్య కేంద్రం అందుబాటులో ఉంటుందని డాక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ధర్మపురి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంట్ త్వరలోనే ఏర్పాటు చేస్తున్నట్లు డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ పిహెచ్‌సి డాక్టర్ రమేష్, ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ సమీనా, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్, హాస్పిటల్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆక్సిజన్ నిల్వలు సమృద్ధిగా ఉండాలి

### - కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్

మొదటి పేజీ తరువాయి...

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్‌లో ఆక్సిజన్ నిల్వలు సమృద్ధిగా ఉంచాలని కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్‌ను ఆకస్మిక తనిఖీ చేసి, హాస్పిటల్‌లోని పిడియాట్రిక్, ఓపి, జనరల్ వార్డ్, ఆక్సిజన్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విభాగంలోని రోగులకు ఆక్సిజన్ సమృద్ధిగా అందేలా చూడాలన్నారు. హాస్పిటల్ పరిసరాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, వైద్య సిబ్బందికి సూచించారు. హాస్పిటల్‌లో సేవాలు అందించే శాశ్వత, తాత్కాలిక సిబ్బందికి ఐడి కార్డులను అందజేయాలని తెలిపారు. చికిత్స పొందే రోగులకు సహాయార్థం, పరిశీలించడానికి వచ్చే విజిటర్స్‌కి పాసులను ఇవ్వాలని తెలియజేశారు. అదే విధంగా విజిటింగ్ టైమింగ్స్‌ను ప్రత్యేకంగా కేటాయించాలని అన్నారు. హాస్పిటల్‌లో వెంటిలేటర్లు పని చేసేలా చూడాలని తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోప్పో, ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ రత్నమాల, ఆర్‌ఎమ్‌ఓ డాక్టర్ జ్యోతి, వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సుగంధ ద్రవ్యాల బోర్డు సభ్యునిగా ఎంపీ అర్వింద్

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** సుగంధ ద్రవ్యాల బోర్డు సభ్యునిగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ ఎన్నికయ్యారు. దీనికి సంబంధించి బోర్డు సభ్యులుగా లోక్‌సభ ఎంపీలు అర్వింద్ ధర్మపురి, బాలశౌరి వల్లభనేనిలు ఎన్నికైనట్లు పార్లమెంట్ బులిటెన్ విడుదల చేసింది. ఈ సందర్భంగా ఎంపి అర్వింద్ మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికైన 8 నెలల కాలంలోనే మోడీ ప్రభుత్వం నిజామాబాద్ కేంద్రంగా రీజినల్ ఆఫీస్ కం ఎక్స్టెన్షన్ సెంటర్ మంజూరు చేసిందని, దాని ద్వారా బోర్డు 30 కోట్ల బడ్జెట్‌ను 2022-2025 మధ్య మూడేళ్ల కాలానికి ఆమోదించిందని, 1986-2020 వరకు 35 ఏళ్లలో కూడా రానటువంటి బడ్జెట్‌ను, ఈ మూడెళ్ల కాలానికే తెచ్చుకున్నామని, అందులో నుండి ఇదివరకే 9 కోట్ల రూపాయల నిధులు విడుదల అయ్యాయని పేర్కొన్నారు. బోర్డు సభ్యునిగా ఎన్నికవడం పట్ల ఎంపీ స్పందిస్తూ, దీని వలన నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని ప్రాంత పసుపు రైతులకు మరింత సేవ చేసే అవకాశం లబించిందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పసుపు, మిర్చి పంటల రైతుల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా మరింతగా కృషి చేస్తానని, ఎంపి అర్వింద్ పేర్కొన్నారు. బోర్డు సభ్యునిగా తన ఎన్నికకు సహకరించిన అందరికీ ఈ సందర్భంగా ఎంపి అర్వింద్ ధన్యవాదాలు తెలియజేశారు.



## కోరుట్ల మున్సిపల్ పట్టణాన్ని అదనపు కలెక్టర్ సందర్శన

**కోరుట్ల, ప్రభాతవార్త:** కోరుట్ల మున్సిపాలిటీని జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ముఖ్యంగా శానిటేషన్‌కు సంబంధించిన చెత్త సేకరణ, తడి, పొడి చెత్త వేరు చేసే విధానాన్ని, మునికి కాలువల తీరును ప్రత్యక్షంగా పరిశీలించి పలు సూచనలిచ్చారు. పట్టణంలో నిర్మించిన డంపింగ్ యార్డ్‌ను, డీఆర్‌సీఈ సెంటర్, కల్లూర్ రోడ్‌లో గల ఇ ంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్‌ను, నర్సరీని పరిశీలించారు. అనంతరం మున్సిపల్ సిబ్బందిచే రివ్యూ మీటింగ్ నిర్వహించి మున్సిపల్ చేపట్టే పలు అభివృద్ధి పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్, డీటీసీపీ శ్రీనివాస్‌రావు, ఏఈ లక్ష్మీ, టీపీఎస్ రమ్య, మేనేజర్ శ్రీనివాస్, ఆర్ఓ తిరుపతి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

